ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, ఆగష్టు 3, 2009

13 వ శా. స. II స. వాల్యూం -- II నంబరు -- 1

శక సంవత్సరము - 1931, శ్రావణం - 12

**MONDAY, THE 3rd AUGUST, 2009**

**13 L.A. II S. VOL-- II No. - 1**

12 - Sravan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : ఏడవరోజు)
సోమవారము, ఆగస్టు **3, 2009**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రభుత్వ తీర్మానము
   తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి
4. సభా కార్యక్రమము
   (ప్రశ్న నెం.52(269)కి సంబంధించి)
5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
6. సభా కార్యక్రమము
   (ప్రశ్న నెం.52(269)కి సంబంధించి)
7. ప్రభుత్వ తీర్మానము
   తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేత గురించి
8. సభా కార్యక్రమము
   (ప్రశ్న నెం.52(269)కి సంబంధించి)

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri Ravula Chandrasekhara Reddy garu and others regarding the problems of farmers and proposed co-operative agriculture farming is disallowed.

Adjournment Motion given notice by Smt. Bhuma Shobha Nagi Reddy garu and others regarding the need to utilize gas reserves in Krishna and Godavari basin for the requirement of the State in the first instance is disallowed.

Adjournment Motion given notice by Sri E. Rajender garu and others regarding the lack of works and various irregularities in Rural Employment Guaranteed Scheme is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the need to utilize gas reserves in Krishna and Godavari basin for the requirement of the State in the first instance is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu and another regarding the measures to be taken to provide medical facilities to Girijans in Agency areas is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Rangareddy garu regarding the need to utilize gas reserves in Krishna and Godavari basin for the requirement of the State in the first instance is disallowed.

We have got a very tight schedule. I request all the Members to cooperate. Let us finish our business on time.

(అంతరాయం)

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి): అడ్జార్న్‌మెంట్ మోషన్ ఎందుకిచ్చామంటే, రాష్ట్రంలోని అనేక గ్రామాలలో ఈ సహకార వ్యవసాయం అనేది చిచ్చురేపుతున్నది. గ్రామాలలోని రైతుల మధ్య తగాదాలు తెచ్చే పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతుల భూములను లాక్కునే ప్రయత్నం జరుగుతోంది. సెజ్‌ల పేరుతో ఇంతకు ముందు లాక్కొని, ఇప్పుడు సహకార వ్యవసాయం పేరు మీద మళ్లా రైతుల భూములను లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. మేము దీనిని వ్యతిరేకిస్తున్నాం. ప్రజల మనోభావాలను చర్చించే ఒక వేదిక ఇది. అందుకనే మేము అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం.

(అంతరాయం)

శ్రీ వట్టి వసంత్ కుమార్: అధ్యక్షా, ఆల్ పార్టీస్ మీటింగులో ఆరోజు టీడీపీ సమర్థించింది సార్.

(రైతులను బ్రతకనివ్వండి, వారి భూములను కాజేయకండి, ఆ సహకార వ్యవసాయం వట్టి బూటకం అని ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: Please sit down. All the adjournment motions are disallowed. We can discuss them in a different form.

(ఈ సందర్భంలో తెలుగు దేశం, టీఆర్ఎస్, సీపీఎం పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు తామిచ్చిన అడ్జార్న్‌మెంట్ మోషన్లపై చర్చకు అవకాశమివ్వాలని కోరుతూ గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు.)

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం వారు ఇదేదో సహకార సేద్యానికి సంబంధించి మాట్లాడాలని ప్రయత్నం చేస్తోంది. మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం అధ్యక్షా, మీరు సమయం కేటాయిస్తే, ఎప్పుడైనా కూడా మాట్లాడతాం.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఏజన్సీ ప్రాంతంలో వ్యాధులు

ప్రశ్న నెం.51 (398)

శ్రీమతి డి.అనసూయ(ములుగు), శ్రీ ఎస్.సోము(అరకువ్యాలీ), శ్రీ జి. వెంకట సీతా రామాంజనేయులు(వినుకొండ), శ్రీమతి సుమన్ రాథోడ్(ఖానాపూర్), శ్రీ పల్లె రఘునాధ రెడ్డి(పుట్టపర్తి), శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ)– గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వివిధ వ్యాధులకారణంగా, ఏటేటా ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులు మరణిస్తున్న విషయం వాస్తవమేనా; అయితే వాటి వివరాలేమిటి?

ఆ) గిరిజనులను వ్యాధుల నుండి, మరణాల నుండి కాపాడడానికి గాను ప్రస్తుత సంవత్సరంలో తీసుకోవడానికి ప్రతిపాదించిన ముందు జాగ్రత్త చర్యలు ఏమిటి?

ఇ) ఏజెన్సీ ప్రాంతంలో డాక్టర్లు, ఎ.ఎన్.ఎంలు తదితర వైద్య సిబ్బందికి సంబంధించి ఖాళీలు ఎన్ని ఉన్నాయి. వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్):**

అ) అవునండీ. వృద్ధాప్యం వంటి సహజసిద్ధమైన కారణాలవల్ల కొన్ని మరణాలు సంభవించాయి. వాటికితోడు, గిరిజన ప్రాంతాలలో అతిసార (14), కామెర్లు (2), ఆంత్రాక్స్ (3) వంటి అంటురోగాల వల్ల మరికొన్ని మరికొన్ని మరణాలు సంభవించాయి. అయితే, గిరిజన ప్రాంతాలలో అంటురోగాలను గట్టి నివారణ క్రింద ఉంచడమయినది.

ఆ) ముందు జాగ్రత్త, నియంత్రణా చర్యలను క్రమం తప్పకుండా తీసుకోవడం జరుగుతున్నది.
అన్ని ఇతర సంబ ంధిత శాఖలను బాధ్యతాయుతం చేస్తూ చర్యలను పటిష్టపరచడానికి గాను 1.5.2009 తేదీన రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్సు సమావేశాన్ని నిర్వహించడమైంది. అన్ని ప్రథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అంటువ్యాధి నిర్మూలన ఔషధాలు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయి. 671687 జనాభాతో కూడిన 2395 గ్రామాలలో మొదటి విడత ఇన్‌డోర్ రెసిడ్యుయల్ స్ప్రే ఆపరేషన్లను జూలై 2009 నాటికి పూర్తి చేయడం జరిగింది. మలేరియా పాజిటివ్ కేసులను

త్వరితగతిన నివారణ చేయడం కోసం అన్ని మారుమూల ప్రాంతాలకు సత్వర రోగనిర్ధారణ పరీక్ష (ఆర్‌డిటి) కిట్‌లను పంపిణీ చేయడమైంది. జిల్లాలకు 23 మెట్రిక్ టన్నుల సైఫ్లోత్రైన్ 10 శాతం, 100 మెట్రిక్ టన్నుల డిడిటి 50 శాతం, 150 మెట్రిక్ టన్నుల మలైతియాన్ 25 శాతాన్ని సరఫరా చేయడమైంది. మలేరియా పీడిత ప్రాంతాలలోని పెద్ద నీటి మడుగులలో 12.5 లక్షల గాంబూసియా చేపలను వదలడమైంది.

ఇ) 10 ఐటీడీఏ ప్రాంతాల్లోని ఖాళీల పరిస్థితి ఈ క్రింద విధంగా ఉంది.

| | ఎపివివిపి | డిహెచ్ |
|---|---|---|
| మెడికల్ ఆఫీసర్లు | 33 (సివిల్ సర్జన్ స్పెషలిస్టులు) | 47 (సివిల్ అసిస్టెంట్ సర్జన్లు) |
| స్టాఫ్ నర్సులు | 50 | 112 |
| ల్యాబ్ టెక్నీషియన్లు | 01 | 10 |
| బహుప్రయోజక హెల్త్ అసిస్టెంట్లు (ఎం) | | 235 |
| బహుప్రయోజక హెల్త్ సూపర్‌వైజర్లు (ఎం) | | 27 |
| బహుప్రయోజక హెల్త్ సూపర్‌వైజర్లు (ఎఫ్) | | 81 |

జూలై 2009లో జరిగిన సాధారణ బదిలీల కౌన్సిలింగ్ వల్ల గిరిజన ప్రాంతాలలో కొన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. కాంట్రాక్ట్ ప్రాతిపదికపై మెడికల్ ఆఫీసర్ల ఖాళీలనన్నింటిని భర్తీచేయడం కోసం వాక్–ఇన్–ఇంటర్ వ్యూలను నిర్వహించవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించడమవుతున్నది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలోను, ఇతర ప్రాంతాలలోను రెగ్యులరు ఖాళీలను, నేరు నియామకం ద్వారా 2009 అకోబరు నెలలో భర్తీ చేయడమవుతుంది.

శ్రీమతి డి.అనసూయ: అధ్యక్షా, ఒక్కసారి గిరిజన ప్రాంతాల యొక్క నేపథ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకుంటే, ఈ రోజు మంత్రిగారు ఇచ్చిన సమాధానాన్ని చూస్తే, అది ఎంత బాధ్యతాయుతంగా ఉంది, లేదా, ఎంత వరకు వాస్తవికంగా ఉంది అనేది అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: ప్రశ్నలడగండమ్మా.

శ్రీమతి డి.అనసూయ: అధ్యక్షా, ఒకటి, ఈరోజు ప్రపంచంలోనే అంత్యంత పేదరికంతోటి, నిరక్షరాస్యత, నిర్లక్ష్యానికి గురికాబడుతున్న వాళ్లు, అడవులలో జీవిస్తున్న ప్రజలు. అక్కడ అనేక రకాల సమస్యలతోబాటు, ప్రపంచ వ్యాప్తంగా అన్ని కులాల, మతాల జనాభా పెరిగిపోతుంటే ఆదివాసీ జనాభా తరిగిపోవడానికి మరి ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం కారణం కాదా అని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఇక్కడ ఇంకొకటి ఏమిటంటే, ఈ మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయంటే, వృద్ధాప్యం అనేదొకటి కారణంగా చెబుతున్నారు. ఇది ఏ రకమైన కారణం సార్? ఒక్క గిరిజన ప్రాంతాలలోనే వృద్ధాప్యంతో చనిపోతున్నారా లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగతా ప్రజలు కూడా వృద్ధాప్యంతో చనిపోతున్నారా? అనేది కూడా చెప్పాల్సిన అవసరముంది. మీకందరికీ తెలుసు. గతంలో శ్రీమతి సోనియా గాంధీ గారు కూడా వచ్చి పరామర్శించి సానుభూతిని తెలియజేసిన పరిస్థితులలో, ఈరోజు గిరిజన ప్రాంతాలలో ఈ మరణాలను ఈ రకంగా డైవర్ట్ చేయడం ఏ మేరకు కరెక్ట్ అవుతుంది? అది కరెక్ట్ కాదు. ఇది తప్పించుకోవడమే తప్ప, మరొకటి కాదని కూడా

ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకొకటి, సాధారణ బదిలీల విషయంలో కూడా గిరిజన ప్రాంతాలలో పని చేయడానికి ఉద్యోగులెవరు రానటువంటి పరిస్థితులలో వాళ్లకు ప్రత్యేకమైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి అక్కడ బాధ్యతాయుతంగా పనిచేసేవిధంగా వాళ్లను కేటాయించాలి. అదేవిధంగా ఉద్యోగులను పంపించాలి గాని...

మిస్టర్ స్పీకర్: మీరు ప్రభుత్వం నుండి ఏమి సమాధానం ఆశిస్తున్నారు? సంబంధిత మంత్రిగారి నుండి ఏమి సమాధానం కోరుతున్నారు?

ఉ. 8.40

సాధారణ బదిలీలలో ఉద్యోగులు ఎవరూ రానటువంటి పరిస్థితులలో వాళ్లకు ప్రత్యేకమైన సదుపాయాలు, వసతులు కల్పించి అక్కడ బాధ్యతాయుతంగా పని చేసే విధంగా చూడాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు ప్రభుత్వం నుండి ఏం సమాధానం ఆశిస్తున్నారు, మినిస్టర్ గారి దగ్గర నుండి ఏం కావాలి?

శ్రీమతి డి. అనసూయ:- సాధారణ బదిలీలను ఎందుకు చేయాల్సి వస్తున్నది? గిరిజన ప్రాంతాలలో సంభవించే మరణాలను ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది కాబట్టి సాధారణ బదిలీలను చేయకుండా ఆ ప్రాంతంలో ఖాళీగా వున్న పోస్టులన్నింటిని త్వరలో భర్తీ చేయాల్సిన అవసరం వున్నది. సంబంధిత పోస్టులలో కాంట్రాక్టు బేసిస్‌లో కాకుండా యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెగ్యులర్ ఉద్యోగులను భర్తీ చేయాల్సిన అవసరమున్నది. వీటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారనేది కూడా తెలియజేయాల్సిన అవసరం వున్నది. గిరిజన ప్రాంతాల వారి కొరకు మెడికల్ కిట్స్ కూడా ఇప్పటి వరకు రాలేదు. ఆర్డర్స్ ఇచ్చామని చెబుతున్నారు కాని ఇంప్లిమెంటేషన్‌లో మాత్రం లేదు. ఇది కేవలం పేపర్ వరకే పరిమితమై వున్నది. అందువల్ల వాస్తవాలను పరిశీలించి గిరిజనుల మరణాలను ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. సోమ:- అధ్యక్షా, గిరిజన ప్రాంతంలోని ఆశ్రమ హాస్టళ్లలో కాంట్రాక్ట్ బేసిస్ మీద గత అయిదు, ఆరు సంవత్సరాల నుండి ఎ.ఎన్.ఎం.లు పని చేస్తున్నారు. కాకపోతే ఈ సంవత్సరం ఎ.ఎన్.ఎం.లు హాస్టళ్లలో లేరు. మా అరకు నియోజక వర్గానికి సంబంధించి గడచిన రెండు నెలల్లోనే ముగ్గురు హాస్టల్ విద్యార్థులు చనిపోయారు, చనిపోయిన వారిలో (1) సేంపి రాములమ్మ, తొమ్మిదవ తరగతి, అరకు వ్యాలీ, (2) సాకిరి నాగలక్ష్మి, ఎనిమిదవ తరగతి, దుమ్మిడిగూడ మండలం మరియు (3) కె. సీత. తేది. 02.08.2009 అంటే నిన్ననే దుమ్మిడిగూడ మండలంలో చనిపోయింది, అక్కడికి నేను కూడా వెళ్లి రావడం జరిగింది. అంతే కాకుండా మేం రెండు మూడు స్కూళ్లను పర్యటించినప్పుడు హాస్టళ్లలో ఎ.ఎన్.ఎం.లు తప్పనిసరిగా వుండాలని చెప్పి, ఆ విషయాన్ని కలెక్టర్ల దృష్టికి కూడా తీసుకు వెళ్లాం. కానీ, ఇప్పటిదాకా అమలులో పెట్టలేదు. అందువల్లనే గిరిజన

ప్రాంతంలోని ఆశ్రమ హాస్టళ్లలో మరణాల సంఖ్య ఎక్కువగా వున్నదని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా వేసవి కాలంలో గిరిజన ప్రాంతాలలో డయేరియా, ఆంత్రాక్స్ జబ్బులు వచ్చి చాలా మంది గత పది సంవత్సరాల నుండి చనిపోతున్నారు. వారు చనిపోవడానికి కారణం కేవలం పౌష్టికాహార లోపం కారణమనేది మనకందరికీ తెలిసిందే. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఒకప్పుడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు గిరిజన ప్రాంతంలో పౌష్టికాహారాన్ని పంచే నిమిత్తం అనారోగ్యానికి గురైన కుటుంబాలకు బియ్యం, పప్పు, ఉప్పు అందించారు. అదే విధంగా ఇప్పుడు కూడా అన్ని రకాల పౌష్టికాహారాన్ని అందించి వాళ్లను ఆదుకోవాలని కోరుతున్నాను.

మా అరకు నియోజక వర్గంలో 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి, వాటిలో 13 డాక్టర్ల పోస్టులను భర్తీ చేయలేదు. అదే విధంగా స్టాఫ్ నర్సు పోస్టులు 32 ఖాళీలు వున్నాయి, ఫార్మాసిస్ట్ పోస్టులు 21ఖాళీలు వున్నాయి, యం.పి.యస్ (మేల్ ) 27 ఖాళీలు వున్నాయి, యం.పి.యస్.(ఫిమేల్ ) 42 ఖాళీలు వున్నాయి. గిరిజన ప్రాంతాలలో ఎన్ని మరణాలు జరుగుతున్నా ఇప్పటిదాకా ఖాళీలను భర్తీ చేయకపోవడంతో గ్రామంలో సరైన మెడికల్ వసతులు అందడం లేదు. అందువల్లనే మరణాల సంఖ్య పెరిగిపోతోంది. దయచేసి గిరిజన ప్రాంతంలోని ఆశ్రమ హాస్టళ్లలో ఖాళీగా వున్న వివిధ రకాల పోస్టులను భర్తీ చేయమని సభా ముఖంగా కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డిః - అధ్యక్షా, సంబంధిత ప్రశ్నకు మన గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం చాలా బాధాకరంగా వున్నది. కేవలం వృద్ధాప్యం వల్లనే గిరిజన ప్రాంతంలో మరణాలు సంభవిస్తున్నాయని చెబుతున్నారు, అది నిజం కాదు. చిన్న పిల్లలు పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు. తమరు అసెంబ్లీ సమావేశాలు అయిన తర్వాత మొత్తం గిరిజన ప్రాంతంలోని ఆశ్రమ హాస్టళ్లను పర్యటించి ఏయే వయసు పిల్లలు చనిపోయారనేది తమరు తెలుసుకోవడం మంచిది. మంత్రిగారు ఈ విషయాన్ని తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఏజెన్సీ ప్రాంతాలలో ఈ ఒక్క సంవత్సరమే కాదు, ప్రతి సంవత్సరం సీజనల్‌గా రక రకాల వ్యాధులు రావడం జరుగుతున్నది. వీళ్లను ఆదుకోవడానికి ప్రత్యేకమైన ఒక కార్యక్రమం ద్వారా డెంగ్యూ కాని, ఆంత్రాక్స్ కాని, డయేరియా కాని, మలేరియాలాంటి విష జ్వరాల బారిన పడినవారు ఇప్పటికే మనకున్న సమాచారం ప్రకారంగా ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతంలో 106 మంది, నిజామాబాద్ జిల్లాలో 25 మంది, గత వేసవిలోనే 1600 మంది అస్వస్థతకు గురై ఇబ్బంది పడ్డారని, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో 60 మంది చనిపోయారని, శ్రీకాకుళంలో 6 మంది చనిపోయారని ఈ రకమైన రిపోర్టు వున్నాయి.

అందువల్ల, ఇటువంటి విష జ్వరాలకు సంబంధించి ఆరోగ్యశ్రీని కవర్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఈ రకమైన జబ్బులు రావడానికి అనేక కారణాలున్నాయి అవి సరైన త్రాగు నీరు లేకపోవడం, కనీస సౌకర్యాలు లేకపోవడం, సరైన డ్రైనేజీ సిస్టమ్ లేకపోవడం వల్ల విష జ్వరాలు వస్తున్నాయి. అందువల్ల వీరికి కనీస సౌకర్యాలు కల్పించండి. విష జ్వరాలకు గురైన వారికి వైద్య సదుపాయాలు కల్పించినట్లైతే ప్రతి సంవత్సరం విద్యార్థులు ఈ రకమైన జబ్బులకు గురయ్యే అవకాశం వుండదు కాబట్టి ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీలో ఈ అంశం కవర్ అయ్యే విధంగా ఒక టీమ్‌ను సంబంధిత ప్రాంతాలలో పెట్టి ప్రత్యేకమైన చర్యలు తీసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI SUMAN RATHOD:- URDU

شریمتی سُمن راتھوڑ: جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ اسپیکر صاحب سے کہنا چاہتی ہوں کہ اٹنور ڈیویزن میں 2007ء میں دو ہزار لوگ اور 2008ء میں 1,600 آدیواسی مر چکے، اور 2008ء میں منسٹر صاحب جب نارُ ومنڈل میں آئے تھے، اس وقت 125 گریجنوں کو 25,000 روپئے دئے گئے، باقی جن لوگوں کا انتقال ہوا، ان کو کچھ نہیں دیا گیا۔ میں پوچھنا چاہتی ہوں کہ جو لوگ وائرل بخار کی وجہ سے انتقال کر گئے، حکومت نے ان کے بارے میں کیا اقدامات کئے؟ اس سال بھی اٹنور ڈیویزن میں ایک سو لوگوں کا انتقال ہوا۔ آپ ہر جگہ تقریر کر رہے ہیں کہ ریاست کی ترقی ہو رہی ہے، مگر میں آپ سے پوچھنا چاہتی ہوں حکومت یہ کیوں نہیں بتاتی ہے کہ گریجن کیوں مر رہے ہیں؟ ہم حکومت سے یہ بھی پوچھنا چاہتے ہیں کہ کیا گریجنوں کو صاف پینے کا پانی مل رہا ہے یا نہیں؟ پینے کا صاف پانی نہ ملنے کی وجہ سے گریجن مر رہے ہیں، یہ سچ بات ہے جو حکومت کو ماننا ہوگا، اور اس مسئلہ کو حل کرنے کے لئے فکر کرنا ہوگا۔ آپ کو گریجنوں کے رہائشی علاقوں میں سڑکوں اور ڈرینج وغیرہ کا بھی جلد انتظام کرنا ہوگا۔ خالی جائیدادوں، خصوصاً ڈاکٹروں کی جائدادوں کو بھی پر نہیں کیا جا رہا ہے۔ انچارج ڈاکٹر صرف ایک دو مہینے کام کر کے چلے جاتے ہیں، اس لئے آپ سے گذارش ہے کہ آپ اٹنور میں ایک Permanent Doctor کا تقرر کیجئے۔ گذشتہ تلگو دیشم دور حکومت میں نو ڈاکٹرس موجود تھے، لیکن اب تو خواتین ڈاکٹرس بھی موجود نہیں ہیں، جن کی وجہ سے لوگ پریشانیوں کا شکار ہیں۔ Children Specialist بھی نہ ہونے کی وجہ سے چھوٹے بچے مر رہے ہیں۔ لہذا میں امید کرتی ہوں کہ آپ اس سلسہ میں بھی ضروری اقدامات کریں گے۔ شکریہ۔

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః - అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతంలో వైద్యం కోసం రూ.41.3 కోట్లు కేటాయిస్తే చేసిన ఖర్చు మాత్రం రూ. 4 కోట్ల 26 లక్షలు మాత్రమే. అదే విధంగా సంతలలో ప్రత్యేకంగా వైద్య శిబిరాల కోసం రూ.48 లక్షలు కేటాయిస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ.8 లక్షలు మాత్రమే. అంటే ప్రాణాంతకమైన డయేరియా, ఆంత్రాక్స్, మలేరియా, చికున్ గున్యా, ఎయిడ్స్ వంటి వ్యాధులతో అమాయకమైన పేద ప్రజలు బాధ పడుతుంటే కేటాయించిన బడ్జెట్‌లోనే పది

శాతం కూడా ఖర్చు చేయకపోవడం ప్రభుత్వం యొక్క అసమర్థత కాదా? దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పది ఐ.టి.డి.ఏ పరిధులలోనే 1806 పాజిటివ్ ఎయిడ్స్ కేసులు గుర్తించడం జరిగింది. స్వలింగ సంపర్కం ద్వారా 8 శాతం, సెక్స్ వర్కర్ల ద్వారా 17 శాతం, రక్త మార్పిడి ద్వారా 8 శాతం వ్యాపిస్తోందని నివేదికలో వెల్లడవుతున్నది. 2004 సంవత్సరం లెక్కల ప్రకారం రాష్ట్రంలో లక్షా పదహారు వేల మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులుండగా అది ఇప్పుడు దాదాపు రెట్టింపు అయిన మాట వాస్తవమా కాదా ? ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో తీసుకుంటున్న ప్రత్యేకమైన చర్యలేమిటి ?

ఎయిడ్స్ మీద అవగాహన కల్పించడానికి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ గిరిజన సురక్షా పథకం అనే పథకాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. అది ఎప్పుడు, ఎంతలోగా ప్రారంభం చేయబోతున్నారు?

అంతే కాకుండా 108 సర్వీసులలో ఉద్యోగులకు జీతాలు సరిగా అందని మాట వాస్తమేనా ?

ఉ.8.50

మిస్టర్ స్పీకర్: తెలంగాణ రాష్ట్ర సమితి తరుపున శ్రీ ఈటెల రాజేందర్,

శ్రీ ఈటెల రాజేందర్(హుజూరాబాద్): అధ్యక్షా, అనేక సమస్యలను గౌరవ సభ్యులు ఈ సభ దృష్టికి తీసుకువచ్చారు. నేను నాలుగే నాలుగు అంశాలను సభ దృష్టికి తీసుకురాదలచాను. గతంలో ఈ ఇష్యూస్ పైన చర్చ జరిగినప్పుడు గౌరవ ఆర్థిక శాఖామాత్యులైన శ్రీ కె. రోశయ్య గారు అన్ని పార్టీలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్సను కూర్చొబెట్టి, ఈ సమస్యల నుండి బయటపడాలనే ఉద్దేశంతో, ఇటువంటివి ఎవరికి మంచిదికాదనే ఉద్దేశంతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కొద్దిగా మార్పు జరిగింది గానీ, ఆశించిన స్థాయిలో మార్పు జరగలేదు కాబట్టి, పరిస్థితులు మెరుగుపడలేదు కాబట్టి, ఈసారి కూడా గౌరవ మంత్రి గారిని మరొసారి కోరుతున్నాను ఎందుకంటే, ''మాన్యం మంచం పట్టింది'' అని చెప్పి, అంటే మనమందరం కూడా ఇబ్బంది పడేటటువంటి పద్ధతిలో, ఇంకా, ఈ పరిస్థితులు రాష్ట్రంలో వున్నాయిఅనే పద్ధతులు రోజు, రోజుకు ఇంకా వెక్కిరిస్తున్నాయి కాబట్టి అన్ని పార్టీలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్స్‌తో గౌరవ మంత్రి గారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ సమస్యకు పరిష్కార మార్గం కోసం కృషి చేయాలని నేను మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి ఒక సూచనను చేస్తున్నాను. రెండవ విషయమేమిటంటే, మన రాష్ట్ర గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారైన డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు స్వయాన డాక్టరు కాబట్టి, most of the diseases are water borne diseases కాబట్టి దయచేసి అన్నిటికంటే ఎక్కువ అంటువ్యాధులు ప్రబలడానికి కలుషిత నీరే కారణం కాబట్టి, ఇప్పుడు ప్రభుత్వం ఏదైతే, de-formulated water plants పెట్టి ప్రజలకు మంచి నీళ్లు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందో, మొట్టమొదటగా, గిరిజన ప్రాంతాల్లో నివసించేటటువంటి గిరిజనులకు సురక్షితమైన త్రాగే నీళ్లు ఇచ్చేటటువంటి పథకాన్ని ప్రారంభించాలని నేను కోరుతున్నాను. మూడవ విషయమేమి

టంటే, ఎన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిననూ కూడ, క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొరత వున్న మాట వాస్తవం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం ఇచ్చిన మందులు గానీ, ఇచ్చిన నిధులు గానీ ఖర్చుగానీ మూలంగా జరిగేటటువంటి పరిణామాలు కాబట్టి, దయచేసి ప్రభుత్వం గిరిజనుల కోసం కొన్ని ప్రత్యేకమైన చర్య లను గతంలో చేపట్టింది కావున వారి కోసం ఇంకా ఏవైనా సత్వరం అమలయ్యే చర్యలను చేపట్టి, ఇటువంటి సమస్యలు పునరావృతంగాకుండా, అంటువ్యాధిన పడినటువంటి గిరిజనులకు సరైన వైద్యం త్వరగా అందించే ఏర్పాట్లు చేసి వారి ప్రాణాలను కాపాలని ప్రభుత్వానికి మీద్వారా తెలంగాణ రాష్ట్ర సమితి తరుఫున నేను సూచన లను చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్(బెల్లంపల్లి): అధ్యక్షా, ఏజెన్సీలోని గిరిజన ప్రాంత ప్రజలకు సంబంధించినటువంటి అంశం ఇవాళనే రాష్ట్ర శాసన సభ దృష్టికి రాలేదు. గత ఆరు, ఏడు సంవత్సరాలుగా వరుసగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో అతిసార, డయేరియా, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్నాయి. అటువంట ప్పుడు, ఏ ప్రభుత్వమైన స్పందించేటటువంటి పద్ధతి, రోగాల బారిన పడి, ప్రజలు మరణించిన తరువాత వైద్య బృందాలు అక్కడ పర్యటించిననూ ఉపయోగం లేదు. అంతకంటే ముందే, జాగ్రత్త చర్యలు ప్రభుత్వం చేపట్టి, మొబైల్ వ్యాన్లను ఆ ప్రాంతాల్లో ఉంచి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైనటువంటి వైద్యులను, సిబ్బందిని నియమించి, ఆ కేంద్రాల్లో వైద్య పరంగా మందులు తదితర సౌకర్యాలను వెంట, వెంటనే చర్యలకై ఏర్పాటు చేసినట్లైతే, ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కావు. ప్రభుత్వం ఈరోజున కోటాను కోట్ల రూపాయలను బడ్జెట్‌లో వైద్య శాఖ పైన, ఆరోగ్య శ్రీ పథకం పైన కేటాయించి, ఖర్చు చేయడం జరుగుతోంది. నేను మీద్వారా ప్రభుత్వం దృష్టికి ప్రత్యేకంగా తెచ్చేదేమిటంటే, ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, గిరిజనులను, ఆదివాసీలను, ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసముండేటటువంటి నిరుపేద ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది కాబట్టి, అందుకనుగుణంగా స్పందించాల్సి వుంది కావున, ఏదో మాట వరుసకు సమా ధానం చెప్పడం గాకుండా, నిర్ధిష్టమైన ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు పోవాల్సి వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో స్పందిస్తే ఉపయోగకరంగా వుంటుందని నేను మీద్వారా నా ఆవేదనను సభకు, ప్రభుత్వా నికి వ్యక్తం చేస్తున్నాను.

శ్రీమతి కుంజా సత్యవతి(భద్రాచలం): అధ్యక్షా, ఇప్పటికే, రాష్ట్రంలో, కేంద్రంలో ఎక్కడేగానీ, ఎవరేగానీ చేయనటువంటి పద్ధతుల్లో ఇవాళ మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రబలినటువంటి అంటువ్యాధులైన డయేరియా మరియు మలేరియా వంటి ప్రాణాంతక అంటువ్యాధుల నివారణ కొరకు, అది వృద్ధాప్యం వల్ల వచ్చిన వ్యాధికానివ్వండి, వర్షాల ప్రభావంగా వచ్చిన వ్యాధి కానివ్వండి, ఏదైనప్పటికి ప్రభుత్వం స్పందించిన తీరు, అలాగే, రాజీవ్ ఆరోగ్య శ్రీ, 104, 108 వంటి వైద్య సేవలు, ప్రత్యేకంగా వైద్య పరంగా డాక్ట ర్లను, సిబ్బందిని ప్రభుత్వం నియమించడం జరిగింది. అంతేగాకుండా మా గిరిజన ప్రాంతాల్లో ఎక్కడా కూడా ఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో కూడా చేయనటువంటి విధంగా వైద్య పరంగా అనేక స్కీములను మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధంగా స్కీములను పెట్టి గిరిజనుల అభివృద్ధి కొరకు దేశంలోని ఏ రాష్ట్రాలు కూడా ఏజెన్సీలో మన ప్రభుత్వంలాగా అభివృద్ధికి పాటుపడలేదు. అంతేగాకుండా, ఇవాళ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి పరచడం కొరకు వారి కొరకు ప్రభుత్వం, అటవి హక్కుల చట్టం క్రింద వారికి వర్తించే విధంగా ఆ చట్టానికి గుర్తింపు తీసుకువచ్చేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కృషి చేశారు.

మిస్టర్ స్పీకర్: మీరు ఈ ప్రశ్నకు సంబంధించి అడగండమ్మ?

శ్రీమతి కుంజా సత్యవతి: గిరిజనులను ఆర్థిక పరంగానే గాకుండా, అంటువ్యాధుల నివారణకు ఇటు వంటి అటవి హక్కుల గుర్తింపు చట్టాన్ని కూడా వారి కోసం ప్రభుత్వం తీసుకుని వచ్చి ఏజెన్సీ అభివృద్ధికి పాటుప డుతోంది. అధ్యక్షా , రాష్ట్రంలోని ఏజెన్సీలో వుండేటటువంటి గిరిజనులు అందరూ, ప్రభుత్వానికి, గౌరవ ముఖ్య మంత్రి గారికి ఋణపడి వుంటారు. అలాగే, ప్రభుత్వం ప్రతి గిరిజన కుటుంబానికి 104, 108, ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వర్తించే విధంగా చర్యలు తీసుకున్నందుకు వారందరూ చాలా సంతోషంగా వున్నారు. అంతేగాకుండా బడ్జెట్‌లో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నిధులను ప్రభుత్వం కేటాయించింది. ఇంకా గిరిజను లకు అంటువ్యాధులు రాకుండా వైద్యపరంగా ఎక్కువగా నిధులను కేటాయించి అంటువ్యాధుల నివారణ కొరకు ఇప్పటికే ప్రభుత్వం చేస్తోంది, ఆ విధంగా ఇంకా కొంత ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించి అంటు వ్యాధులతో బాధపడుతున్నటువంటి ఏజెన్సీ ప్రాంత గిరిజనులను కాపాడవలసిందిగా నేను మీద్వారా రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిఅంబర్‌పేట: అధ్యక్షా, గత సంవత్సరం కూడా ఇదే సమస్య రాష్ట్రంలో ఉత్పన్నమైంది. నేను విశాఖపట్టణం జిల్లాను పర్యటించి ఈ ఉదయమే అక్కడి నుండి వచ్చాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఏజెన్సీ ప్రాంతాల్లో అంటువ్యాధిన పడినటువంటి గిరిజనులు వెళ్లితే, అక్కడ వారికి ఒకటి, రెండు, మూడు ''పారాసెటమాల్'' మాత్రలను ఇస్తారు. ఏ వ్యాధికైనా ఒకటే మందులాగ, వాటిని ఇచ్చేసి వ్యాధి తగ్గుతుంది వెళ్లండని చెప్పి అక్కడి నుండి వారిని తిరిగి పంపుతారు. ఆ ప్రాంతాల్లోని గిరిజనులను మీరు అనారోగ్యం బారిన పడ్డారు కదా, ఎందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యం చేయించుకోరని, మేము వారిని అడగ్గా, వారు, ఎంతో దూరం మేము చెట్లల్లో, గుట్టల్లో అనేక కష్టాల పడుకుంటూ చాలా దూరంలో వుండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాకు నడచుకుంటూ వెళితే, అక్కడ వుండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వుండే వైద్య సిబ్బంది నుండి సరైన సమాధానం రాక, మమ్మల్ని పలకరించి వైద్యం చేసే పరిస్థితి అక్కడ లేక, కనీస మర్యాద వారు మాకు ఇవ్వకుండా అన్నింటికి కలిపి ఒకే మాత్రను వారు మాకు ఇచ్చి ఇంటికి వెనక్కు పంపుతారు, అందుకనే మేము వ్యాధి వస్తే మా దగ్గర లభ్యమయ్యే చెట్ల ఆకు, పసురు తిని ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని, మాకు చెప్పడం జరిగింది. అక్కడకు వెళ్లితే ఏమి లాభంలేదని వాళ్లు మాతో వాపోయారు. అదే విధంగా ప్రభుత్వ హాస్పి టల్స్‌లో ఎక్కడా బెడ్స్ లేవు. ట్రైబల్ ఏరియాల్లో వుండే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బెడ్స్ విషయంలో గాని, మంచాలపై వుండే అరకొర బెడ్స్‌పై బెడ్‌షీట్స్ వుండవు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారి దృష్టికి మీద్వారా తీసుకువచ్చేదేమంటే, ఒకసారి సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక తనిఖీ చేసినట్లైతే, ఏ ఆరోగ్య కేంద్రంలో బెడ్స్ లేని పరిస్థితి కనబడుతుంది. మంచాలు దుమ్ము, దూళితో రస్ట్ పట్టి వుండే టటువంటి పరిస్థితి తనిఖీలో కనబడుతుంది. మేము పర్యటించిన ప్రాంతంలో చాలా చోట్ల, ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు కావల్సిన బెడ్స్ లభ్యం లేనందున, కిటికి ఊచలకు గ్లూకోజ్, సెలైన్ బాటిల్స్ ఉంచి రోగిని నేలపై పడుకోబెట్టి వైద్యం చేసేటటువంటి దృశ్యాలు కనబడ్డాయని నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆ రకమైన దుర్భర పరిస్థితులు అక్కడ వుంటే, ఈరోజు ప్రభుత్వమంటోంది ఏమిటంటే, ఆరోగ్య శ్రీ పథకం అని, ఏరోగమొచ్చినా, రోగికి ఏ వ్యాధి వచ్చిననూ .............

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారు సమస్యలను అడగండి మీరు,

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఒక విషయం చెబుతున్నాను. ఏ రోగం వచ్చిననూ కూడా ఆరోగ్య శ్రీని నెత్తి క్రింద పెట్టుకుని పడుకోండి, మీకు అన్ని రోగాలు మాయమౌతాయనే రీతిలో ప్రభుత్వం చెబుతోంది, ఈరోజున ఆ విధంగా వ్యవహరిస్తోంది. ఆరోగ్య శ్రీ పథకం ఒక్కటే సమస్యకు పరిష్కారం కాదు. రాష్ట్రంలో ఈరోజున ఏ, యే ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు నివసిస్తున్నారో, అక్కడ గిరిజనులకు సక్రమమైన పద్ధతుల్లో ఈరోజున వారికి వైద్యం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వానికి నిజమైన చిత్త శుద్ధి వుంటే గిరిజనులు నివసించే ప్రాంతాలకు సంబంధించి జిల్లాల వారిగా వాళ్లు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలపై చర్చించేందుకు ఒక అఖిల పక్షంతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, అట్లా ఏర్పాటు చేసినట్లైతే, తప్పనిసరిగా అక్కడ వున్న టువంటి లొసుగుల్ని నిర్మాణాత్మకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువద్దాం. ఆ రకంగా గిరిజనుల ప్రాణాలను కాపా డదాం అని నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు వైద్య శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. ఇంకో విషయం వారిని కోరేదేమిటంటే, ఈరోజున వయస్సు పైబడి రోగులు చనిపోయారనే విషయంలో, ఏ వయస్సు వారు చనిపోయారనే విషయాన్ని , గత సంవత్సరం, ఈ సంవత్సరం లేకుంటే గత ఐదు సంవత్సరాల కాలం నుండి ప్రభుత్వం లెక్కలను పరిశీలిస్తే, అదే విధంగా గత సంవత్సరం హాస్టళ్లలో వుండే పసి పిల్లలు అనా రోగ్యం బారిన పడి, గిరిజన హాస్టళ్లన్ని ఖాళీ చేసేటటువంటి పరిస్థితి కనబడింది. ఎందుకంటే హాస్టల్ విద్యార్థులు అనారోగ్యం బారిన పడి మరణిస్తుంటే, హాస్టళ్లలో పనిచేసేటటువంటి వార్డన్లు,తమ పై ఎక్కడ ఆ ఆరోపణలు పడతాయనేటటువంటి భయం వారిలో వుండేది. ఆ విధంగా గత సంవత్సరం విష జ్వరాలతో బాధ పడి హాస్ట ళ్లలో వున్నటువంటి గిరిజన విద్యార్థులనందరిని కూడా వైద్యం చేయించే పరిస్థితి లేక వారిని వాళ్ల ఇండ్ల దగ్గర, మన్యం ప్రాంతాల్లో వదిలేపరిస్థితి వార్డన్లకు ఏర్పడింది. కాబట్టి గౌరవ మంత్రి గారిని నేను అడిగేదేమిటంటే, గత ఐదు సంవత్సరాలకాలం నుండి ఇప్పటి వరకు ఎంత మంది గిరిజనులు ఏ వయస్సు కల్గిన వారు చనిపోయారో సభకు తెలియపరుస్తారా? ప్రభుత్వం వైడ్ పబ్లిష్ చేయగల్గుతారా? అదే విధంగా వ్యాధి బారిన పడి చనిపోయిన టువంటి వారికి సంబంధించిన స్టాటిస్టిక్స్ సభ ముందు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, ఈరోజున ప్రతిపక్షం, మేమంతా కలిసి గిరిజనులు, వాళ్ల ఆరో గ్యం గురించి, వాటిపై మేము మాట్లాడుతున్న సత్యాలు అటు వద్దన్నా, పాలక పక్షానికి ఆ విషయాలు తెలియక కాదు, వారి దాక ఆ సత్యాలు రాక కాదు. కానీ, వాళ్లు ఏమి చేశామని చెప్పి వాళ్లు సమర్థించుకోవాలి కాబట్టి, సమర్థించుకుంటున్నారు గానీ, నిజంగా మానవీయ కోణం నుంచి వాటిని చూస్తే కనుక వాళ్లుకు కూడా, గిరిజ నలు చాలా బాధపడుతున్నారనే వాస్తవం వాళ్లు చెప్పకనే చెబుతున్నారు.

అధ్యక్షా, నేను గిరిజన ప్రాంతానికి, ఏజెన్సీ ప్రాంతానికి స్వయంగా వెళ్లాను. వాళ్లను చూస్తే, వాళ్ల పరి స్థితి చూస్తే, నాకు చాలా దయనీయంగా వుంది. వాళ్లకు యాంత్రాక్స్, డయేరియా, మలేరియా మరియు డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు రావడం, అది సహజం, మా కర్మ, మేం ఇలా పుట్టాం కాబట్టి అనుభవించక తప్పదనే ధోరణిలో వాళ్లు వున్నారు తప్ప, మన మీద బాధ్యత తీసుకునేందుకు మనం ఎన్నుకున్న ప్రభుత్వం వుంది, మనం ఎన్నుకున్నటువంటి ప్రజాప్రతినిధులు వున్నారు, ఆ ప్రభుత్వానికి ఎంతైనా మనల్ని కాపాడే బాధ్యత వుందనే డిమాండ్ చేయాలనేటటువంటి, అటువంటి హక్కును వినియోగించుకునేటటువంటి ఆలో చన కూడా వారికి లేకపోవడం వలన, ఈరోజున మనం క్షేమంగా వుండి, నిమ్మకు నీరెత్తినట్టుగా వుండడమనేది , దానికి దోహదపడుతున్నది. ఈ పరిణామాన్ని, వాళ్ల యొక్క అమాయకత్వాన్ని మనం నిర్లక్ష్యంగా గాకుండా, మనం వారి బాధ్యతను గుర్తించి, ప్రభుత్వం వాళ్లకు ఏమి చేయాలనేటువంటి విధంగా ఆలోచించి, మన సర్వీస్ వాళ్లదాకా అందుతున్నాయా లేదా అనే కోణంలో మనం, ప్రభుత్వం ఆలోచన చేయాలి.

MR. SPEAKER: We will have an elaborate discussion when Demands come Chiranjeevi garu. Minister garu give your answer.

శ్రీ కె. చిరంజీవి: అధ్యక్షా, ఒక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం గిరిజనుల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టుగా వుండకూడదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఆల్‌రెడి, తెలుగు దేశం పార్టీ తరుపున నలుగురు సభ్యులు వారి అభిప్రాయాలు తెలియజేసేందుకు అవకాశం కల్పించాను. See, we cannot have every one speaking. Regarding the question, all the partiesకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాం.

(అంతరాయం)

క్వశ్చన్‌లో పేర్లు వున్ననూ, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎక్కడా రూల్స్‌లో లేదు. Only one Member from each party.

శ్రీ కె. చిరంజీవి: అధ్యక్షా, గిరిజనుల విషయంలో గత రికార్డులను పరిగణనలోనికి తీసుకోవాలి. సత్వరమే చర్యలను ప్రభుత్వం తీసుకోవాలి. నిర్లక్ష్య దోరణిని ప్రభుత్వం ప్రదర్శించకూడదు. వ్యాధి సంక్రమించిన తరువాత ప్రభుత్వం ఏమి చేసిందనేది వేరే విషయం. వ్యాధి అంటకుండా ఏమి చర్యలు తీసుకోవాలనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం ఆ విషయంలో ఏమి చేస్తున్నది? ప్రభుత్వం ఎంతవరకు ఆ విషయంలో సమర్థనీయంగా మీట్ అవుతున్నదనే విషయాన్ని ఖచ్చితంగా సభకు తెలియజేయాల్సిందిగా మేము మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు,

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, సోదరిమణి, శ్రీమతి అనసూయగారు చెప్పినదేమనగా, మేము కేవలం నాచ్యురల్‌గా జరిగినటువంటి మరణాల (natural death) గురించి మాత్రమే తెలపడం అయింది.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, మా పార్టీకి మరొ అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: After this, I will give to only one of you. You decide who has to speak.

శ్రీ దానం నాగేందర్: గౌరవ సభ్యులు చెప్పినట్టుగా, యాంత్రాక్స్, మలేరియా, డయేరియా మొదలైనటువంటి ప్రాణాంతక వ్యాధుల వల్ల చనిపోయినటువంటి మరణాల గురించే గాకుండా, సహజంగా మరణించినవారి గురించి కూడా ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం వుంది. అయితే, సహజ మరణాల గురించి ఇప్పుడు నేను చెప్పినట్టుగా, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు సంబంధించి వివిధ పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులు అడిగినట్టుగా, సిబ్బంది విషయంలో, లేకుండానే వున్నట్టుండి సిబ్బందిని పనిచేసే ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి బదిలీ చేస్తున్నారని సభ్యులు చెప్పడం జరిగింది. సబ్స్టిట్యూట్ సిబ్బంది లేకుండా

ఎక్కడా కూడా సిబ్బందిని బదిలీ చేయడం లేదు, అలాగే సబ్స్టిట్యూట్ వచ్చిన తరువాతనే బదిలీ అయిన ప్రభుత్వోద్యోగిని రిలీవ్ చేయడం జరుగుతోందని, సోదరిమణి, శ్రీమతి అనసూయ గారికి నేను మీద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ సభ్యులు, అడిగినట్టుగా ఆశ్రమ స్కూల్స్ గురించి, ఏ.యన్.యం. నియామకం గురించి అడిగారు, ఆ విషయం గౌరవ గిరిజన శాఖా మంత్రి గారికి సంబంధించినటువంటిది, వారు వేరే ప్రశ్న వేస్తే, దానికి మంత్రి గారు సమాధానం చెబుతారు. అదే విధంగా గౌరవ సభ్యులు ఏమిటంటే, స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి ఇంకో ప్రశ్న అడిగారు. ఈ సందర్భంగా వారిని కోరేదేమిటంటే, ఏదైతే, ఏ.పి.ఏ.టి. ఇష్యూస్ గానీ, ఇంకా ఇతర రిక్రూట్‌మెంట్ విషయంలో గానీ, ఈ ప్రభుత్వం కావల్సిన సిబ్బందిని ఇవ్వడానికి, ప్రజలందరికి సంపూర్ణమైనటువంటి ఆరోగ్యాన్ని ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం, లక్ష్యం అని సభకు మీద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు, శ్రీ జె.రంగారెడ్డి గారు మాట్లాడుతూ వారు సభకు తెలియజేశారు. ఏమిటంటే, ఆదిలాబాద్ జిల్లాలో చాలా వేలాది మంది గిరిజనులు అంటువ్యాధిన పడి చనిపోతున్నారని తెలియజేశారు. నేను ఈ మధ్య కాలంలో, అంటే పది, పదహేను రోజుల క్రితమే జిల్లాలోని జోడెగాట్ అనే గిరిజన ప్రాంతానికి వెళ్లిడం జరిగింది. తదుపరి నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా అక్కడకు తీసుకువెళ్లడం జరిగింది.

ఉ.9.00

ఇప్పుడు రంగారెడ్డిగారు మాట్లాడుతూ అదిలాబాదు జిల్లాలో వందలాదిమంది చనిపోతున్నారన్నారు. మొన్న 15 రోజుల క్రితమే జూడేకు నేను వెళ్లడం జరిగింది. దాని తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారిని కూడా తీసుకొని వెళ్లడం జరిగింది. ఏజన్సీ ఏరియాలో మేము విజిట్ చేయడం జరిగింది. అక్కడి ప్రజలు వాటర్ ప్లాంట్ విషయం చెప్పారు. ఏజన్సీ ఏరియాలో వాటర్ ప్లాంట్ పెట్టినట్లయితే మంచినీరు వస్తుందని ఒక ఆలోచనతో ఈ ప్రభుత్వం ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుంది. కొన్ని ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద మేము మొదలు పెట్టడం జరిగింది. మొన్న నేను పర్యటించిన సందర్భంలో కనీసం 8 ప్లాంట్లు ప్రారంభించడం జరిగింది. అలాంటి మంచినీరు త్రాగినప్పుడు ఇలాంటి రోగాలకు గురికాకుండా వుంటారు. ఆంత్రాక్స్ విషయంలో వారు చెప్పడం జరిగింది. 104 హెల్త్ సర్వీస్ విషయం వారు చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన చర్యలు కూడా మేము తీసుకోవడం జరుగుతోంది. దానికి కావలసినటువంటి సదుపాయాలు 104 సర్వీస్‌లో కూడా ప్రవేశపట్టడం జరిగిందని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా రాజేందర్‌గారు ఫ్లోర్ లీడర్సు విషయం చెప్పారు. ఫ్లోర్ లీడర్సు విషయంలో మీరు నిర్ణయం తీసుకోండి. ఎన్ఆర్ఎస్ఎం, డిఎఫ్ఐడి, వారు చెప్పారు, అన్ని రాష్ట్రంలోనే ఖర్చు పెట్టడం జరుగుతుంది. దానిని డైవర్టు చేయడంలేదు. మనకు వచ్చినటువంటి నిధులు ఆరోగ్యశ్రీ విషయంలో రాష్ట్రప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు ఎవరికి తెలియం ది కాదు. రాజకీయంగా మనం ఎన్ని అయినా మాట్లాడవచ్చు కాని ప్రాక్టికల్‌గా ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వం తీసుకోని విధంగా ఈ ప్రభుత్వం తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. మల్లేషం గారు సర్వేలెన్సు అప్రవత్తం గురించి అడిగారు మేము దానిని దృష్టిలో ఉంచుకొని ప్రతి నెల మీటింగ్ డిపార్టుమెంటు వారిగా పెట్టడం జరుగుతుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సోదరిమణి రాథోడ్‌గారు హిందీలో అడగడం జరిగింది. వారు హిందీలో అడిగారు కాబట్టి హిందీలో చెప్పడం నా బాధ్యత .

جناب دانم ناگیندر: اسپیکر صاحب! چونکہ شریمتی سمن راٹھوڑ نے ہندی زبان میں سوال کیا،اس لئے ہندی میں ان کو جواب دینامیری ذمہ داری ہے۔ بہن جی! میں اسمبلی کے ذریعہ سے یہ کہنا چاہوں گا کہ آپ نے میرے ساتھ دو چار میٹنگوں میں بھی شرکت کی۔ میں آپ کے دھیان میں یہ بات لانا چاہوں گا کہ جب سے ہمارے ہردلعزیز چیف منسٹر،ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب نے حکومت کی ذمہ داری سمبھالی ہے،آندھرا پردیش کے عوام کو اچھی صحت دینے کیلئے ہماری ریاست آندھرا پردیش سارے ہندوستان کے لئے ایک ماڈل،مثال اورنمونہ بن کر سامنے آئی ہے۔ خاصکر یہاں جن جن لوگوں نے اس سلسلہ میں سوال اٹھایا ہے،بہن جی،میں ان سے گذارش کرنا چاہتاہوں،جونکہ ان کو ہندی نہیں آتی،اور آپ کے لیڈر کو بھی ہندی نہیں آتی،لیکن آپ تو کم سے کم سمجھ جائیں گی،میں آپ سے اس بات کی گذارش کرنا چاہوں گا کہ ہماری گورنمنٹ نے جب سے حکومت کی ذمہ داری سمبھالی ہے،اس نے آندھراپردیش کے ایجنسی علاقوں میں رہنے والے قبائلی،شیڈولڈ کاسٹ،شڈیولڈ ٹرائب وغیرہ سبھی کو ایک ہی نظر سے،انسانیت کی رو سے دیکھا ہے۔ اسپیکر صاحب! ہماری حکومت بلالحاظ مذہب وملت سب عوام کی خدمت کے لئے وقف ہے۔ یہاں پر سیاسی فائدے حاصل کرنے کے لئے نہیں بلکہ عوامی مسائل کو حل کرنے کی رو سے بات پیش کریں تاکہ عوام کی پریشانیاں دور ہوسکیں۔

శ్రీ ఎల్ .రమణ: అధ్యక్షా, వివిధ కారణాలవల్ల జరుగుతున్నటువంటి వ్యాధుల గురించి సరైనటువంటి జవాబు రాని పరిస్థితి. ఏటేటా మరణించే వారి సంఖ్య తెలియచేయలేదు. వృద్దాప్యం వంటి సహజసిద్ధమైన కారణాల వల్ల కొన్ని మరణాలు సంభవించాయి అని ప్రభుత్వం తప్పించుకొనే జవాబు ఇస్తుంది. వాస్తవంగా ఐటిడిఎ కాని మాడా కాని లేనటువంటి ప్రాంతాలలో ప్రధానంగా కరీంమ్‌నగర్ జిల్లాలోని నా నియోజకవర్గంలో ఉన్నాయి. నేను గత సంవత్సరమే దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టుకొని 2004 సంవత్సరం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన యూనివర్శల్ హెల్త్ స్కీమ్, వాస్తవంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ అనుకున్న సమయంలోనే యూనివర్శల్ హెల్త్ స్కీమ్ అని ప్రభుత్వం ముందుకు వచ్చింది. దానినిఅమలు చేయకుండా పేద కుటుంబాలకు సంవత్సరానికి 200 రూపాయలు మనం కట్టినట్లయితే సెంట్రల్ గవర్నమెంటు 400 రూపాయలు ప్రీమియం చెల్లిస్తుంది. ఆ విధంగా 7 గురు సభ్యులు వుండే కుటుంబానికి సంవత్సరానికి 30 వేల రూపాయల వరకు ఇన్సూరెన్సు కంపెనీ భరిస్తుంది. ఒక వ్యక్తికి యాక్సిడెంటు అయితే 15 వేల రూపాయల వరకు ఇచ్చే కార్యక్రమం వుంది. రాష్ట్రంలో వుండేటటువంటి రెండు కోట్ల కుటుంబాలకు ఇది వర్తింప చేసినట్లయితే 350 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం కూడ చెల్లిస్తుంది. వ్యాదుల బారిన పడిన వాళ్లు ఆ వ్యాధులు ముదిరిపోయి ఆర్థికంగా చెల్లింపులు చేయలేక చికిత్స చేసుకోలేని పరిస్థితి. నా స్వయంగా అనుభవం నేను జులై 9వ తేదీ నాడు నాకు అనారోగ్యం వచ్చినప్పుడు విజియా డయాగ్నిష్టు సెంటర్‌ల్లోకి వెళ్లి మలేరియా టెస్టు చేయిస్తే నెగటివ్ వచ్చింది. మొన్న పెద్దలు రోశయ్యగారు, తమ పేషీకి వచ్చినప్పుడు ఏమిటి రమణ డల్‌గా వున్నావు అని వారు అన్న తరువాత 31 వ తేదీ మళ్లీ మలేరియా టెస్టు చేయించుకొంటే పాజిటివ్ అని బయటపడింది. మూడు ఇంజక్షన్సు చేయించుకున్నాను. నాలాంటి వాళ్ల పరిస్థితే రాష్ట్రంలో ఈ విధంగా వుంటే, మారుమూల గ్రామల్లో ఉండేటటువంటి గిరిజనుల పరిస్థితి ఏ విధంగా వుంటుంది. అనేక వ్యాధులు, అపెండీస్ కాని హెర్నియా కాని హైడ్రోసిల్ కాని క్యాట్రాక్ అపరేషన్సు, దీని విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరుతున్నాను. రాష్ట్రంలో వుండే రెండు కోట్ల కుటుంబాలకు వర్తింప చేసే విధంగా చేయాలి, డాక్టర్సు పోస్టులు చాలా ఖాళీగా వున్నాయి, వాటిని భర్తీ చేయకపోతే గిరిజనులకు ద్రోహం చేసినట్లు అవుతుంది,వెంటనే వార్‌పుటింగ్‌లోభర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా,పాపం వీళ్లు గిరిజనుల మీద, బిసిల మీద, ప్రతిసారి మొసలి కన్నీరు కారుస్తావుంటారు. చిరంజీవిగారు అంత్రాక్స్ మీద అడిగారు. అంత్రాక్స్ అనేది ఎట్లా వ్యాపిస్తుంది అనేది మనందరికి ఈ సభ ద్వారా తెలియవలసిన అవసరం వుంది . చనిపోయినటువంటి జంతువులను తినడంవల్ల వస్తుంది. ఎన్నో రకాలుగా ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ మేము కండక్టు చేయడం జరిగింది. ఏజన్సీ ప్రాంతాల వాసులకు చనిపోయినటువంటి జంతువులను (బర్రెలు,గొర్రెలు మొదలైనవి ) తిన్నట్లయితే ఈ ప్రమాదం వస్తుందని చెప్పాము. అదే విధంగా పోస్టర్సు ద్వారా ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ మేము కండక్టు చేస్తున్నాము. త్వరలోనే అది నివారించడానికి ప్రయత్నం చేస్తున్నాము. రమణగారికి మలేరియా వచ్చిందో, ఫివర్ వచ్చిందో, పవర్ ఫివర్ వచ్చిందో మాకు తెలియదు కాని ప్రత్యేకంగా మేము ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో వున్న ప్రతివారికి ఎర్రెస్పెక్టివ్ ఆఫ్ క్యాస్టు, కమ్యునిటి, గ్రామల్లో ఆదివాసులు కాని బలహీన వర్గాలు,ఎస్.సి., ఎస్.టి.లు కాని వీరు అందరికి కూడా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని ఇవ్వడానికి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 3,800 కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయించడం జరిగింది. అందరికి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి సంకల్పం వుంది. వాస్తవాలు దాటవేయడానికి ప్రయత్నం చేయడంలేదు. ఎక్కడెక్కడైతే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయో ఆ సమస్యని పరిష్కరించడానికి మేము ఒక టాస్క్‌ఫోర్సు కమిటి వేశాము. అదే విధంగా త్రీ మ్యాన్ కమిటి వేశాము. డాక్టర్సు వారికి కేటాయించిన సమయంలో పూర్తిగా పనిచేయకపోతే వారికి ఎల్జిబుల్టీ వున్నది చేయడం లేదు. మూడు సంవత్సరాలు ఏజన్సీ ఏరియా, రూరల్, అర్బన్ ఏరియాల్లో పనిచేసే వారికి పి.జి. కోర్సులకు ప్రభుత్వ ద్వారా బెనిఫిట్సు ఇస్తాము, అవి కూడా కట్ చేయడం జరుగుతోంది. ఏజన్సీ ఏరియాల్లో పని చేయకపోతే మేము చాలా సీరియస్‌గా తీసుకోవడం జరుగుతోంది. ఏదో ఆషామాషిగా తీసుకోవలసిన ఇస్యూ కాదు. ఎందుకంటే ప్రజలయొక్క ఆరోగ్యానికి సంబంధించిన ఇస్యూ కాబట్టి గిరిజనుల ప్రాంతాల్లోవున్న గిరిజనుల వాసులయొక్క ఆరోగ్యానికి సంబంధించిన విషయం కాబట్టి మేము కూడా సీరియస్‌గా తీసుకుంటాము. మీరు ఏదన్నా చెప్పిన కూడా మేము రాజకీయం చేయడం లేదు. డిఫనెట్‌గా మేము దానిని వెల్‌కమ్ చేస్తున్నాము. అలాంటి సమస్య వచ్చినప్పుడు ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

ఉ.9.10

డా.ఎన్.జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూల్): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ అనే సంస్థను క్రియేట్ చేశాం. మంత్రిగారు చెప్పిన సమాధానంలో ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ గురించి వివరించలేదు. ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో భర్తీ చేయవలసిన పోస్టులు 259 ఉన్నాయి. కనీసం ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేని పరిస్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉంది. మలేరియా మరియు డెంగ్యూ జ్వరాల వల్ల రోగికి రక్తహీనత వస్తుంది. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రోగులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో బియ్యం మరియు ఐరన్ టాబ్లెట్స్ కూడా అందచేశాం. మలేరియా, డెంగ్యూ జ్వరాలు రోజు విడిచి రోజు రావడంతో గిరిజనులు పని దినాలను కూడా పోగొట్టుకుంటున్నారు. రోగులకు పౌష్టికాహారం, ఐరన్ సప్లిమెంటేషన్ కోసం క్యాప్సుల్స్ కాని, టానిక్స్ కాని సప్లై చేస్తారా, లేదా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. వీటన్నింటిని రోగులుకు సప్లై చేయమని మంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను. గిరిజనులకు దోమతెరలను పంపిణీ చేసి వారికి జ్వరాలు రాకుండా చేసి, వారిని దోమల బారి నుండి కాపాడమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గిరిజనులకు దోమతెరలను, పౌష్టికాహారాన్ని, మెడిసిన్స్‌ను ఎప్పటిలోగా పంపిణీ చేస్తారని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

**MR. SPEAKER : (Addressing the Minister) Kindly convene a Floor Leaders Meeting and invite suggestions from all the Floor Leaders. (Again addressing the Member) All of you can attend that meeting and make the necessary suggestions.**

## హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు

ప్రశ్న నెం.52(269)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పురా), మహ్మద్ ముఖ్తాదాఖాన్(కార్వాన్),సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి(చార్మినార్), మహ్మద్ మొజాంఖాన్ ఆలీ(బహదూర్‌పురా), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల(మలక్‌పేట్), మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్(నాంపల్లి), జి.మల్లేష్, వి.యాదగిరి రావు(మునుగోడు), కె. సాంబశివరావు(కొత్తగూడెం), కుమారి బి. చంద్రవతి(వైరా) - గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. హైదరాబాదు, సికింద్రాబాదులలో మెట్రోరైలు ప్రాజెక్టు, బిఆర్‌టిఎస్ ను అమలు చేసేందుకోసం ప్రభుత్వం మార్గాలను అన్వేషిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

ఇ. ఈ ప్రాజెక్టుల కోసం కాల వ్యవధి, బడ్జెటు కేటాయింపులు, నిధుల ఆధారాలు ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి) :**

అ. అవునండీ.

ఆ. మొత్తం 71.16 కిలోమీటర్ల పొడవుతో జంట నగరాలలోని అధిక జనసాంద్రతగల మూడు రద్దీ మార్గాలకు మెట్రోరైలు ప్రాజెక్టు వర్తిస్తుంది.

- ఇది ఒక ఎలివేటెడ్ మెట్రోరైలు ప్రాజెక్టు.
- దీనిని ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్య (పిపిపి)విధానంలో అమలు చేయడమవుతున్నది.
- రాయితీదారు (మెసర్స్ మేటాస్ మెట్రో లిమిటెడ్) రూ.240 కోట్ల నిర్వహణ పూచీని సమర్పించడంలో, నిర్దిష్ట గడువులోపల ఫైనాన్షియల్ క్లోజర్‌ను సాధించడంలో విఫలమయినందున ఆ సంస్థతో 07.07.2009 తేదీన ఒప్పందాన్ని రద్దు చేసుకోవడమయింది.
- కొత్త డెవలపరు ఎంపిక కోసం తాజాగా గ్లోబల్ బిడ్లను పిలవడమయింది.
- హైదరాబాదు బిఆర్‌టిఎస్ విషయంలో, హైదరాబాదులోని ఒక కారిడార్‌లో బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టం అమలుకు సాధ్యాసాధ్యతల అధ్యయనాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది
- రేతిబౌలి - కూకట్‌పల్లి - జెఎన్‌టియు బిఆర్‌టిఎస్ కారిడార్ (19.5 కి.మీ.) పై సవివరమైన సాధ్యాసాధ్యతల అధ్యయనాన్ని కన్సల్టెన్సీ సంస్థ అంటే, కెనెడియన్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంటు ఏజన్సీ ఖరారు చేస్తున్నది.

ఇ. వయబిలిటీ గ్యాప్ ఫండ్‌ను (వి.జి.ఎఫ్) పథకం ప్రకారం, పోటీ బిడ్ ప్రక్రియ ద్వారా విజయవంతమైన బిడ్డరు బిడ్ ఆఫర్‌కు పరిమితం చేస్తూ హైదరాబాదు మెట్రో రైలు ప్రాజెక్టు వ్యయంలో గరిష్టంగా 40 శాతాన్ని గ్యాప్ ఫండింగ్‌ను కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వవచ్చును. కేంద్రప్రభుత్వం విజిఎఫ్‌లో తన వాటాగా రూ.2,363 కోట్లను మంజూరు చేసేందుకు ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకరించింది.

హైదరాబాదులో బిఆర్‌టిఎస్ అమలు గురించి ప్రస్తుతానికి ఎటువంటి కాలపరిమితిని నిర్ణయించలేదు. బడ్జెట్ కేటాయింపు విషయంలో జెఎన్ఎన్‌యుఆర్ఎం నిధుల క్రింద చేపట్టాలని ప్రతిపాదించడమయింది. హైదరాబాదు బస్సు రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కోసం 2009-2010 సంవత్సరపు గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌లో అవసరమైన కేటాయింపును చేయడమయింది.

**SRI AKBARUDDIN OWAISI:** Sir, through you, I would like to ask the Hon'ble Minister few questions.

My first and foremost question is, what is the per kilometer charge for both MRTS and BRPS. My second question is, what are the reasons for the delay in canceling Metro Rail Project contract? Whether it was cancelled due to time bar or it was cancelled on time. Sir, if there is any delay, what are the reasons for that?

Sir, my another question is, whether the cancelled project has been allotted to anybody, if so, when it was going to be completed? I would also like to know, is there any proposal to give away Government land or private land under this project? If so, figures pertaining to the same should be made available to this House. Sir, through you, I would like to know from the Government the extent of built up area under this project on the acquired land. I would also like to know the number of Government structures being affected under this project. The Government should also give information to the House with regard to the religious structures, if any, being affected under this project, along with necessary particulars. It would be appreciated if the Government presents a list in this regard to this august House.

Sir, next, what is the expected target that was arrived at with regard to transit strength? I mean that how many commuters were expected to travel per moth or per year. Next, what would be the per capita charges that a commuter has to incur in the case of Metro Train Travel and Travel by BRPS. What is the cost difference in between both of them?

What would be the height of the stations? I would also like to know from the Minister the extent power required to keep the Metro Train System going and how it would be made available? Had the Government prepared any proposal with regard to the same?

Sir, lastly, through you, I would like to know from the Minister as to what is the total distance that is being covered under this proposed project and the share of old city in this.

శ్రీ జి.మల్లేష్ః అధ్యక్షా, హైదరాబాదు నగరంలో రవాణా సౌకర్యాలను పెంచడానికి చేపట్టినటువంటి కార్యక్రమం మంచిదే కాని,MAYTAS కంపెనీతో ఒప్పందం చేసుకొన్న తర్వాత వారు నాణ్యతతో కూడినటువంటి పనులు చేపట్టిన నేపధ్యంలో, MAYTASతో ప్రభుత్వం అగ్రిమెంట్ రద్దు చేసిన విషయం వాస్తవమే అయినప్పటికి సత్వరమే దీనిని అమలు చేయటానికి చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. హైదరాబాదు నగరంలో, కలకత్తాను మించి వాహనాల సంఖ్య పెరిగింది. విపరీతమైన కార్లు మరియు వాహనాల రద్దీ ఉన్న నేపధ్యంలో అదే వేగంతో చర్యలు కూడా చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం మందకొడిగా కార్యక్రమాలు చేపడితే ఉపయోగం లేదు. శరవేగంతో పనులను జరిపించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మెట్రో రైలు ప్రాజక్టు మార్చి, 2006 సంవత్సరంలో ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ కొరకు ప్రీ క్వాలిఫికేషన్ బిడ్డింగ్‌కు సంబంధించి, డిసెంబర్, 2005 సంవత్సరంలో టెండర్ నోటీస్ పెడితే, ఐదు క్వాలిఫైడ్ Consortitums ను మార్చి, 2006 సంవత్సరానికి ఏర్పాటు చేయడం జరిగింది. అయితే Consortitumsని .....

SRI AKBARUDDIN OWAISI : Sir, the Minister is giving his reply in Telugu, the language which I can not understand. Kindly ask him to give the reply in English, so that I can understand it and in turn contribute my suggestions.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, దీనికి సంబంధించిన వివరాన్నింటినీ మీ ద్వారా సభకు తెలియచేసిన తర్వాత, గౌరవ సభ్యులు మరే ఇతర వివరాలను అడిగినా వారికి ఇవ్వడానికి, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఈ ప్రాజక్టును చేపట్టిన తర్వాత మొత్తం మీద లోయస్ట్ బిడ్డర్స్ నవభారత్, Maytas Consortitums అనే వాటికి తేదిః 08.08.2008న ......

**(Interruptions)**

ఉ. 9.20

మెస్సర్స్ నవభారత్ మైటాస్ కన్సార్టియంకి ఆగస్టు 8, 2008లో ఈ ప్రాజెక్టు ఇవ్వడం జరిగింది. వీళ్లకి చ్చిన కండిషన్ 2009 మార్చి 17 నాటికి వీళ్లు పెర్ఫార్మెన్స్ గ్యారంటీ రూ.240 కోట్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సివుంది. అలాగే రూ.11 కోట్లు వీళ్లు బిడ్ సెక్యూరిటీగా ఇవ్వడం, అలాగే రూ.60 కోట్లు బిడ్ సెక్యూరిటీగా బ్యాంక్ గ్యారంటీని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది అధ్యక్షా. అయితే, మార్చి 17 నాటికి రూ.240 కోట్లు పెర్ఫార్మెన్సు సెక్యూరిటీని ఇవ్వడంలో వాళ్లు ఫెయిల్ అయ్యారన్నది వాస్తవం. గౌరవ సభ్యులు అడిగినట్లు మార్చి 17 నాటికి ఈ అగ్రిమెంటు ప్రకారం మైటాస్ మెట్రో లిమిటెడ్ రూ.240 కోట్లు చెల్లించనట్లయితే ఈ అగ్రిమెంటు రద్దు అయ్యే అవకాశం ఉంది. ఇది రద్దు చేయడానికి 3 మాసాల టైము పట్టింది అధ్యక్షా. మీకు తెలుసు అధ్యక్షా, మధ్యలో మార్చి 17 తర్వాత రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వచ్చింది. ఇంచుమించు మే నెల చివరి వారం వరకూ ఎన్ని కల కోడ్ ఉండటం వల్ల రాష్ట్ర ప్రభుత్వం దీని మీద ఎటువంటి చర్యలూ తీసుకోలేకపోవడం, తర్వాత కొత్త ప్రభుత్వం వచ్చేక ముఖ్యమంత్రి గారు వెంటనే జూన్ మాసంలో దీనిని సమీక్షించడం జరిగింది అధ్యక్షా. ఈ సమీక్షలో సత్యం మైటాస్ డైరెక్టర్ రామలింగ రాజు గారు ప్రభుత్వంతో సమావేశం జరిపినపుడు తప్పకుండా జూన్ చివరికి రూ. 240 కోట్లు పెర్ఫార్మెన్స్ గేరంటీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వాళ్లు చెప్పిన విధంగా జూన్ 30వ తేదీ లోపల పెర్ఫార్మెన్సు గేరంటీ సబ్మిట్ చేయలేకపోయారు కాబట్టి ముఖ్యమంత్రి గారి స్థాయిలో జులై 7వ తేదీన ఈ యొక్క అగ్రిమెంటును రద్దు చేస్తూ రూ.71 కోట్లు ఏదైతే వాళ్లు మెట్రో రైలుకు సంబంధించి మన వద్ద బ్యాంకు గ్యారంటీని గాని, వాళ్లు ఇచ్చిన రూ.11 కోట్లు బిడ్ సెక్యూరిటీని గాని పర్ఫీట్ చేసుకుని, దానిని హెచ్ఎంఆర్ ఎకౌంట్‌లోకి తీసుకోవడం జరిగింది. ఆ తర్వాత మెట్రో లిమిటెడ్ వాళ్లు 27 జులైన గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి. ఇచ్చిన ఆర్డర్ మీద హైకోర్టులో స్టే ఆర్డర్ కోసం ఒక రిట్ పిటిషన్‌ను ఫైల్ చేశారు. హైకోర్టు ఆ రిట్ పిటిషన్‌పై ఏ విధమైన స్టేను గాని, వేరే విధమైన ఆదేశాలను ఇవ్వడం గాని చేయలేదు. ప్రభుత్వం ఏదైతే ప్రాసెస్ మొదలు పెట్టామో దానిని మొదలు పెట్టి, కంటిన్యూ చేయమన్నారు. రూ.71 కోట్లు పర్ఫీట్ చేసిన దానిలో పూర్తిగా కోర్టు నిబంధనలను అనుసరించి, వారిచ్చిన ఆదేశాల ప్రకారం దీనిని తీసుకోవాలని చెప్పడం జరిగింది.

SRI AKBARUDDIN OWAISI : Sir, I am unable to follow the Minister's answer. Kindly provide me English translation.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : ట్రాన్స్‌లేషన్ లేకపోతే అది నా తప్పు కాదు. అందుకు నేనేమీ చేయ లేను. మిగతా ఆన్సర్ ఇవ్వమంటే ఇస్తాను.

అధ్యక్షా, ఎంఆర్‌టిఎస్‌కి సంబంధించి రూ.178 కోట్లు ఒక కిలోమీటరుకు అవుతుంది. బిఆర్‌టిఎస్‌కు సంబంధించి రూ.10 కోట్లు కిలోమీటరుకు అవుతుందని అంచనాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వం యొక్క భూమి విషయంలో 269 ఎకరాలు తీసుకోవాలని, దానిని డిపోలు, స్టేషన్సు కొరకు ఉపయోగించడం జరుగు

తుందని ఉంది. వాళ్లు టెర్మినేట్ అయినాక 30 సంవత్సరాల తర్వాత ఈ యొక్క భూమిని, స్ట్రక్చర్సును తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి వాళ్లు ఇచ్చివేయాలన్న కండిషన్ ఉంది.

దీని హైట్ గురించి అడిగేరు. 12 మీటర్ల ఎత్తులో ఈ స్టేషన్సు నిర్మాణం జరుగుతుంది. ఇంతవరకూ బిఆర్‌టిఎస్ కు సంబంధించి ఎన్ని ప్రాపర్టీస్ ఎఫెక్ట్ అవుతున్నాయని అడిగేరు. బిఆర్‌టిఎస్ విషయంలో అన్నీ తెలియాలంటే బిటిఆర్ ఇంకా రాలేదు. ప్రాజెక్టు రిపోర్టు పూర్తి అయిన తర్వాత ఎన్ని ఆస్తులు పోతాయో చెప్పగలుగుతాము. మెట్రో రైలుకు సంబంధించి మెట్రో కారిడార్‌లో మెత్తం 1342 స్ట్రక్చర్సు దీనిలో పోవడం జరుగుతుంది. దీనిలో ప్రభుత్వ, ప్రైవేటువి ఉన్నాయి. ఎన్ని రెలిజియస్ స్ట్రక్చర్సు పోతాయని ప్రత్యేకించి గౌరవ సభ్యులు అడిగేరు. మొత్తం జాబితా పెద్దది ఉంది. గౌరవ సభ్యులకు తమ ద్వారా పంపించే ప్రయత్నం చేస్తాని మనవి చేస్తున్నాను.

**SRI AKBARUDDIN OWAISI**: Sir, I am unable to understand 75% of the Minister's answer. Sir, in my question I had requested about the difference of expenses in between MRTS and BRTS. No reply was given on that.

Sir, I would like to inform the House about the expenses to be incurred for Rapid Transport System. The expenses to be worked out is around Rs.10 crores per Kilometre, but for MRTS it is more than Rs.100 crores per kitometre. So, no doubt, MRTS is cheap. Sir, through you, I may remind the Government that way back in 2004, the Government have decided to implement BRTS and it has invited a bid. But for the past 5 years, no progress is made on this front. The project was submitted to the Government of India. Recently, 15 days ago, a proposal which was sent by GHMC, under JNNURM programme has been rejected at the Central level, citing the reason that the proposal was not sent in the proper form.

Sir, let us discuss as to how this project is going to benefit old city. Sir, Metro Train Net Work covers 71 Kms. In the twin cities of Hyderabad and Secunderabad, but it only covers 6 Kms. in the old city. Sir, why this discrimination? Sir, through you, I would like to request the Minister to cancel the existing contract and invite new contractors after drawing a new plan, in which the old city would be given its due importance. Connectivity

to international air port as well as to all bus-stations should also be given in the project. But Sir, right now it is not there in the project.

Sir, it was informed that 279 acres of land was going to be given under this project. Through you, I would like to know from the Minister as to what extent of Government and Private Lands was involved in this. But the Minister's reply did not convey any information on this.

Sir, through you, I would like to ask the Government as to what made them not to cancel the contract with MAYTAS when the irregularities committed by SATYAM came on to the scene and was being probed by CBI.

ఉ.9.30

The Hon'ble Minister has not given any specific reply as to when the new contract will be allotted or finalized, when the expected work will be commenced and when the expected work will be completed.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, మెట్రోరైల్ ప్రాజెక్టుకు మన హైదరాబాద్ నగరంతోబాటు మరో రెండు కేంద్రాల్లో కూడా అనుమతినివ్వడం జరిగింది. 'సత్యం' కుంభకోణం వెలుగులోకి వచ్చే వరకు, మన దగ్గర ఈ ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తున్న మాట వాస్తవం కాదా? 'సత్యం' కుంభకోణం వెలుగులోకి రాక ముందే మన రాష్ట్రంతోబాటే అనుమతించిన ఈ మెట్రోరైలు ప్రాజెక్టు పనులు అహమ్మదాబాద్, బెంగుళూరు ప్రాంతాల్లో 30 నుండి 40 శాతం వరకు పూర్తైన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మన హైదరాబాద్‌లో ఈ ప్రాజెక్టు పనుల్లో జాప్యం ఎందుకు జరిగింది? 'సత్యం' కుంభకోణం వెలుగులోకి వచ్చే వరకు, మెట్రో రైలు ప్రాజెక్టు విషయం గురించి మీరు ఆలోచన చేయలేదు. అప్పటికే అగ్రిమెంట్ అయిన విషయం వాస్తవం కాదా. ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పటికైన షెడ్యూల్‌ని ఫిక్స్ చేసి చేయాలి. మెట్రో రైల్ ప్రాజెక్టుని పూర్తి చేసి హైదరాబాద్ ప్రజలకు ఎప్పటిలోపు అందజేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, 269 ఎకరాల భూమిని మెట్రోరైల్ ప్రాజెక్టుకి సంబంధించిన డిపోలకు, స్టేషన్స్ కోసం తీసుకొని అలాట్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. ప్రాజెక్టు పిరియడ్ అయిపోయిన తరువాత, ప్రాజెక్టుతో ఈ 269 ఎకరాలలో ఉన్న డిపోలను, స్టేషన్లను దానికి సంబంధించిన స్ట్రక్చర్స్‌ని ప్రభుత్వానికే తిరిగి అప్పజెప్పాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, మెట్రో రైల్ ప్రాజెక్టులో ఉన్న 71 కి.మీ.లలో, కేవలం ఆరు కి.మీ.లు మాత్రమే ఓల్డ్ సిటిలో కవర్ అవుతోందని, ఎక్కువగా కవర్ కావడం లేదని వారు ప్రస్తావించారు. ఒక రూట్‌లో 14.78 కి.మీ ఉన్న కారిడార్‌లో, 6.18 కి.మీ. పొడవున పాతనగరంలో ఒక రూట్‌లో వెళుతుంది. 28.80 కి.మీ.గా ఉన్న మరో కారిడార్ రెండవ రూట్‌లో ఓల్డ్ సిటీ ఏరియా 7.05కి.మీ. గుండా ఇది పోవడం జరుగుతోంది. మొత్తం మీద రెండు రూట్లు కలిసి 71.16 కి.మీలు

ఉన్న ఈ మెట్రో రైల్ కారిడార్‌లో 13.23 కి.మీ, అంటే 18.60 శాతం దీంట్లో రావడం జరిగింది. పాత నగరాన్ని నిర్లక్ష్యం చేయాలన్న ఉద్ధేశ్యం ఈ ప్రభుత్వానికి ఎట్టిపరిస్థితుల్లోనూ లేదు. రిలీజియస్ స్ట్రక్చర్స్, పురాతన ప్రసిద్ధి గాంచిన కట్టడాలు, నిర్మాణాలు పోకుండా ఉండేట్లు ఈ రూట్స్‌ని తీసుకోవడం జరిగింది.

సెకండ్ ఫేజ్‌లో ఫలక్‌నుమా దాకా వచ్చే రూట్‌ని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు కి కనక్షన్ ఇచ్చే విధంగా మనం ప్రాజెక్టులో తీసుకోవడం జరుగుతుంది. ఈ మూడు రూట్లు కేంద్ర ప్రభుత్వం యొక్క ఆమోదం తీసుకొన్నవని తెలియజేస్తున్నాను. వీటికి ఏదైనా మార్పులు చేయాలంటే, కేంద్ర ప్రభుత్వానికి మరలా ప్రతిపాదనలు పంపాలి. అక్కడ నుండి రావడానికి మళ్లీ ఆలస్యమౌతుందన్న ఉద్ధేశ్యంతో, ఈ క్యాన్సిలైన మూడు రూట్స్‌ని మళ్లీ మనం ఈ ఆర్.ఎస్.క్యు.కి టెండర్లు ఫ్లోట్ చేయడం జరిగింది. సెకండ్ ఫేజ్‌లో తీసుకొనే రూట్‌లో, ఫలక్‌నామా నుండి శంషాబాద్ వెళ్లడం ఒకటి, అలాగే, జూబ్లీ బస్ స్టేషన్ నుండి ఆల్వాల్‌కి వెళ్లేది, మియాపూర్ నుండి పటాన్‌చెరువు వరకు వెళ్లే ఈ మూడు రూట్స్‌ని ప్లాన్ చేస్తున్నాము. సెకండ్‌ఫేజ్ లో ఈ మూడూ కూడా ఎక్స్‌ప్యాన్షలో తీసుకోవాలన్నది ప్రభుత్వ ఉద్ధేశ్యంగా ఉందని తెలియజేస్తున్నాను.

మెట్రోరైల్ ప్రాజెక్టుకి సంబంధించి, కి.మీ.కి ఎంత ఖర్చు అవుతుందంటే, ఎమ్.ఆర్‌టి.ఎస్.కి రూ.178 కోట్లు, బి.ఆర్.టి.ఎస్.కి రూ.10 కోట్లు ఖర్చౌతుంది. వంద మీటర్ల వెడల్పు ఉన్న రోడ్లలోనే ఈ బి.ఆర్.టి.ఎస్. పెట్టడానికి వీలు ఉంటుంది. ఈ వంద మీటర్లు ఉన్న రోడ్లు ఎక్కడెక్కడ ఉన్నాయన్నది స్టడీ చేసి ఫైనలైజ్ చేయడం జరిగింది. ఐదు రూట్లను ఫైనలైజ్ చేసిన తరువాత, వాటి విషయంలో అభ్యంతరాలు వచ్చాయి. ఉప్పల్-మెహదీపట్నం, ఉప్పల్-ఆరామ్‌ఘర్, ఆరామ్‌ఘర్ – మెహదీపట్నం వీటిపైన స్టడీ రిపోర్టు వచ్చేసరికి, హైదరాబాద్ సిటీకి సంబంధించిన కొంత మంది పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చారు. వంద కి.మీ.ల వెడల్పు చేయాలంటే తప్పనిసరిగా రోడ్లు వెడల్పు చేయాలి. ఎక్కువగా రెసిడెన్షియల్ లొకాలిటీస్ నుండి దారి వెళుతుంది. చాలా వరకు ఆ రూట్‌లో మొత్తానికి మొత్తం ఇళ్లు నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ రూట్స్‌ని కన్సిడర్ చేయవద్దని వారు రిప్రజంట్ చేయడం జరిగింది. ఆ రిప్రజంటేషన్‌ని ఆధారంగా చేసుకొని, రీ సర్వే చేసిన తరువాత, ఈ మెట్రో రైలు ప్రాజెక్టులో కూడా కొన్ని ఏరియాలు కవర్ అవుతున్నాయి కాబట్టి, బి.ఆర్.టి.ఎస్.నుండి దీనిని మినహాయించి, బి.ఆర్.టి.ఎస్.కి అనుకూలమైన 'రేతీబౌలీ నుండి కూకట్‌పల్లి వయా హై టెక్ సిటీ' అనే రూట్‌ని నేడు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కెనడియన్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఏజన్సీ సంస్థ నుండి కన్‌సాలిడేటెడ్ రిపోర్టుని అడిగాము. వారు డ్రాఫ్ట్ రిపోర్టు ప్రభుత్వానికి ఇచ్చారు. మూడు మాసాల్లో డీటేల్డ్ రిపోర్టుని ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం వారిని ఆదేశించడం జరిగింది. బిల్డప్ ఏరియా గురించి అడిగారు, 16మిలియన్‌ల ఎస్.ఎఫ్.టి. బిల్టప్ ఏరియా వస్తుంది. ప్రభుత్వంతో అగ్రిమెంట్ పిరియడ్ అయిపోయిన తరువాత, మొత్తం బిల్టప్ ఏరియాతో మళ్లీ తిరిగి ఇచ్చే విధానంలో ఉందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చిన్న కరెక్షన్. ఇంతకు ముందు మాట్లాడుతూ, బి.ఆర్.టి.ఎస్.కి 100 మీటర్స్ విడ్త్ రోడ్లు కావాలని అన్నాను. అది 100 ఫీట్ విడ్త్ రోడ్లు కావాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, హైదరాబాద్ డెవలప్‌మెంట్‌ని దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలు రూపొందించాము. 'మాస్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్' వస్తే తప్ప ఈట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించదని గుర్తించి, పలు రకాలుగా ఆ రోజు మనం అనుకొన్నాము. ఎమ్.ఎమ్.టి.ఎస్. పనులు నేటివరకు నత్త

నడక నడుస్తున్నాయి. మొదట్లో ఆరోజు ప్రారంభించిన ఏడు రైళ్లు తప్ప, కొత్తగా మీరు ఏమీ ప్రారంభించ లేదు. ఇప్పుడు ఎమ్.అర్.టి.ఎస్. బదులు బి.ఆర్.టి.ఎస్. తీసుకువస్తామని, ఖర్చు తక్కువని మీరు అంటున్నారు. అయితే, బడ్జెట్‌లో JNNURM Funds వస్తాయని, దీనికి కావాల్సిన ఫండ్స్ హైదరాబాద్ మెట్రో కార్పోరేషన్‌లో పెడతామని సమాధానంలో చెప్పారు. 2009-10వ సంవత్సరం బడ్జెట్‌లో మీ ప్రభుత్వం ఒక్క పైసా కూడా పెట్టకుండా, మొత్తం హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌లో పెడతామని అంటున్నారు.

'మైటాస్' విషయానికి వస్తే, మీరు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దీన్ని టేకప్ చేశారు. మీరు టేకప్ చేసినప్పుడే చాలా మంది ఎక్స్‌పర్ట్స్ వారి ఒపీనియన్ చెప్పారు. ఈ మెట్రో ప్రాజెక్టుని చూసినప్పుడు, ఇప్పుడేదో పర్ఫార్మెన్స్ గ్యారెంటీ క్రింద డబ్బులు కట్టలేదు, కాబట్టి, ఆ సెక్యూరిటీ క్రింద క్యాన్సిల్ చేశామని చెప్పారు. మైటాస్, సత్యం కుంభకోణం ఎప్పుడైతే బయటకు వచ్చిందో, దేశమంతా మైటాస్‌కి ఇచ్చే పనులన్నిటిని కాన్సిల్ చేశారు. కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లు, ఎన్.డి.ఏ. గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు, ఫీజిబిలిటీ రిపోర్టు స్టడీచేయమని, కేంద్ర ప్రభుత్వం డబ్బులు పెడుతుందని, అహమ్మదాబాద్, బెంగుళూరు, హైదరాబాద్ మూడు ప్రాంతాల్లో మెట్రోరైల్ ప్రాజెక్టులను శాంక్షన్ చేశారు. దాని ప్రకారం బెంగుళూరు, అహమ్మదాబాద్‌లలో 30 నుండి 40శాతం పనులు పూర్తి చేసుకొని అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్నాయి.

ఉ. 9.40

డా. ఎన్. జనార్దన రెడ్డి : ( శ్రీ డి. నాగేందర్ ను ఉద్దేశించి ) మీ ప్రభుత్వ అసమర్థతను, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు చూస్తున్నారా?

(అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ హౌస్‌లో తప్పులు చేస్తే కూడా అడగకూడదు అనేట్లు వుంది ఇక్కడ. I am very clear ఇక్కడ పెద్ద ఫ్రాడ్ జరిగింది. ఇక్కడ ఈ పెద్ద ప్రాజెక్టులో పెద్ద ఫ్రాడ్ జరిగింది. ఇందులో మీరు ఫెయిలయ్యారు. ఫెయిలయిన తర్వాత, దానిమూలంగా హైదరాబాదు ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఈ మెట్రో ప్రాజెక్టులో శ్రీధరన్ గానీ మరొకరు గాని, ఎవరైతే కాంపిటెంట్ అథారిటీగా వున్నారో వారు చెప్పారు. భారత దేశంలో మెట్రో స్టార్ట్ చేసిన వ్యక్తి ఆయన. ఆయన చాలా స్పష్టంగా ఈ విధంగా చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఈ మెట్రో సక్సెస్ కాలేదు, మెట్రో సక్సెస్ కావాలంటే గవర్నమెంట్ సబ్సిడీలు యివ్వాలి అని ఆయన చెప్పారు. బిఓటి కింద ఎక్కడా ప్రాజెక్టు సక్సెస్ కాలేదనీ, కాబట్టి దీనికి గవర్నమెంటు సబ్సిడీలు యివ్వాలని, ఉదాహరణగా ఢిల్లీ మెట్రో గాని, కలకత్తా మెట్రో గాని లేదా బెంగుళూరు మెట్రో గాని అని వారు చాలా స్పష్టంగా చెప్పారు. మంత్రి గారు, ఫైనాన్సు మినిష్టరు గారు యిక్కడ వున్నారు. ఆ రోజు వీళ్లు కావాలని ఆయనేదో చేశారని అన్నారు. ఆయన in the interest of the project చెప్పారు. ఆయన మన రాష్ట్రంలోనే వున్నారు. మీరు వారికి లీగల్ నోటీసు కూడా యిచ్చారు. ఆయన రాజీనామా చేసి యిది చేసే.....

అధ్యక్షా, మీరు ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. ఇప్పుడు, ఈ ప్రాజెక్టు 5 సంవత్సరాలు వెనక్కు పోయింది. అందుచేత, ఈ రోజు ప్రజలు ఇన్‌కన్వీనియన్సు ఫేస్ చేస్తున్నారు. హైదరాబాదులో ఈ రోజు ప్రజలు రోడ్డు మీదకు వస్తే భయంకరమైన పరిస్థితులున్నాయి. ప్రజలు ఎప్పుడు ఇంటికి తిరిగి పోతామన్న ఆలోచన లేకుండా గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో నిలబడి పోవలసి వస్తోంది. హెవీ ట్రాఫిక్ జామ్‌ల వల్ల ఎక్కడికక్కడ నిలిచి పోతున్నారు. ఇది వాస్తవం . ఆ రోజు మీరు సక్రమంగా చేసి వుంటే బెంగుళూరు కంటే ముందుగా ఈ ప్రాజెక్టు మనకు వచ్చేది.

మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. బెంగుళూరు ఎయిర్‌పోర్టు మొదలు పెట్టింది మన కంటే ముందుగా అధ్యక్షా. బెంగుళూరు తర్వాత మొదలు పెట్టిన హైదరాబాదు ఎయిర్ పోర్టు అన్ని క్లియరెన్సులూ తెప్పించి, ఆ రోజు మనం తీసుకున్న డెసిషన్సు మూలంగా బెంగుళూరులో కంటే ముందుగానే మన హైదరాబాదు ఎయిర్‌పోర్టు రావడం జరిగింది. కాబట్టి నేను చెప్పేదేమంటే, ఈ మెట్రో ప్రాజెక్టుపై మీరు తీసుకున్న నిర్ణయం వల్ల ఈ రోజు ఈ సమస్య వచ్చింది.

శ్రీధరన్ గారు చాలా కాంపిటేటివ్ అథారిటీ అయితే , రోశయ్య గారు వారిపై పరువు నష్టం దావా వేస్తామని అన్నారు. అధ్యక్షా, ఈ విధంగా జరిగిందని మేం తెలియజేస్తున్నాము. మేం చాలా స్పష్టంగా చెబుతున్నాము. గవర్నమెంట్ ఫెయిల్ అయింది. అందులో ఎక్కడా ఎటువంటి అనుమానం లేదు. మీరు చేసిన అనామత్, అవకతవకల వల్ల ఈ ప్రాజెక్టు ఫెయిల్ అయ్యింది. దీని వల్ల ప్రజలు సఫరయ్యే పరిస్థితిలోకి వచ్చారు.

ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు కూడా కనెక్టివిటీ లేదు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు కనెక్టివిటీ వుండాలి. రెండవది ఇప్పటికైనా సరే మీరు ట్రాన్స్‌పరెంట్‌గా టెండర్సు పిలుస్తున్నారా లేదా? మళ్లీ లాలూచీ పడుతున్నారా? ఏం చేస్తున్నారు? అవసరమైతే ఒక ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలవమనండి. ఇంత వరకూ జరిగింది. ఇది ఒక పెద్ద ఫ్రాడ్‌గా తయారైంది. ప్రజలు సఫరయ్యే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో మెట్రో ఫెయిలయింది అంటే గవర్నమెంటు యొక్క నిర్లక్ష్యం వల్ల మాత్రమే ఫెయిలయింది. ఇప్పటికైనా సరే వేరే రాష్ట్రాలలో జరిగే విధంగా ప్రాజెక్టు జరగాలంటే , వాళ్లకు కొన్ని అనుభవాలున్నాయి, అవన్నీ తెప్పించుకోండి, మీరు యిదివరలో ఆ శ్రీధరన్ గారిని తీసి వేసి ఒక తప్పు చేశారు. ఇప్పుడు అలాకాకుండా మళ్లీ మీరు ఆ శ్రీధరన్ గారిని కన్సల్టెంట్‌గా పెట్టండి. ఆ విధంగా చేస్తే ప్రాజెక్టు తొందరగా పూర్తి అవుతుందని, ప్రాజెక్టు పూర్తి కావడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, through you I would like to make few suggestions to the Government. First and foremost, we need to bring lot of awareness in the public about the Metro train so that they use this mode of transport. The most important thing is that the State Government needs to talk to the Central Government and see that sales tax exemption is given because Sir more than 2000 crores would be spending on sales tax which would be paying to Central Government. If the Central Government agrees because this Central

Government has given such an exemption to some extent to the Karnataka, Bangalore and also to Delhi 100% exemption was given to Delhi. In this regard I request the Government to speak to the Central Government and get some exemption. The 2nd suggestion which I would like to make in this regard is that this is a very big project and this project when I had asked the Hon'ble Minister about the total extent of land and the built up permission. Sir, I have all the details of break up. If we have to calculate the total break up ....Hon'ble Minister has mentioned that the total built up area would be 19.5 million square feet. If we just calculate per month rent @ Rs. 50 the total amount per month would come to Rs. 95.25 crores, per annum it would be Rs.1143 crores and for 35 year it would be Rs.40000 crores only on built up area permission it that is rented Rs.40,000 crores would be required.

MR.SPEAKER : O.K. Minister garu...........

SRI AKBARUDDIN OWAISI : Sir, let me finish. I am giving very good information to the Government. When they are finalizing the tender these points would be taken into consideration. Sir not only on rent sir the expected passenger ticket and average person travels 10 kms per day for 4 years Rs.17 lakhs will go according to the agreement and only on ticket Rs.35,704 crores would be generated. On parking if Rs. 10/- is collected on four wheeler and Rs. 4 for two wheeler per hour at66 stations for 30 years again it would be Rs. 172.80 cores. If we have to see the total, the total project cost is Rs. 12,132 crores. If loan is taken on 5% interest also Rs. 606.6o crores per annum would be the interest for 3 years the interest would be Rs.1820 crores. The total project cost goes to Rs.13,000

MR., SPEAKER : Mr. Owasi we will request the Minister to take all these facts into consideration while.....

SRI AKBARUDDIN OWAISI : Sir, i am just finishing. What I want to tell is the total project cost would be not more than 14000 cores. But the amount and the total cost generated in 30 years would be Rs.1,20,000 crores and 30000 crores would be coming to the State Government anybody who implement this Project would have a profit of almost Rs.1,00,000 crores. Sir, the Government should take all these aspects into consideration. Just imagine what a big project it is. The Government should look into all these figures and see what is happening. Thirdly, the Hon'ble Minister in his reply said that in 2nd phase we will be taking up connecting the Shamshabad Airport and we would be including some few parts of Old city. I don't believe in 1st, 2nd and 3rd phase. Because 3rd phase of Krishna water has been shelled. We have forgotten. Again the same thing would happen. Whenever it comes for right of Old City 2nd phase, 3rd phase..... why 2nd phase, 3rd phase sir. Why don't you give connectivity from Tolichowki to Shamshabad, Hitec city to Shamshabad from Aramgarh to Shamshabad, from Santhoshnagar to Shamshabad, from Malakpet to Shamshabad. No railway stations have the connectivity.

and we would give our proposals

MR. SPEAKER : Akbar this is Question Hour. We are still in the 2nd question itself.

SRI AKBARUDDIN OWAISI : 100 feet width road is required. There are many roads. For BRTS only Rs. 10 crores is needed. Sir BRTS is a must for Hyderabad city because of traffic congestion. I request the Hon'ble Minister to please call for a meeting
for Aram garh till Santhosh Nagar, IS Sadan,
Amberpet road and Moosi river.

MR.SPEAKER . I think it is enough. Now Minister garu.....

ఉ.9.50

**Lastly, I want to make it clear that no religious structures should be disturbed in this project, whether it is Mosque, Temple, Church or Gurudware.**

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. మొత్తంమీద ఈ ప్రాజెక్టును 12132 కోట్ల రూపాయలతో చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. టెండర్ బిడ్డింగ్ ప్రాసెస్ పూర్తి అయిన తరువాత ప్రాసెస్‌లో ఉన్న అయిదు కంపెనీలలో ఒక కంపెనీ ఫైనాన్షియల్ బిడ్ సబ్మిట్ చేయలేదు. ఫైనాన్షియల్ బిడ్స్ సబ్మిట్ చేసిన నాలుగు కంపెనీలలో నవభారత్-మేటాస్-ఐటల్‌థాయ్- ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ భాగస్వామ్య సంస్థకు ఈ ప్రాజెక్టును ఇవ్వడానికి ఏర్పాటు చేయడమైనది. ఇందులో నవభారత్-మేటాస్ సంస్థ 30,311 కోట్ల రూపాయలను ముప్పై అయిదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వానికి చెల్లిస్తామని టెండర్ డాక్యుమెంట్ సబ్మిట్ చేసింది. ప్రాసెస్‌లో ఉన్న నాలుగు సంస్థలను పరిశీలించిన తరువాత ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ఈ సంస్థకు మెట్రో రైలు ఏర్పాటును అప్పగించడం జరిగింది. గౌరవసభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీగారు ఇంకా ఎక్కువ కాలిక్యులేట్ చేసి ప్రతి ఐటెంను పరిగణనలోకి తీసుకున్నట్లయితే ప్రభుత్వానికి దాదాపు లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని చెబుతున్నారు. ముప్పై వేల కోట్ల రూపాయలను ముప్పై అయిదు సంవత్సరాలలో మేం ఇస్తేనే మీ అవినీతి, చేతగానితనం వల్ల ఈ ప్రాజెక్టు రాలేదని గౌరవ ప్రతిపక్ష నాయకులు అన్నారు. మేం లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలు ఆశిస్తే ఇంకా ఏమి అవినీతి అంటారో, ప్రభుత్వాన్ని ఏమంటారో తెలియదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు మెట్రో రైలు ప్రాజెక్టు గురించి మాట్లాడడానికి లేస్తే వారేమైనా మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని నేను అనుకున్నాను. అసలు అటువంటివి ఏమీ చెప్పకుండా మీ చేతగానితనంవల్ల ఈ ప్రాజెక్ట్ పోయిందని అంటే ఎలా? మేటాస్ సంస్థతో చేసుకొన్న ఒప్పందం గడువు 17.3.2009తో ముగిసింది. ఆ సమయంలో ఎన్నికల కోడ్ రావడం, తరువాత ఎన్నికల నోటిఫికేషన్ రావడం జరిగింది. ప్రభుత్వం దానిని సమీక్షించడానికి అవకాశం లేకుండా పోయింది. తిరిగి కొత్త ప్రభుత్వం మే చివరి వారంలో ఏర్పాటైన వెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారు సమీక్షించడం జరిగింది. ప్రభుత్వం నియమించిన డైరక్టర్ అయిన సత్యం కంప్యూటర్స్ ఛైర్మన్ రామలింగరాజుగారు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ముందుగా నిర్ణయించుకొన్న ప్రకారం మేటాస్ సంస్థ ప్రభుత్వానికి 240 కోట్ల రూపాయల ఫెర్మార్మెన్స్ సెక్యూరిటీ ఇవ్వాలి. ఆ సెక్యూరిటీ మొత్తాన్ని వెంటనే ఇస్తామని మేటాస్ ఛైర్మన్ హామీ ఇచ్చారు. జూన్ 30వ తేదీలోగా ఇవ్వలేదు కాబట్టి జూలై మొదటివారంలో ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించిన అనంతరం ముఖ్యమంత్రిగారి ఆదేశాలమేరకు 7.7.2009వ తేదీన ఒప్పందాన్ని రద్దుచేయడం జరిగింది. అయితే రద్దుచేసిన తరువాత వెంటనే తిరిగి ఆర్ఎఫ్‌క్యూకు బిడ్డింగ్ ప్రాసెస్ ప్రారంభించాం. ఈ ఆర్ఎఫ్‌క్యూ బిడ్ ప్రాసెస్‌లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. గౌరవసభ్యులు మాట్లాడుతూ మళ్లీ మీరేమి చేస్తున్నారని అడుగుతున్నారు. మేం అందుకు సంబంధించిన టెండర్ డాక్యుమెంట్‌ను ఆన్‌లైన్‌లో ఉంచాం. గౌరవ ప్రతిపక్ష నాయకులకు టెక్నాలజీ విలువ బాగా తెలిసిన వ్యక్తి కాబట్టి ఆయన ఆన్‌లైన్‌లో ఆ డాక్యుమెంట్‌ను చూసి ఏమైనా తప్పులుంటే చెప్పమనండి. దానిలో ఏమైనా తప్పులుంటే, లొసుగులుంటే ప్రతిపక్ష నాయకులు ఇచ్చే సూచనలను దృష్టిలో పెట్టుకుని ఆర్ఎఫ్‌క్యూను మరింత మెరుగుపరచి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా హైదరాబాదు నగర ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

( శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీనుంచి అంతరాయం)

అధ్యక్షా, ఆర్ఎఫ్‌క్యూ డాక్యుమెంట్ , టెండర్ ప్రాసెస్ అంతా డిసెంబర్ 2009లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలిచ్చి టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టి టెండర్ షెడ్యూళ్లను కూడా ప్రకటించడం జరిగింది. టెండర్ ప్రాసెస్ డిసెంబర్ 2009నాటికి టెండర్ పూర్తి అవుతుంది కాబట్టి ఫైనల్ ఫైనాన్షియల్ బిడ్స్ పూర్తి అయిన వెంటనే వర్క్ ఆర్డర్ ఇస్తాం. ఆ తరువాత ఆ కంపెనీవారు పనులు ప్రారంభించడం జరుగుతుంది.

హైదరాబాదు నగరంలో రోడ్లపై మతపరమైన కట్టడాల గురించి గౌరవసభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఇటీవలే సుప్రీంకోర్టు ఒక ఆర్డర్ ఇచ్చింది. ఎక్కడైనా రోడ్లమీద గానీ, రహదారులమీద గాని ప్రయాణీకులు, వాహనాలు సంచరించే ముఖ్యమైన ప్రదేశాల్లో మతపరమైన కట్టడాలున్నప్పటికీ ప్రజల సెంటిమెంట్‌ను గాయపరచకుండా వాటిని తొలగించడానికి వీలైతే తొలగించమని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగింది. అంతమాత్రంచేత వెంటనే సుప్రీంకోర్టు ఆదేశాలను అమలుచేయాలని చూడడంలేదు. హైదరాబాదు నగరంలోని రోడ్లమీద దేవాలయాలున్నాయి, చర్చిలున్నాయి, మసీదులున్నాయి. ఇవాళ రోడ్లు వెడల్పు చేయాలంటే వాటిని టచ్ చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. అధ్యక్షా, తమకు తెలుసు. జూబ్లీ హిల్స్‌కు వెళ్లే మార్గంలో బంజారా హిల్స్ రోడ్డు నంబరు 2లో రోడ్డుమీద మసీదులున్నాయి. బషీర్‌బాగ్ చౌరస్తాలో హిందూ దేవాలయం ఉంది. ఇంకొక చోట చర్చి ఉంది. ఇవన్నీ తొలగించాలని అనుకొన్నప్పుడు ప్రజల సెంటిమెంట్‌ను ప్రభుత్వం గుర్తిస్తున్నది. ప్రజల సెంటిమెంటుకు అనుగుణంగా తొలగింపులు చేయాలని ప్రభుత్వ ఉద్దేశంగా ఉంది. ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రజల సెంటిమెంటును గాయపరిచే విధంగా మేం ప్రయత్నించం . మతపరమైన కట్టడాలకు ప్రత్యామ్నాయాలు వెతకడంకోసం స్థానిక పెద్దలు, మతస్తులతో మాట్లాడిన తరువాతనే ఏ కార్యక్రమమైనా చేపట్టడం జరుగుతుంది.

(శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీనుంచి అంతరాయం)

MR.SPEAKER : You give the proposal. ఇపుడు మనం రెండవ ప్రశ్నలోనే ఉన్నాం. ఇప్పటికే చాలా సమయం అయింది. I think we have enough discussion. Please give suggestions. ఒక ప్రశ్నకే మనం గంట సమయం తీసుకుంటే ఎలా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ప్రతి రోజూ మీరు మీ ఇంటినుంచి శాసనసభకు రావాలంటే ఎంత సమయం పడుతుందో, ఎంత ట్రాఫిక్ జాం అవుతుందో మీరు చూస్తున్నారు.

MR.SPEAKER : We have enough discussion on that. It is already 10' o clock we are in the second question.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు ఇంటికి వెళ్లాలన్నా, అసెంబ్లీకి రావాలన్నా, సిటీలో తిరగాలన్నా నగరంలో భయంకరమైన ట్రాఫిక్ సమస్య ఉంది. మీరు సరైన పంథాను ఎంచుకోకపోవడంవల్ల నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు ఆలస్యమైంది. ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నేను అంటే మంత్రిగారు నాగురించి ఈరోజు మాట్లాడుతున్నారు. మెట్రో రైలు ప్రాజెక్టులో మేటాస్‌వారు ముప్పై వేల కోట్ల రూపాయలు ఇస్తామని చెబుతున్నారు. కానీ ఇన్‌డైరక్ట్‌గా ఎంత భూమి కావాలో అంత భూమి ఇవ్వడం మొదలుపెట్టారు. దానిమీదనే టెండర్ స్ఫూర్తి పూర్తిగా పోయింది. మీరు పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ పాటించి ఉంటే బెంగుళూరు మాదిరిగా హైదరాబాదలో కూడా అమలయ్యేది. మీరు లాలూచీ పడ్డారని, స్కాండల్ అయిందని నేను చెప్పడంలేదు. ఢిల్లీ మెట్రోకు చెందిన శ్రీ శ్రీధరన్‌గారు హైదరాబాదు మెట్రో రైలు గురించి చాలా స్పష్టంగా విమర్శించారు.

(అంతరాయం)

శ్రీధరన్‌గారు ఎవరంటే ఈ దేశంలో మెట్రో రైలు పథకంలో సమర్థవంతుడైన అధికారి.

(అంతరాయం)

ఆయన 269 కిలోమీటర్ల.......

(అంతరాయం)

గట్టిగా అరచినంత మాత్రాన సరిపోదు. ఈ విషయమై ప్రజలందరూ మాట్లాడుతున్నాను. ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద మీరు 269 కోట్ల రూపాయలు ఇచ్చినపుడు శ్రీధరన్‌గారు ఒక మాట చెప్పారు. 11.9.2008 నాడు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునికి శ్రీధరన్‌గారు ఒక లేఖ రాస్తూ ఈ ప్రాజెక్టు చాలా పెద్ద రాజకీయ కుంభకోణమని చాలా స్పష్టంగా చెప్పారు.

**ఉ.10.00**

అధ్యక్షా, ఆ రోజే మీరు సమీక్ష చేసి వుంటే ఇంత డిలే జరిగేది కాదు. ఆ రోజున సమీక్ష చేసి ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకొని వుండాల్సింది. కాని తీసుకోలేదు. చివరికి శ్రీధరన్ రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన తరువాత ఆ రోజు ఫైనాన్స్ మినిస్టర్ గారు పరువునష్టం దావా వేస్తామన్నారు. ఆయన పరువు పోలేదు కాని మీ పరువు పోయింది.

(శ్రీ డి.నాగేందర్ చే అంతరాయం )

ఆ రోజున మైటాస్‌పై జరిగిన చర్చలో చాలా రాష్ట్రాలు ఆ ప్రాజెక్టులన్నీ క్యాన్సిల్ చేశారు. కాబట్టి మీరు కూడా క్యాన్సిల్ చేయమని మేము అసెంబ్లీలో డిమాండ్ చేశాము. కాని ఆ రోజు మీరు క్యాన్సిల్ చేయలేదు. కాలయాపన చేశారు. ★★ ©పడ్డారు.

MR.SPEAKER: This is not going into the record.

బెంగళూరు, అహ్మదాబాద్‌ల్లో ఏ విధంగా చేశారో ఆ విధంగా మనమూ చేయాల్సిన అవసరముందన్న సజెషన్‌తో ఆ రోజున ఆల్‌పార్టీ మీటింగు పెట్టమని మేం డిమాండు చేశాము.ఈ ప్రాజెక్టును క్యాన్సిల్ చేయమని చెప్పాము. కాని మీ అనాలోచిత నిర్ణయాలతో కాలయాపన చేశారు.

మిస్టర్ స్పీకర్ః దటీజ్ ఇనఫ్ కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసి గారు సేల్స్‌ట్యాక్స్ ఎగ్జెంప్షన్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరమని చెప్పటం జరిగింది.

(తెలుగుదేశం పక్ష సభ్యులచే అంతరాయం )

**MR.SPEAKER: We cannot go on and on…. I have given enough time. We have discussed nearly an hour. You have to come in a different form. I have appealed 10 times to conclude.**

© Expunged as ordered by the Chair.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుదీన్ ఒవైసీ గారు చెప్పినట్లు సేల్స్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ విషయంలో ఆర్థిక శాఖా మంత్రి గారితోనూ, ఆర్థిక శాఖ వారితోనూ మాట్లాడిన తరువాత దానిపై ఏ చర్య తీసుకోవాలన్నది తీసుకోవటం జరుగుతుంది. తరువాత ఓల్డ్ సిటీ ప్రాంతాన్ని కూడా ఈ ప్రాజెక్టు క్రిందకు తీసుకురావాలని కోరారు. తప్పకుండా ఓల్డ్‌సిటీలో ఇప్పుడున్న దాని కంటే ఎక్కువ కిలోమీటర్ల ప్రాంతం కంటే ఎక్కువనే ఈ ప్రాజెక్టు క్రిందకు తీసుకురావటానికి ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుంది.

(అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు )

అలాగే గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ బెంగళూరులో ఈ ప్రాజెక్టు మొదలైంది కాని హైదరాబాదులో ఎందుకు మొదలు కాలేదని అడిగారు. బెంగళూరులో రాష్ట్ర ప్రభుత్వమే ఈ ప్రాజెక్టును తీసుకొని చేయటం జరిగింది. ఇటీజ్ ఎ గవర్నమెంట్ మోడల్. మన హైదరాబాదు నగరంలో దానిని పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్‌తోచేస్తున్నాము. మనం కూడా ప్రభుత్వ పరంగా ఎందుకు చేయకూడదని వారన్నారు. దీనిని నిర్వహించటంలో వారికి మనకు చాలా వ్యత్యాసముంటుంది. మనమే ఎందుకు చేయకూడదంటే కర్నాటక రాష్ట్రం యొక్క ప్రయారిటీస్ వేరు. మన రాష్ట్రం యొక్క ప్రయారిటీస్ వేరు. ఇవ్వాళ మన రాష్ట్రంలో ప్రధానంగా మనకున్న ఇరిగేషన్‌ప్రాజెక్టులు కాని, పవర్ ప్రాజెక్టులు కాని, అట్లాగే మనకున్న ఆర్థిక వనరులు కాని వాటిని దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాజెక్టులతో పాటు అదర్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్‌ను ఇవాళ నగరాలలో పట్టణాలలో నిర్మించటానికి, అభివృద్ధి చేయటానికి సిద్ధంగా ఉన్నాము. వాళ్లకు కేంద్రప్రభుత్వం వయబిలిటి గ్యాప్ ఫండింగ్ సిస్టంలో సహాయ మందిస్తున్నది కాబట్టి మనమెందుకు ఆ పద్ధతిలో చేయకూడదన్నారు. ఇవ్వాళ మనకున్న బడ్జెట్ పరిమితుల వల్ల కాని, ఆర్థిక వనరుల వల్ల కాని కొన్ని ప్రభుత్వమే చేస్తుంది. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేస్తుంది. కొన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో చేస్తుంది. కాబట్టి అభివృద్ధికి సంబంధించిన ప్రతి పనీ ప్రభుత్వం చేయటానికి కట్టుబడి ఉంది. కాబట్టి ప్రజలందరికీ సరియైన ట్రాన్స్‌పోర్ట్ విధానాన్ని అందించటంలోమా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా తమ పార్టీ ప్రొటెస్ట్ తెలుపుతుందని, అందుకు అవకాశమివ్వాలని శ్రీ నాగం జనార్థన రెడ్డి గౌ.సభాపతిని అభ్యర్థించారు. )

**MR.SPEAKER: We have a very elaborate discussion. Very short protest please.**

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా ........... ఈ ప్రాజెక్టు విషయంలో ......

(ఇంతలో మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడేందుకు ఉద్యుక్తులయ్యారు ......)

**MR.SPEAKER: Government should be given an opportunity to speak.**

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నాకేమీ అభ్యంతరం లేదు అధ్యక్షా, మంత్రి గారికి మాట్లాడటానికి అవకాశమివ్వండి. ఆయన మాట్లాడిన తరువాత నేను మాట్లాడతాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, నేను ఒక విషయం మీ ద్వారా గౌరవసభ్యులందరికీ మనవి చేయాల్సిన అవసరముంది. వారడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పటం జరిగింది. ప్రభుత్వం దగ్గరున్న సమాచారమంతా చెప్పటం జరిగింది. ఇంకా రెలిజియస్ స్ట్రక్చర్స్‌కు సంబంధించి, ఇంకా ఎంత భూమి ఇవ్వాలనుకుంటున్న దానికి సంబంధించి డీటెయిల్డ్‌గా ఆ పర్టిక్యులర్స్ కూడా పంపించటానికి సిద్ధంగా వున్నాము. కాని మీరు మాకు మైకు ఇచ్చినప్పుడు మేమేదైనా పొరపాటుగా మాట్లాడినా కూడా రికార్డు అవుతుంది. దానిని మీరు రికార్డుల నుంచి తొలగించటమో లేకపోతే అలా మాట్లాడకూడదనో మీరు చెప్పటం జరుగుతుంది. కాని ఇంతకు ముందు ముద్దు కృష్ణమ నాయుడుగారు మైకు లేకుండా మాట్లాడుతున్నారు. కాని మైకు లేనంత మాత్రాన, రికార్డులలోకి పోనంత మాత్రాన ఎలాంటి పదాలైనా వాడొచ్చు అనే పద్ధతిలో వారు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. కాని మాకు కొంత సభ్యత, సంస్కారం ఉన్నాయి. సభా నిబంధనలకు అనుగుణంగా మాట్లాడటం తప్ప వారి లాగా నోరు పారేసుకోవటం చేస్తుంటే చూస్తూ ఉరుకోవటానికి ప్రభుత్వ పక్షం కాని, పాలకపక్షం కాని సిద్ధంగా లేవని మీ ద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు తన పేరును ప్రస్తావించినందున తమకు మాట్లాడటానికి అవకాశమివ్వాలని అభ్యర్థించసాగారు.)

MR.SPEAKER: Nothing will go on record. Please take your seat.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత గలిగిన విషయం. హైదరాబాదులో ప్రజలందరూ గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు. అనేక విధాలుగా బాధపడుతున్నారు. అందుకే మాస్ ట్రాన్స్‌పోర్ట్ విషయంలో కొన్ని ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు పోయే సుందర్భంలో ఎమ్ఎమ్‌టిఎస్, బిఆర్‌టిఎస్ అనేవాటిని నిర్లక్ష్యం చేశారు. అంతేకాకుండా మెట్రో ప్రాజెక్టును మీరు చేతులారా కానీయకుండా చేశారు తప్ప మీరు ఆ రోజు మేం చెప్పినట్లు చేయమన్నా వినలేదు. ఆఖరుకు శ్రీధరన్ కూడా చాలా స్పష్టంగా చెప్పారు. అన్ని రాజకీయ పక్షాలు కూడా బయట దానిని కండెమ్ చేస్తూ మీరు చేసింది తప్పని స్టేట్‌మెంటు కూడా ఇచ్చారు. టెండర్ నిబంధనలలో ఒక రూల్ ఉంది ............

మిస్టర్ స్పీకర్ః మీరు ప్రొటెస్ట్ తెలపండి .....

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః నేను ప్రొటెస్టే తెలుపుతున్నానండి ......
టెండర్ కండిషన్స్‌కు వ్యతిరేకంగా మీరు 269 ఎకరాల భూమి ఇచ్చారు. ఆ 269 ఎకరాలే కాకుండా ఇప్పటికిప్పుడు మీరు ఇంకా ఇవ్వడానికి ఒప్పుకుంటున్నారు. బీవోటీ క్రింద టైమ్ ఎక్స్‌టెండ్ చేస్తున్నారు.

(శ్రీ దానం నాగేందర్‌చే అంతరాయం )

ఇదితప్పని మేం పదేపదే చెప్పాము. మేం చెప్పిన తరువాత ఈ దేశంలోనే మెట్రో రైల్ కాంపిటెంట్ అథారిటీ అయిన శ్రీధరన్ కూడా చెప్పారు. ఆయన చెప్పినట్లు ఇందులో పెద్ద రాజకీయం, అవినీతి ఉంది. దానిపైన శ్రద్ధ తీసుకోకుండా మీరు చేయడం కరెక్ట్ కాదు. వీరే ఆ రోజే కాకుండా ప్రణాళికా సంఘం చెప్పిన తరువాతైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచివుంటే ఇది జరిగేది కాదు. సత్యం కంపెనీ ఫ్రాడ్ జరిగినప్పుడు మైటాస్‌కంపెనీకి సంబంధించి అన్ని రాష్ట్రాల వారు ప్రాజెక్టుల్ని క్యాన్సిల్ చేశారు. ఇదే హౌస్‌లో మేము ఇంతకుముందే డిమాండ్ చేసినప్పుడైనా కళ్లు తెరిచివుంటే బాగుండేది. టెండర్స్ క్యాన్సిల్ చేయమని ఫ్రెష్

టెండర్స్ పిలవమని మేంచెప్పినా అప్పుడు వినలేదు. మీరు కావాలనే బీవోటీకి వెళ్లారు. లాలూచీ పడి టెండర్ కండిషన్స్ మార్చారు.

ఉ 10.10

ఎప్పుడు టెండర్స్ పిలిచినా కండిషన్స్ మార్చడానికి వీలులేదు. మరి మీరెందుకు మార్చారో చెప్పాలి. ఈ ప్రాజెక్టును దొడ్డిదారిన మీకు కావలసిన వారికి ఇవ్వాలనుకున్నారు. కానీ అది మిస్‌ఫైర్ అయింది. అయినా కూడా మీరు ఏమాత్రం పట్టించుకోలేదు. ముఖ్యమంత్రిగారిని పదేపదే ఎన్నో సందర్భాలలో డిమాండ్ చేశాం . అయినా వినకుండా, ఈరోజు ఈ ప్రాజెక్టు రాకపోవడానికి ప్రధానమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఖరే తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా సరే ట్రాన్స్‌పరెంటుగా జరగాలంటే ఆల్ పార్టీ మీటింగు పెట్టాలి. గైడ్‌లైన్స్ త్వరగా తయారుచేయాలి. ఒక పద్ధతి ప్రకారం చేయాలి. దానికి కూడా మీరు సుముఖంగా లేరు కాబట్టి , ఈ ప్రాజెక్టును అన్ని విధాలుగా రానీయకుండా చేసింది ఈ ప్రభుత్వమే గనుక, ప్రజలకు inconvenience కలగడానికి మీరే కారణం కాబట్టి, దీనికి నిరసనగా మేము తెలుగుదేశం పార్టీ తరపున సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

( తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, బెంగుళూరు, అహ్మదాబాదు నగరాలలో అక్కడ ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలే కొంతమేరకు నిధులు కేటాయించి, మిగతా నిధులను ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ నుంచి తీసుకుని అక్కడ మెట్రోరైలు నిర్మాణం చేపట్టడం జరిగింది. కాన్ని ఇక్కడి ప్రభుత్వం హైదరాబాదు ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను పట్టించుకోకుండా, వారి మీద సవతి తల్లి ప్రేమతో హైదరాబాదు నగర ప్రజలను ట్రాఫిక్ ఇబ్బందులకు వదలేసింది. బెంగుళూరు, అహ్మదాబాదు నగరాలలో 40 శాతం మెట్రోరైలు నిర్మాణం పూర్తి అయింది. కాని ఈ ప్రభుత్వం హైదరాబాదు మెట్రో రైలు ప్రాజెక్టు గురించి పట్టించుకోవడం లేదు. మంత్రిగారు ఇంతకు ముందు చెప్పారు, మాకు హైదరాబాదు ప్రయారిటీలో లేదు, మా ప్రయారిటీలు వేరని అన్నారు. రాష్ట్ర జనాభాలో పది శాతం జనాభా హైదరాబాదు నగరంలో నివశిస్తున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. హైదరాబాదు నగర ప్రజల మీద ప్రభుత్వం చూపిస్తున్న సవతితల్లి ప్రేమకు భారతీయ జనతా పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(బిజెపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

ShriAkbaruddin Owaisi: Mr. Speaker, Sir, On behalf of my party, I would like to lodge my strong protest regarding the failure of the Government in implementation of the Metro Rail Project on the same lines what Gujarat and Bangalore have taken up and also for the delay in implementation of the project. Not only the Metro Rail Project, but also the BRTS, this project also could have been taken up. This is also not taken up. M.M.T.S. Rs.600 Cr. additionally for needed and that is also not taken up. Junction improvement in Hyderabad is also not taken up. Providing signals is also not taken up. Road widening work is not taken up. For M.M.T.S. Rs.600 Cr. additionally is needed and that is also no taken up. Junction improvement in Hyderabad is also not taken up. Providing signals is also not taken up. Road widening work is not taken up. In spite of our repeated requests, proper share has not been given to the Old City of

Hyderabad. I request the Government to please redesign it and include the parts of the Old City. Sir, I also request that the Metro Train be introduced as early as possible. As the Government has utterly failed to introduce the Metro Train in the twin cities of Hyderabad and Secunderabad, and has also not solved the traffic problem, I, on behalf of our M.I.M. Party hereby lodge a strong protest.

( Protest registered.)

శ్రీ జి. మల్లేష్ః అధ్యక్షా, మన రాష్ట్ర రాజధాని నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టును టేకప్ చేయడంలో ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తోందనే విషయం మాకు అర్థం అవుతోంది. ఈ నిర్లక్ష్యం సరైనది కాదు. దీనిగురించి మేము ప్రశ్న రూపంలో ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచితే ప్రాజెక్టును టేకప్ చేసి పూర్తి చేయడానికి ఒక నిర్ధిష్ట కాల పరిమితిని నిర్ణయిస్తారని భావించాం . దానికి ప్రభుత్వం సిద్ధంగా లేనందుకు ప్రొటెస్ట్ చేస్తూ మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ ఈటెల రాజేందర్ ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ మా ప్రయారిటీ జలయజ్ఞమని చెప్పారు, మాకేమీ అభ్యంతరం లేదు. ఈరోజు రాష్ట్ర జనాభాలో 1/8 వంతు మంది ప్రజలు హైదరాబాదు నగరంలో జీవిస్తున్నారు. ముఖ్యమంత్రిగారికి గానీ, ప్రతిపక్ష నాయకులకు గానీ హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య తెలిసివుండకపోవచ్చు . కానీ ఇక్కడున్న గౌరవ సభ్యులందరికీ తెలుసు . ఒక్కొక్కసారి గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కొని ఎంత ఇబ్బంది పడుతున్నామో మనకందరికీ తెలుసు . ఈరోజు డబ్బులే క్రైటేరియా అనుకుంటే రోజుకు కొన్ని లక్షల లీటర్ల డీజిలు/పెట్రోలు హైదరాబాదులో తగలబడిపోతోంది ఈ ట్రాఫిక్ జామ్‌ల మూలంగా . కోట్ల విలువ చేసే ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు లక్షలాది మంది ప్రజలు ఈ ట్రాఫిక్ భూతంలో చిక్కుకుని. రోజుకు 8 నుంచి 16 గంటల పాటు పని చేసి ఇళ్లకు వెళ్లాలనుకుంటున్న నగర వాసులు కొన్ని గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కొని, పొల్యూషన్‌కు గురవుతూ ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారు. బెంగుళూరు, అహ్మదాబాదు నగరాలలో మెట్రో రైలు ప్రాజెక్టును అక్కడి రెండు రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టినపుడు, ఇక్కడ కూడా రాష్ట్ర ప్రభుత్వమే టేకప్ చేసి తక్షణమే దీన్ని పూర్తి చేయనందుకు తెలంగాణా రాష్ట్ర సమితి తరపున నిరసన వ్యక్తం చేస్తున్నాం .

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః అధ్యక్షా, మన రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో ప్రతిరోజూ కొన్ని లక్షల మంది ప్రయాణం చేయవలసిన పరిస్థితి వస్తోంది. గంటలు గంటలు నగరంలో ట్రాఫిక్ జామ్ అవుతున్న విషయం మనకందరికీ తెలుసు . అందరమూ ఇబ్బంది పడుతున్నాం . విద్యార్థులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడడం జరుగుతోంది. హైదరాబాదులో మెట్రో రైలు ప్రాజెక్టును టేకప్ చేసి పూర్తి చేయడానికి మీరు సరైన యజ్ఞం చేయడం లేదు. మీరు దీన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు కాబట్టే పనులు పూర్తి కావడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తయి మళ్లీ రెండో సారి అధికారంలోకి వచ్చినా , ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని చేయనందుకు నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ(యం) పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, బిజెపి శాసనసభ్యులు గానీ లేదా టిఆర్‌యస్ సభ్యులు మాట్లాడుతూ నేను చెప్పిన మాటను వక్రీకరించి వారు వేరే విధంగా చెప్పడం జరిగింది. మెట్రో రైలు ప్రాజెక్టు మా ప్రయారిటీ కాదని నేను చెప్పినట్లుగా వారు ఇంతకు ముందు మాట్లాడుతూ చెప్పారు. కావాలంటే మీరు రికార్డ్సు తీసి చూడండి. మాకున్నటువంటి ఆర్థిక వనరులు, ప్రభుత్వంలో మాకున్నటువంటి అన్ని ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ఉన్న ప్రయారిటీస్‌లో కూడా మెట్రో రైలు ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించామని, మేము ఈ ప్రాజెక్టును తీసుకుంటున్నామని నేను చెబితే , దాన్ని వాళ్లు వక్రీకరించే ప్రయత్నం చేశారు. వాళ్లు అన్న విషయాన్ని ఈ సందర్భంగా నేను వ్యతిరేకిస్తున్నాను.

యంయంటియస్ గురించి గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడారు. ప్రధానంగా ప్రశ్న మెట్రో రైలు ప్రాజెక్టు, బిఆర్‌టియస్ గురించి గౌరవ సభ్యులు అడిగారు. వీటి మీద సమాధానాలు చెప్పాం, ఇంకా సమాధానాలు కావాలంటే వివరాలు రాతపూర్వకంగా అందజేస్తామని కూడా చెప్పాను. ఆయన యంయంటి యస్ గురించి అడిగారు. యంయంటియస్ సెకండ్ ఫేజు మొదలుపెట్టడానికి కేంద్ర రైల్వే శాఖకు గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా లేఖ రాయడం జరిగింది. యంయంటియస్ సెకండ్ ఫేజును ఈ సంవత్సరం తీసుకోవడానికి, అందుకు అయ్యే డబ్బుల్లో రెండు భాగాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించడానికి మేము ఆమోదించి వారికి చెప్పడం జరిగింది. ఒక్క భాగం మాత్రమే కేంద్రప్రభుత్వం భరిస్తుంది. దీనికి కూడా రైల్వేశాఖ అనుమతి కావాలి. ఉన్నటువంటి రూట్లలోనే గాకుండా దీన్ని వేరే రూట్లలో కూడా తీసుకుని, మెట్రో రైలు వచ్చేలోగా యంయంటియస్ ఫేజు-2 ను మేము ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వంతో అన్ని రకాల చర్చలు కొనసాగిస్తున్నాం . తప్పనిసరిగా దాన్ని తీసుకరావడం జరుగుతుంది. గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, దీనికి కేంద్ర ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలి, లేకుంటే మీరింకా డబ్బులు ఖర్చు పెట్టలేదనో, బెంగుళూరు, అహ్మదాబాదులలో చేసినట్లుగా చేయండని అంటున్నారు. నేను ముందే చెప్పాను . బెంగళూరు, అహ్మదాబాదులలో Government mode of transport క్రింద వాళ్లు తీసుకున్నారు . ఇక్కడ మనం Public-Private Partnership mode లో ఈ కార్యక్రమం తీసుకున్నాం కాబట్టి వారికి మనకు చాలా తేడా వుంది. ఈ ప్రాజెక్టును టేకప్ చేయడానికి టెండర్ షెడ్యూల్స్, టెండర్ కండిషన్స్ అన్నీ కూడా పద్ధతి ప్రకారమే చేయడం జరిగింది. సత్యం కంపెనీ మీద అలిగేషన్స్ వచ్చినపుడు, కాంప్లిమెంట్స్ వచ్చినపుడే మేము డిమాండ్ చేశాం, మీరు అప్పుడే ఎందుకు ఈ ప్రాజెక్టును రద్దు చేయలేదని వాళ్లు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఒక విషయం తమరి ద్వారా చెప్పవలసిన అవసరం వుంది. అసలు ఈ మెట్రో రైలు ప్రాజెక్టు హైదరాబాదు నగరానికి రావాలనే ఆలోచన వారికి వుందా అని అడుగుతున్నాను. ఒకసారి టెండర్లు పిలిచి, ఒక ఏజన్సీని ఫిక్స్‌చేసి, ఆ ఏజన్సీకి మనం ఒక time bound programme ఇచ్చి, అగ్రిమెంట్ పీరియడ్ మార్చి 17, 2009 వరకు ఇచ్చి, మీరు కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయండి, మీరు కట్టవలసిన performance guarantee ని కట్టండని చెప్పిన తర్వాత, మధ్యలో మనం ఈ టెండర్స్ రద్దు చేస్తే, వాళ్లు న్యాయస్థానానికి వెళితే , ఆ న్యాయస్థానంలో ప్రభుత్వానికి – ఆ సంస్థకు మధ్యన లిటిగేషన్ నడిస్తే, చివరికి ఎన్ని సంవత్సరాల తర్వాత హైదరాబాదుకు ఈ మెట్రో రైలు ప్రాజెక్టు రావాలని వీళ్లు అనుకుంటున్నారు అధ్యక్షా?

ఉ.10.20

ఈ నగర ప్రజలకు మేలు చేయాలనికాని, వారి యొక్క ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యము వారికి లేదు. ఈ మెట్రో రైల్ ప్రాజెక్టు హైదరాబాదులో రాకూడదని తెలుగుదేశం పార్టీ ఆలోచనగా ఉంది. దీనిని వారు రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సత్యం, మైటాస్ గురించి

మాట్లాడుతున్నారు. సత్యం యజమాని, ఛైర్మన్‌గారితో కలిసి నడిచింది ఎవరు? అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రక్కన కుర్చీ వేయించింది ఎవరు? ఆయన ఇంటర్వ్యూ కోసం వెయిట్ చేసిన ఆనాటి ముఖ్యమంత్రి ఎవరు? ఈ రోజు మొసలి కన్నీరు కారిస్తే ఎలా? అతి త్వరలో మెట్రో రైల్ ప్రాజెక్టు కాని, బిఆర్‌టిఎస్‌కాని పూర్తి చేసి నగర ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే కాలంలో గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం ప్రతిపక్ష నాయకుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు తప్ప వేరొకటి కాదని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: నేను ఒక విషయం మీ నోటీసుకు తీసుకువస్తున్నాను. క్వశ్చన్ మీ దగ్గర ఉంది. ప్రశ్నలో హైదరాబాదు, సికింద్రాబాదులో మెట్రో రైలు ప్రాజెక్టు, బిఆర్‌టిఎస్‌ను చేపట్టేందుకు మార్గాలను అన్వేషిస్తున్న విషయం వాస్తవమేనా? అయినచో అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి? ఆ ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఆ ప్రాజెక్టుకు సంబంధించిన కేటాయింపులు ఏమిటి? దానికి నిధులను ఎలా సమకూరుస్తారు? రిలెవెన్స్ లేకుండా వారు ఇష్టం వచ్చినట్లుగా ఉపప్రశ్నల పేరుతో ప్రసంగాలు చేసి మా మిత్రులు చెప్పినట్లుగా రేపు గ్రేటర్ హైదరాబాదు ఎన్నికలలో లబ్ధి పొందాలని మొసలి కన్నీరు కారుస్తున్నారు. కాదు అంత కంటే ఎక్కువగానే చేస్తున్నారు. 10 సంవత్సరాలు అంటే రెండు టెన్యూర్స్ వారు ప్రభుత్వంలో ఉన్నారు. వారు అప్పుడెందుకు టేకప్ చేయలేదు? మీ విజన్ ఏమైంది? మోసం తప్ప ఏమి లేదు. గౌరవనీయులైన గాలి ముద్దు కృష్ణమ నాయుడు కూడా ఇదివరలో ఇలాగే అంటే నేను అభ్యంతరం చెప్పాను. హౌస్ అంతా చూస్తున్నారు. రెండు సార్లు ఇవ్వు, ఇవ్వు అంటే ఏమిటది? ఆ హుకుం ఏమిటి? చంద్రబాబుకు మైకు ఇవ్వు. సభాపతికి నియమ నిబంధనలు ఏమి లేనట్టే. వారు ఆదేశిస్తే ఈ సభ నడవాలా అధ్యక్షా? చంద్రబాబుగారు ఉప ప్రశ్న వేసే సంధర్భంలో కొన్ని విషయాలు ప్రస్తావన చేశారు. దీనికి హేతుబద్ధత ఉందా? ఇది సరైన పద్ధతా? ఉప ప్రశ్నలు వస్తాయి. నేను లేచి సమాధానం చెప్పాలంటే ప్రశ్నోత్తరాల సమయం అంతా చర్చలకు దారి తీస్తుంది. గంట లేక గంటన్నరలోపు క్వశ్చన్ అవర్ అయిపోవాలి. ఇంకా రెండవ ప్రశ్న వద్దే కాలు కదపన్వికుండా మాట్లాడుతున్నారు. వారు చెప్పిన మాట రికార్డులలోకి వెళ్లింది. కాబట్టి నేను చెబుతున్నాను. శ్రీధరన్‌గారి గురించి ఏదో మాట్లాడారని అన్నారు. ఈ టెండర్ ప్రాసెస్ మొత్తం ఢిల్లీలో ఉన్న మెట్రో ప్రాజెక్టులో ఇన్‌వాల్వ్ అయిన సతీష్ కుమార్, మంగూసింగ్ అనే డైరెక్టర్సు అక్కడ ఉన్నారు. వారు మొత్తం టెండర్ ప్రాసెస్‌లో శ్రీధరన్‌కు బదులుగా కూర్చుని అన్ని ఆమోదాలు తెలిపారు. తరువాత ఏమైందో శ్రీధరన్‌గారికి ఎందుకు కోపం వచ్చిందో తెలియదు. వారికి ఎక్కడ నుండి ప్రేమ వచ్చిందో తెలియదు. ఆ ప్రతినిధులను అడగాలి. అంతేకాకుండా గౌరవ సభ్యులు బయట కూర్చుని ప్రశాంతంగా వింటూ ఉంటారు. కాబట్టే సభలోకి వచ్చిన తరువాత జవాబు చెప్పండి. బెంగుళూరులో మెట్రో రైల్ ప్రాజెక్టు కోసం డీజిల్ ఆయిల్ పర్ లీటర్‌కు 50 పైసలు అధికంగా వసూలు చేస్తున్నారు. మీరు కూడా అంగీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి 50 పైసలు లేక ఒక రూపాయి అదనంగా వసూలు చేసి ఈ ప్రాజెక్టు కోసం డబ్బు తీసుకోమని మీరు సూచన చేస్తారా చెప్పమనండి. తమకు విజ్ఞప్తి చేస్తున్నాను.

క్వశ్చన్ అవర్‌ను క్వశ్చన్ అవర్‌లా నడపండి. ఇతరత్రా చర్చలు కావాలంటే ఈ ప్రభుత్వం వెనుకడుగు వేసే అవకాశం లేదు. నిబంధనలకు అనుగుణంగా వస్తే ఏ చర్చకు అయినా ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. మేము జవాబు చెప్పలేకపోతే బయట ఉన్న ప్రజానీకం అంతా న్యాయ నిర్ణేతలు , వారే నిర్ణయం చేస్తారు. నిర్ణయం ఇచ్చి మూడు మాసాలు కాలేదు. ఏమి ఆత్రుతండీ? చెప్పడానికి వీలు లేని ఆత్రుత. అప్పుడే ఐదేళ్లు అయిపోయింది, ఇంకెంత కాలం కూర్చుంటారు? నేనెంత కాలం ఇక్కడ కూర్చోవాలి?

ఈ ఆత్రుత తప్పు ఇంకొకటి కాదు. వారు మాట్లాడే దానిలో హేతుబద్ధత లేదు. నోటికి ఏదొస్తే అదే మాట్లాడుతారు. అదేమిటంటే ప్రతిపక్ష నాయకులు కాబట్టి కొంత ప్రిఫరెన్స్ ఉంటుంది, ఉండాలి. క్వశ్చన్‌కు రిలవెన్స్ లేకుండా సప్లిమెంటరీస్ పేరుతో ప్రసంగాలు చేస్తే ఎలా? నేను అయినా ఎవరైనా ఆ విధంగా మాట్లాడితే తమరు వాటిని పరిగణనలోకి తీసుకొని కరెక్ట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: If they want, I will allow for discussion.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, పాపం ప్రతిపక్ష నాయకుడుగారు ఏమంటున్నారంటే, హైదరాబాదుకు నేను ఒక్కడినే మేలు చేశాను, నేను అధికారంలో ఉన్న 9 సంవత్సరాలు హైదరాబాదును ఉద్ధరించాను . కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన గడచిన ఐదు సంవత్సరాలలో హైదరాబాదుకు ప్రత్యేకంగా చేసింది ఏమి లేదు, నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కాంగ్రెసు పార్టీకి సంబంధించి ఏ పని చేసినా, టెండర్సు పిలిచినా లాలూచీతో వ్యవహరిస్తారు . కాంగ్రెసు పార్టీ వారికి ఆదాయాలు ఎక్కడ ఉంటాయో అనే ఆలోచన తప్ప మరొకటి కనపడదు. అటువంటి పద్ధతిలో ఆయన మాట్లాడుతున్నారు. దురదృష్టం ఏమిటంటే ఈయన అధికారంలో ఉన్న చివరి రోజులలో అసెంబ్లీని డిజాల్వ్ చేశారు. ఎందుకంటే ఆయన మీద నక్సలైట్లు అలిపిరిలో దాడి చేశారు. ఆ సింపతీతో ఓట్లు సంపాదించుకోవాలని అసెంబ్లీని డిజాల్వ్ చేశారు. సమయం పూర్తి కాకుండానే అసెంబ్లీని డిజాల్వ్ చేసి ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఈయన ముఖ్యమంత్రిగా ఉండగా హైదరాబాదు నగరంలో గచ్చిబౌలీ ప్రాంతంలో ఎకరం రు.30 వేలు చొప్పున వెయ్యి ఎకరాలు బిల్లీరావు అనే వ్యక్తికి తెగనమ్మిందే కనపడుతుంది. బిల్లీరావు అనే పెద్ద మనిషి ఈయనకు బాగా దగ్గర బంధువని అంటారు. ఈయనకు ఆయన బంధువు అవునో, కాదో నాకు తెలియదు. కాని ఈయనకు బిజినెస్ అసోసియేట్ అని అందరికీ తెలుసు. అదే బిల్లీరావుకు హైదరాబాదుకు చెందిన లాల్ బహదూర్ స్టేడియంతో సహా గచ్చిబౌలీ స్టేడియం వరకు అన్ని స్టేడియమ్స్ యొక్క మెయింటెనెన్సును అప్పజెప్పారు.

(When the T.D.P.Members are coming into the well of the House, Members from the Ruling party took objection)

(Interruptions)

ఉ 10.30

స్టేడియంలు ఇవ్వడమే కాదు, ఆ స్టేడియంల మెయింటెనెన్స్ గురించి కూడా మళ్లీ సంవత్సరానికి ఎంతండీ, నాకంటే మీకు బాగా తెలుసనుకుంటాను అధ్యక్షా.

( సభలో నవ్వులు )

ఆ మెయింటెనెన్స్ కూడా అప్పజెప్పాడు. ఇదంతా చేసేసరికి ప్రజలు దానిని గమనించారు. హైదరాబాదు నగరంలో పోయిన ఎలక్షన్‌లలోను ఒక్క సీటు ఇచ్చారు. ఈసారి కూడా గ్రేటర్ హైదరాబాదు ఏరియాలో కూడా ఒక్క సీటు ఇచ్చారు. తెలివి తనకొక్కడికే వుంది, ప్రజలకు లేదని చెప్పి ఈయన అనుకుంటాడు. కానీ దురదృష్టం ఏమంటే ప్రజలకు ఆయనకంటే తక్కువ తెలివి లేదు. గమనిస్తూ వుంటారు, సమయం వచ్చినప్పుడు వాత పెట్టే ఏర్పాటు తప్పనిసరిగా చేస్తారు.

( ఈ సమయంలో వాకౌట్ చేసిన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తిరిగి సభలోనికి ప్రవేశించి, సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. SPEAKER : Please, this is not correct.

( అంతరాయం )

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ఇది సబ్జెక్ట్ డీవియేషన్ కాదా సార్?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్షాలు సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ఇటువంటి దృశ్యం తమరు గుర్తించాలి. వారు ప్రొటెస్ట్ చేసి బయటకు వెళ్లిపోయిన తరువాత మామూలుగా మన శాసనసభ నిబంధనల ప్రకారం ప్రభుత్వం జవాబు చెప్పుకొనే అవకాశం వుంది. జవాబు చెప్పే క్రమంలో నేను ఆ శాఖ ద్వారా లేను, కానీ ఆర్థిక శాఖా మంత్రిగారు చెప్పిన తరువాత, రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు సప్లిమెంటరీ చేస్తూ జరిగినటువంటి విషయాలు ఆయన ప్రస్తావన చేస్తున్న సందర్భంలో ప్రొటెస్ట్ చేసి బయటకు వెళ్లిపోయిన సభ్యులు వారి యొక్క ప్రసంగం పూర్తికాకుండా వారు రావడం అనేది సరైన విధానం కాదు. వారిని బయటకు పంపించి ముఖ్యమంత్రి గారు ప్రసంగం కొనసాగించేదానికి తమరు అనుమతించాలని నేను తమరిని కోరుతున్నాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు కొన్ని సాంప్రదాయాలు పాటించాలి. You have to follow the conventions.కొన్ని సాంప్రదాయాలు మనం పాటించాలి. మీరు ప్రొటెస్ట్ చేసిన తరువాత, బయటకు పోయిన తరువాత గవర్నమెంటుకు సమాధానం చెప్పుకొనే అవకాశం వుంది. మీరు లోపలకు ఈ విధంగా ప్రవేశించడం It is wrong on your part. మీరు సాంప్రదాయాలను ఈ విధంగా కాలరాసేది మంచిది కాదు. క్లియర్‌గా రూలింగ్స్ వున్నాయి. ఒకసారి అలిగేషన్స్ చేసిన తరువాత గవర్నమెంటుకు సమాధానం ఇచ్చే హక్కు వుంది. మీరు లోపలకు రాకూడదు. అది అయిన తరువాత ఏమైనా వుంటే మీరు వచ్చి చెప్పుకోవచ్చు. మీరు లోపలకు రాకూడదు. It is not proper. You should not re-enter the House till the subject is finished. కొన్ని సాంప్రదాయాలను మనం పాటించవలసిన అవసరం ఖచ్చితంగా వుంది.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులచే సభకు అంతరాయం )

డా యన్. జనార్ధన రెడ్డి : అవినీతి మీద ఒకరోజు చర్చ పెట్టండి సార్.

MR. SPEAKER : This is not a good practice. మీరు ఒక అంశం పైన మీ నిరసన తెలిపి, బయటకు పోయిన తరువాత ప్రభుత్వానికి పూర్తి హక్కు వుంది వారు మాట్లాడేదానికి. ఒకవేళ ఏమైనా ఇతర అంశాలు వుంటే మీరు వచ్చిన తరువాత మళ్లీ మాట్లాడుకోవచ్చు. But this is not proper.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులచే సభకు అంతరాయం )

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సబ్జెక్ట్ డీవియేట్ అయ్యి మాట్లాడుతూ వుంటే మాకు కూడా అవకాశం ఇవ్వవలసింది. సబ్జెక్ట్ డీవియేట్ కావద్దని చెప్పండి.

**MR. SPEAKER: We have to follow some conventions. In this connection, I will read out a ruling. This is a Ruling given in 24.4.98, with regard to Walk out of Members. I would just go through the relevant paragraph.**

**It sys that " if an allegation of a defamatory or incriminatory nature is made while staging a walk out, the Minister or any other Member affected, has a right to refute, comment or elucidate on that incident made in the protest. The Members who have staged a walk out has no right to prevent the Members remaining in the House to exercise their right to freedom of speech and expression which is a wrong practice. "**

**Therefore, what you did is a wrong practice.**

( అంతరాయం )

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు(నగరి) ః రూలింగ్‌కు ముందు మాకు మైకు ఇవ్వండి.

MR. SPEAKER: We have to follow certain conventions. మనం ఈ హౌస్‌లో కొన్ని సాంప్రదాయాలు పాటించాలి. మీరు ప్రొటెస్ట్ చేసింది ఏది? ప్రభుత్వం పైన నిరశన తెలియజేశారు, చేసిన తరువాత కొన్ని అలిగేషన్స్ చేశారు. ప్రభుత్వానికి పూర్తి హక్కు వుంది. I have explained that thing in my ruling.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః యస్, కరెక్ట్.

MR. SPEAKER: This is a wrong practice. No. I will not allow that thing.

శ్రీ కె. రోశయ్య ః సభా కార్యక్రమాలు అదుపు తప్పుతున్నాయి. సభ సవ్యంగా నడిచేదానికి మీరు ఎంత ఎఫర్ట్ చేసినా వారు సహేతుకంగా, నిబంధనలకు అనుగుణంగా నడిచేదానికి తయారుగా లేరు. కనుక తమరి అనుమతితో ముందు నేను మోషన్ మూవ్ చేయడానికి అనుమతించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, ఈ మోషన్ మూవ్ చేయడానికి తమరి అనుమతిని కోరుతున్నాను.

ఉ. 10.40

SRI AKBARUDDIN OWAISI : Sir, in fact the rules does not say anything about protest. Sir, if a political party stages a walk out, the general practice is that they will leave the House. But the Rule does not object to their coming in. It does not object to that. Yes, there is a convention

that they will not come into the House, till the subject matter is over. But as per rule, nothing prohibits them from come in.

Secondly, before the suspension is being imposed on any Member, usually, the Floor leaders opinions are invited. The subject matter, the reason for suspension, etc., would be discussed before imposing the suspension. In this case, the established practice has not been followed. Here another point is that the suspended Members have not violated the rules. I request the Chair to consider these points.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సార్, మెంబర్స్ వాకవుట్ చేసిన తరువాత హౌస్‌లోకి వచ్చే సాంప్రదాయం లేదు. రూల్స్‌లో ఉందని సాటి మెంబర్స్ చెబుతున్నారు. దానినిఎక్కడా రెస్ట్రిక్ట్ చేయడం లేదు. హౌస్‌లోకి వచ్చినప్పుడు సావదానంగా వినాలి. ఒక వేళ వారు పొసీడింగ్స్‌ని అడుకుంటుంటే, సభను సజావుగా నడిపించడం కోసం స్పీకర్‌ని సస్పెండ్ చేయమని అడుగుతాము. సస్పెండ్ చేయమని కోరేది ఎందుకంటే, పూర్తిగా సభను నడిపించడానికే. ఇది తప్పకుండా ఆమోదించాలి. దీనికి ఓటింగ్ పెట్టాలని కోరుతున్నాము.

((Interruptions from Telugu Desam Party Benches)

MR. SPEAKER: Please don't complicate the things. It is not proper on your part.

(Repeated Interruptions)

I requested you several times. This is not proper. This is not good practice. Once again, I request you to kindly leave the House. Later, you can come into the House. If any thing objectionable was there, I will give you an opportunity to speak. But this is not proper. Convention can not be violated.

One minute. When a Member staged a walk out, he should not reenter the House till the discussion was completed on the subject. I request you to please leave the House. I request you to kindly leave the House.

SRI G. Muddukrishnama Naidu: Sir, they are deviating.

(Interruptions Continued)

MR. SPEAKER: Now, I request the Minister for Legislative Affairs to move the motion for suspension.

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI K ROSAIAH : Sir, with your permission, I beg to move :

"That under Sub-rule 2 or Rule- 340 of the Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, the following Members, as named by the Chair, may be suspended from the service of House for two hours."

1) Sri Gali Muddukrishnama Naidu
2) Sri M. Narasimhulu
3) Dr. N. Janardhana Reddy
4) Sri D. Narendra Kumar
5) Sri L. Ramana
6) Sri D. Uma Maheswara Rao

7) Sri N Amaranath Reddy and
8) Sri P. Keshav

MR. SPEAKER: Now, the question is:

"That under Sub-rule 2 or Rule- 340 of the Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, the following Members as named by the Chair may be suspended from the service of House for two hours."

1)Sri Gali Muddukrishnama Naidu
2)Sri M. Narasimhulu
3)Dr. N. Janardhana Reddy
4)Sri D. Narendra Kumar
5)Sri L. Ramana
6)Sri D. Uma Maheswara Rao
7)Sri N. Amaranath Reddy and
8))Sri P. Keshav

(Pause)

The motion was adopted and the Members, as named, by the Chair were suspended from the Service of the House for two hours.

(ఈ దశలో సస్పెండ్ అయిన సభ్యులు సభనుండి నిష్క్రమించడానికి నిరాకరిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: ప్రతిపక్షాన్ని పెట్టుకొని నడిపించే ధైర్యం లేదు.

MR. SPEAKER: Please leave the House. ముద్దుకృష్ణమ నాయుడు గారు, నర్సింహులు గారు, జనార్థన్‌రెడ్డి గారు, నరేంద్ర కుమార్ గారు, రమణ గారు, ఉమా మహేశ్వర రావు గారు,అమర్‌నాథ్‌రెడ్డి గారు,కేశవ్ గారు .. I request you to kindly leave the House. We have to follow certain rules and conventions.

(Interruptions)

It is not proper. I request you to leave the House.

SRI P. KESHAV: Sir, I will send the CD.

డా.ఎన్. జనార్థన్‌రెడ్డి: ముఖ్యమంత్రి గారు సబ్జెక్ట్‌ని డీవియేట్ చేస్తున్నారు.

MR. SPEAKER: I request you to leave the House.

శ్రీ కె. రోశయ్య: సార్, గౌరవ మిత్రులు why are we suspended అని అంటున్నారు. Because they are not allowing the Hon'ble Speaker to run the House and transact the business as per the rules. Sir, they are obstructing the business in the House even after repeated requests were made by the Chair. Sir, this is a very serious crime. This is the reason why they have been suspended.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: Please leave the House. I request the Members who were named by the Chair to kindly leave the House. Let us not get away with the conventions. First, leave the House. Later, I will allow you to speak on this.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

I request you to leave the House.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: ముఖ్యమంత్రిని సస్పెండ్ చేయండి సార్. సబ్జెక్ట్‌ని డీవియేట్ చేశారు.

శ్రీ డి. నరేంద్రకుమార్ : ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక బ్లాక్‌డే సార్.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: మీరు మంచిపేరు తెచ్చుకోండి సార్.

మిస్టర్ స్పీకర్ : కన్వెన్షన్స్‌ని, రూల్స్‌ని, ప్రాక్టీసెస్‌ని మనం గౌరవించవలసిన అవసరం ఉంది. The Members who were named by the Chair may kindly leave the House.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు: సార్, ఇది అన్యాయం.

**(ఈ దశలో మార్షల్స్ సభలోనికి ప్రవేశించి గౌరవ సభాపతి నేమ్ చేసిన సభ్యులను బయటకి తీసుకెళ్లారు)**

ఉ.10.50

MR.SPEAKER: Members named may please leave the House. Let us go on with the business.

(సస్పెండ్ అయిన సభ్యులను మార్షల్స్ సభ నుంచి బయటికి తీసుకెళ్లారు)

MR.P.ASHOK GAJAPATHI RAJU : Speaker Sir,

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా,......

MR.P.ASHOK GAJAPATHI RAJU : Speaker Sir,

శ్రీ ఈటెల రాజేందర్ : మా అభిప్రాయం కూడా తీసుకోండి సార్.

MR.SPEAKER: Now, tea break for 15 minutes.

(Then the House adjourned at 10.53 a.m. for a tea break for 15 minutes)

(టీ విరామానంతరం ఉ.11.40 గం.లకు సభ తిరిగి ప్రారంభమైంది)
(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము
## (ప్రశ్న నెం.52(269)కి సంబంధించి)

SRI P.ASHOK GAJAPATHI RAJU : Speaker Sir, I want to make a submission .

MR.SPEAKER: One Minute. Let the Hon'ble Chief Minister finish his reply. Then, I will give you an opportunity. Now Leader of the House. Yes, Chief Minister Garu,

(INTERRUPTIONS)

మీరు వాకౌట్ చేస్తే కన్వెన్షన్ ఏమిటంటే they don't come in. You have come in. It's o.k. Walk out is not in the Rules. Coming into the House and preventing you is also not in the Rules. రెండూ రూల్స్‌లో లేవు. కానీ మనం కన్వెన్షన్ ఏమి ఫాలో అవుతామంటే, సభ్యులు ప్రభుత్వం పైన నిరసన తెలియచేసి వాకౌట్ చేసినప్పుడు, ప్రభుత్వం రిప్లై ఇచ్చిన తరువాత, you will come in. That is the convention we follow. But even before the reply is over, you have come in. O.K., We do not mind. దయచేసి కూర్చోండి. సభను డిస్టర్బ్ చేయకండి. I cannot ask you to leave. The convention is that you don't come in. But when you have come in, you can sit down and don't disturb the proceedings. I correct myself o.k. Let the Leader of the House finish his reply. Then, I will give you an opportunity.

డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు గారు చాలా సార్లు ఇవాళ......

(ప్రధాన ప్రతిపక్షంచే సభకు అంతరాయం)

MR.SPEAKER: The Chief Minister is yet to conclude. Let him conclude I will give you an opportunity if there are any allegations. Please sit down.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : " కాంగ్రెస్ ప్రభుత్వం మైటాస్‌కు సంబంధించి ఎంఆర్‌టిఎస్‌కు పని అప్పజెప్పిన విషయంలో లాలూచీలకు పాల్పడింది, it is a very big scam, scam " అని చాలాసార్లు అన్నారు. దురదృష్టం ఏమిటంటే ఆయన గారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన లాలూచీల మాదిరి, అవినీతి మాదిరి మిగిలిన అందరూ కూడా చేస్తారని ఆయన అనుకుంటే అది మా తప్పు కాదు కదా?

(అంతరాయం)

హైదరాబాదు నగరవాసులు బాగా అన్ని విషయాలు గమనించారు కాబట్టి .......

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir an extraordinary thing has happened. That is why I want to make my submission.

MR.SPEAKER: Please take your seat. I will give you an opportunity after the Hon'ble Chief Minster's reply.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I have no intention of coming in the way of the Chief Minister. But an extraordinary thing has happened.

MR.SPEAKER: The extraordinary thing can wait for five minutes. Let the Leader of the House finish his reply. After that, I will give you an opportunity. Now, please sit down. There should be no disturbance

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, 2004వ సంవత్సరంలో అదే తీర్పు ఇచ్చారు. 2009వ సంవత్సరంలో కూడా అటువంటి తీర్పే ఇచ్చారు. హైదరాబాద్‌లో గానీ, గ్రేటర్ హైదరాబాద్‌లో గానీ నగరవాసులందరూ వీళ్లకు ఒక్క సీటు కంటే ఎక్కువ ఇవ్వటం తప్పు అని అనుకున్నారు. ప్రజలందరికీ కూడా 'చంద్రబాబునాయుడు గారు భిల్లీరావుకు ఇచ్చిన వెయ్యి ఎకరాల్లోనే' లాలూచీ కనపడింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

కానీ మైటాస్‌కు నేనిచ్చిన ఎంఆర్‌టిఎస్ కన్సార్టియంలో లాలూచీ కనపడలేదు. మేము మైటాస్‌కు ఎంఆర్‌టిఎస్ వర్క్ ఇచ్చిన విషయంలో లాలూచీ పడిఉంటే హైదరాబాద్ నగరవాసులు మాకు ఓట్లు వేసి ఉండేవారు కాదు. రు.12 వేల కోట్లు విలువ చేసే ఈ ఎంఆర్‌టిఎస్ వర్కు, దీనికి

సంబంధించిన టెండర్ల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగింది. దీనికి సంబంధించిన ప్రీ-క్వాలిఫికేషన్స్‌కి గ్లోబల్ టెండర్లు పిలవడం జరిగింది. ప్రపంచంలో బాగా ప్రసిద్ధిగాంచిన అన్నీ ముఖ్యమైన కంపెనీలు ఇందులో పార్టిసిపేట్ చేసాయి. ప్రపంచంలో బాగా ప్రసిద్ధిచెందిన కొన్ని మలేషియన్ కంపెనీలు, కొన్ని జర్మన్ కంపెనీల వాళ్లందరూ కూడా ఇండియన్ కంపెనీలతో జాయింట్ వెంచర్లు చేసుకొని కన్సార్టియంలను ఏర్పాటు చేసుకొని వాళ్లందరూ ప్రీక్వాలిఫికేషన్ పొందారు. నాకు తెలిసి ఆరో, ఏడో పెద్ద పెద్ద కంపెనీలు ఈ కన్సార్టియంలతో ప్రీక్వాలిఫికేషన్ పొందారు. వాళ్లందరు బిడ్ డాక్యుమెంట్లు కూడా తీసుకోవడం జరిగింది. ఆరు కన్సార్టియంలు బిడ్ డాక్యుమెంట్లు తీసుకుంటే వాళ్లలో నాకు గుర్తున్నంత వరకు I may be little here and there ఎందుకంటే నేను బ్రీఫింగ్ తీసుకోలేదు. మంత్రిగారు బ్రీఫింగ్ తీసుకొన్నారు. ఏదన్నా చిన్న పొరపాట్లు జరుగుతాయేమో? నేను ఉజ్జాయింపుగా చెబుతాను. దయచేసి ఏమైనా మేజర్ తప్పు చెబితే మా మంత్రిగారు కరెక్ట్ చేస్తారు.

ప్రీ-క్వాలిఫికేషన్ అయింది ఆరు కన్సార్టియాలనుకుంటాను. వీరిలో బిడ్స్ తీసుకుని ఐదు కన్సార్టియాలు బిడ్స్ సబ్‌మిట్ చేశాయి. ఈ ఐదు కన్సార్టియంలు బిడ్ డాక్యుమెంట్లు ఇస్తే మైటాస్‌కు సంబంధించిన కన్సార్టియం... మైటాస్ కన్సార్టియం అంటే మైటాస్ కంపెనీ ఒక్కటే కాదు మైటాస్‌తో పాటు ఇంకా రెండు, మూడు ప్రసిద్ధి చెందిన, ప్రఖ్యాతిగాంచిన కంపెనీలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. మేము అందంకీ ఒకే రకమైన టెండర్ బిడ్ డాక్యుమెంట్లు ఇచ్చాము. దీనికి సంబంధించి నాకు కరెక్ట్‌గా గుర్తు లేదు గానీ సుమారు 268 ఎకరాల భూమి ఈ ప్రాజెక్ట్‌తో పాటు ఇస్తే, ఆ భూమి రైల్వే ఎక్స్‌టెన్షన్లకు.....

(అంతరాయం)

MR.SPEAKER: Please sit down. I said I will give you an opportunity after the Hon'ble Chief Minister finish his reply. Otherwise, I will not give you an opportunity. Now please sit down.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : దీనికి సంబంధించిన అవసరాలకు వాడుకొనడానికే కాకుండా కొంత రియల్ ఎస్టేట్ కూడా డెవలప్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆయా ఏరియాల్లో రైల్వే స్టేషన్లలో అడ్వర్టయిజ్‌మెంట్‌ల ద్వారా రెవెన్యూ రావడానికి కూడా అవకాశం ఉంటుంది. ఇవన్నీ కాంట్రాక్టులో భాగమే. మొత్తం మీద ఎంఆర్‌టిఎస్‌కు సంబంధించిన రెవెన్యూ ....ఎవరైతే కాంట్రాక్టరు పని తీసుకుంటారో, ఆ కాంట్రాక్టర్ he earns part of his revenue by way of advertisements, part of his revenue by way of developing the real estate, and only a part of the revenue he earns by way of straight away ticket collections. ఈ టెండర్లు పిలిచినప్పుడు మంచి ఎకనమిక్ బూమ్ ఉంది. దయచేసి గుర్తుకు తెచ్చుకోండి.

ఉ. 11.50

మైటాస్‌కు సంబంధించిన ఈ కన్సార్టియం వాళ్లు మొత్తం నలుగురో, అయిదుగురో కోట్ చేస్తే, వీళ్లు... మాకు గవర్నమెంట్ ఏవిధంగానూ గ్యాప్ ఫండింగ్ ఇవ్వవలసిన పనిలేదూ, on the other hand, మేము గవర్నమెంట్‌కు ఈ construction period of 33 years లో రు. 30 వేల కోట్లు గవర్నమెంట్‌కు ఇస్తాము అన్నారు. ఇది మైటాస్‌కు సంబంధించిన కన్సార్టియం. వాళ్లు ఇచ్చిన లెక్కల్లో కూడా ఎట్లా వుందనంటే, మొదటి ఎనిమిది సంవత్సరాలో, పది సంవత్సరాలో బ్యాంకులకు సంబంధించిన అప్పులు తీరిపోయేంతవరకు.. అంటే అధ్యక్షా, ఎవరైనా కాంట్రాక్టరు ఈ పని చేయాలి అనుకున్నప్పుడు, బ్యాంకుల దగ్గర డబ్బులు అప్పు తెచ్చుకుంటాడు. బ్యాంకులకు సంబంధించిన అప్పులన్నీ ఎనిమిది, పదేళ్లలో తీరిపోతాయి. అవి తీరిపోయిన తరువాత మళ్లా ఒక 20 సంవత్సరాలు ఈ కాంట్రాక్టరు ఎంఆర్‌టీఎస్‌ను రన్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది. బ్యాంకులకు ఇవ్వవలసిన డబ్బంతా తీరిపోయిన తరువాత, తదుపరి 20 సంవత్సరాలు వచ్చే డబ్బులో రు. 30 వేల కోట్లు గవర్నమెంట్‌కు కడతాను అని అన్నారు ఈ మైటాస్‌కు సంబంధించిన కన్సార్టియం వాళ్లు. మరొక కన్సార్టియం, I think 2nd is Nagarjuna Consortium. వాళ్లతోబాటు మరికొంతమంది అనుకుంటాను ఎవరో నాకు తెలియదు.. Magno Almo అనేది దాని పేరట. వాళ్లు ఏమన్నారంటే అధ్యక్షా, మీరు గ్యాప్ ఫండింగ్ మాకేం ఇవ్వవలసిన పనిలేదూ.. on the other hand, మేమైతే సెక్యూరిటీ డిపాజిట్, లేకపోతే ఒక రు. 240 కోట్లు, రు. 300 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్లు other guarantees మటుకు గవర్నమెంట్‌కు కడతాము, ఇది మళ్లా మాకు వెనక్కు ఇవ్వవలసిన పనిలేదూ..This can be with the Government, మేము ఎంఆర్‌టీఎస్ పూర్తి చేసి మళ్లీ 33 సంవత్సరాల తరువాత మళ్లా వెనకకు ఇస్తాము అన్నప్పుడు ఇందులో ప్రతి ఒక్కరూ కూడా ఎవరైనా కూడా, ఎవరికైతే పని వస్తుందో వాళ్లకు, it is only a concession. It is not as if that the entire Metro is being given away for him through out the life. అదేం కాదు. 33 సంవత్సరాల వరకు తను ఆపరేట్ చేస్తాడు, 33 సంవత్సరాల తరువాత మళ్లీ గవర్నమెంట్‌కు వస్తుంది. అది మెట్రో వస్తుంది. అంతే కాకుండా...

(ఈ సందర్భంలో "మెట్రో అవినీతిపై చర్చించాలి" అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

(ఈ దశలో అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

MR. SPEAKER : Please...... This is objectionable. Please sit down.

(అంతరాయం)

Please take your seats… After the Chief Minister finishes, I will give an opportunity to the Deputy Leader of the Opposition. That is the reason I always request, allegations on the Government చేసినప్పుడు, ఆబ్వియస్‌గా వాళ్లు రిప్లై ఇస్తారు. That is why I request you not to put allegations on the Government.

SRI. P. ASHOK GAJAPATHI RAJU : Sir, an extraordinary thing has happened.

MR. SPEAKER : Yes, after the Chief Minister finishes I will give you an opportunity. Just cooperate with us.

డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా..

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

MR. SPEAKER : Have patience for 5 minutes. After the Chief Minister finishes I will give you an opportunity.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ఈ Magno Almo, Siemens, Emirates Trading Agency, Nagarjuna Construction Company consortium sought zero grant అంటే గవర్నమెంట్ ఏం డబ్బివ్వాల్సిన పని లేదు and offered to pay రు. 250 కోట్లు, which is Government of A.Ps equity portion అది రు. 250 కోట్లు గవర్నమెంట్‌కు ఇస్తాము అన్నారు. అట్లాగే Reliance Energy Group, Anil Ambani Group, and Bombardia Consortium sought a grant of Rs.2,811/- crores. రు. 2,811 కోట్లు గవర్నమెంట్ నుంచి ఇవ్వమన్నారు. తరువాత, SREI Constructions Limited, శ్రీ అంటే అది Calcutta based Infrastructure Company SREI అంటారు దాన్ని, Singapore MRT వాళ్లు, SEC, STE Consortium, ఈ 5 కంపెనీలు కలిసివచ్చిన కన్సార్టియం they sought a grant of Rs.3,100/- crores. అధ్యక్షా. మొత్తం నలుగురు కోట్ చేస్తే ఒకరేమో మైటాస్, నవభారత్ కన్సార్టియం..... మైటాస్, నవభారత్ ఒక్కటే కాదు. Navabharat, Maytas, Italsa and IL&FS ఈ నలుగురూ కలిసి. ఇందులో మైటాస్ ఒక్కరే కాదు. Let everyone understand this. ఈ రోజు మైటాస్ ఎవరికో ఇవ్వలేదు. ఈ కన్సార్టియంకు ఇచ్చినాము. Again let me clarify, this Consortium is severally and jointly responsible to execute the project. It is not as if that ఇందులో ఒక మైటాస్ గనుక వీక్ అయిపోతే, మిగిలిన వాళ్లు ఎగ్జిక్యూట్ చేయకుండా వుండాలని కూడా ఏమీ లేదు. అధ్యక్షా, ఈ మైటాస్, నవభారత్ కన్సార్టియం...

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే అంతరాయం)

గవర్నమెంట్ నుంచి డబ్బు అడగకుండా, రు. 30,311 కోట్లు గవర్నమెంట్‌కు ఇస్తాము అనింది in the construction period. Magno Almos రు. 250 కోట్లు ఇస్తాము అన్నారు. రిలయన్స్ ఎనర్జీనేమో రు. 2,811 కోట్లు గవర్నమెంట్‌నే ఇవ్వమన్నారు. ఎస్. ఆర్. కన్సార్టియం వాళ్లు రు. 3,100 కోట్లు ఇవ్వమన్నారు. అధ్యక్షా, ల్యాండ్ ఒకరికి ఎక్కువ, ఒకరికి తక్కువ ఇచ్చే సమస్య లేనే లేదు. అందరికీ కూడా ఈ 286 ఎకరాల మటుకే ఇచ్చాము. ఆ విధంగా ఇచ్చేలా టెండర్ డాక్యుమెంట్లు వున్నాయి. ఒకరికేమో ల్యాండ్ ఎక్కువ, ఒకరికేమో ల్యాండ్ తక్కువ అనేది లేదు. అలాగే ఈ ల్యాండ్‌లో వాళ్లు చేసిన డెవలప్‌మెంట్ అంతా కూడా 33 సంవత్సరాల తరువాత మళ్లా గవర్నమెంట్‌కు వస్తుంది. ఇది 33 సంవత్సరాలు వాళ్లు వాడుకోవచ్చు. ఈ 33 సంవత్సరాల్లో అందులో డెవలప్ చేసుకొని వాళ్లు బాడుగకు ఇచ్చుకోవచ్చు, అందులో revenue వాళ్లకే వస్తుంది. అవన్నీ జరుగుతాయి. ఇంతకుముందు అక్బరుద్దీన్ ఒవైసీ గారు చాలా డీటేల్డుగా చెప్పినారే.. అటువంటి లెక్కలు నిజంగా మంచి ఎకానమీ బూమ్‌లో వున్నప్పుడు బాగా వర్తిస్తాయి.

అధ్యక్షా, మీరు చెప్పండి. గ్లోబల్ టెండర్లలో గవర్నమెంట్‌కు రు. 33 వేల కోట్లు ఇస్తాము అన్న వాళ్లకు ఇవ్వాలా? లేక, గవర్నమెంట్ ఆ రు. 2 వేల కోట్లో, 3 వేల కోట్లో మాకు ఇస్తేనే మేము చేస్తాము అన్న వాళ్లకు ఇస్తారా? ఏమిటిఅధ్యక్షా.. లాలూచీ చేసే వాళ్లు అయి వుండి వుంటే.. ఇదేగాని చంద్రబాబు నాయుడు ఆ టైంలో గవర్నమెంట్‌లో ఆయనే వుండి వుంటే, రు. 30,311 కోట్లు ఇస్తాము అన్న కంపెనీని ఏదోవిధంగా డిస్క్వాలిఫై చేసి, ఒక రు.2 వేల కోట్లకో, రు.3 వేల కోట్లకో కన్సార్టియంను వాళ్లకే అప్పచెప్పి, ఆ రు.2 వేలు, రు.3 వేల కోట్లలో నా కమీషన్ ఎంత? అని చెప్పి అనుకునేవాడు చంద్రబాబు నాయుడు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

ఏమిటండి? నోటికి ఏదొస్తే అది మాట్లాడతారు? స్కామంట... స్కాము. ఏమిటండీ స్కాము? ఎక్కడుందీ స్కాం ఇందులో. నోటికి ఏదొస్తే అది అది మాట్లాడటమేనా? ...

అధ్యక్షా, గవర్నమెంట్‌కు సంబంధించి గవర్నమెంట్ ఈ పని ఎందుకు చేయలేదు? ప్రైవేట్ వాళ్లకు ఎందుకు అప్పచెప్పారు, గవర్నమెంటే చేసి వుండవచ్చు కదా? లాభమో, నష్టమో గవర్నమెంట్‌కే వచ్చేది కదా? కాంట్రాక్టర్లకు ఎందుకిచ్చారు? Why did you make public- private participation? ఒకవేళ 33 సంవత్సరాలు వచ్చే ఆదాయం అయినా కూడా కాంట్రాక్టరుకు ఎంతో కొంత లాభం లేనిదే కాంట్రాక్టరు ఎందుకు చేస్తాడు? గవర్నమెంట్ చేసుంటే ఆ లాభం కూడా గవర్నమెంట్‌కే వచ్చేది కదా అని కొంతమంది గౌరవ సభ్యులు అంటారు. గవర్నమెంట్ దగ్గర వున్న రిసోర్సెస్ లిమిటెడ్‌గా వున్నప్పుడు ఎక్కడైనా పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్‌లో కాంట్రాక్టర్లు .....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే తిరిగి అంతరాయం కొనసాగింపు )

అధ్యక్షా, ఏ కాంట్రాక్టరైనా కూడా స్వాతంత్ర్య సమరయోధుడు కాదు. వాళ్లు దేశాన్ని ఉద్ధరించడానికి రారు. వాళ్లేదో రు. 10 సంపాదించుకోవాలనే వస్తారు, we know that. వాళ్లు ఎక్కడ సంపాదించుకోవడానికి అవకాశాలు వుంటే అక్కడకే వస్తారు. సపోజ్, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్‌లో చేయమనంటే ఎవరైనా వస్తారా? ఎందుకంటే ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో at the most రు. 250 రైతుల దగ్గర సెస్ తీసుకోవడమే తప్ప, వేరే మార్గం, వేరే ఆదాయం ఏమన్నా వుంటుందా రైతులకు నీళ్లిస్తే? కానీ ఇక్కడేమో అడ్వర్టయిజ్‌మెంటు మీద రెవెన్యూ, రియల్ ఎస్టేట్ మీద రెవెన్యూ.. ఇటువంటి రెవెన్యూలు ఇక్కడ ఉంటాయి కాబట్టే పబ్లిక్, ప్రైవేటు పార్టిసిపేషన్‌లో పని అప్పజెప్పడానికి అవకాశాలు ఉంటాయి. అక్కడేమో అవకాశాలు ఉండవు కాబట్టి ఇరిగేషన్ లాంటి పనులు తప్పనిసరిగా ప్రభుత్వమే చెయ్యాలి. అల్టిమేట్‌గా రాష్ట్రానికి సంబంధించిన మొత్తం మేళ్లు చూడాల్సిందే తప్ప, ఆ మొత్తం మేళ్లు చేసే విషయంలో ఏది గవర్నమెంటు తప్పనిసరిగా చేయాలనేది గవర్నమెంటు చేస్తుంది. ఎక్కడైనా కూడా ప్రైవేటు పీపుల్‌ను తీసుకొచ్చినప్పుడు, వాళ్ల పెట్టుబడులతో, వాళ్లు పని చేసి, వాళ్లు ఎఫిషియంట్‌గా ఎరేంజ్ చేసి, గవర్నమెంటుకు వెనక్కు రెవెన్యూ వచ్చినప్పుడు .. ఇదంతా అల్టిమేట్‌గా మళ్లీ గవర్నమెంటుకు వచ్చేదే కదా అధ్యక్షా. So, that is what we did. ఇందులో ప్రయారిటీ అంటే తప్పు ఎక్కడొస్తుందో నాకైతే అర్థమే కాదు అధ్యక్షా.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు ' మాకు అవకాశం ఇవ్వండి సార్' అంటూ గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

మ.12.00

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారేమో కాంగ్రెస్ ప్రభుత్వానికి...అంటే మా ప్రభుత్వానికి.. మా ప్రభుత్వం మీద లాలూచి, లాలూచి అనే ఆరోపణలు చేసినారు కదా! ప్రజలకేమో ఇందులో లాలూచి కనబడలేదు గానీ.. అందులో లాలూచి కనబడింది. హైదరాబాదుని నేనే అభివృద్ధి చేసినా.. నేనే అభివృద్ధి చేసినా అంటాడు...

(ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులచే తీవ్ర అభ్యంతరాలు )

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నేనే తెచ్చినా.. నేనే అభివృద్ధి చేసినా.. అంటారు. శంషాబాద్ ఎయిర్ పోర్టును నేను అధికారంలోకి వచ్చిన తరువాత, నేను ముఖ్యమంత్రినైన సంవత్సరం రోజులకు మా పార్టీ అధ్యక్షురాలు, యుపీఏ ఛైర్-పర్సన్ శ్రీమతి సోనియా గాంధీగారు పునాది రాయి వేసి, సరిగ్గా పునాది రాయి వేసిన మూడు సంవత్సరాలలోపల పూర్తిచేసి మళ్లా ఆమెతోనే ఇనాగురేట్ చేయించినాం. అది నా ఖాతానే అంటాడు.. వై.. మీరు అంతో ఇంతో దానికి సంబంధించిన ఎఫర్ట్ చేయలేదని మేమేమి అనడంలేదే.. మీరు ఎంతైతే ఎఫర్ట్ చేసినారో.., దానిని ఎప్పుడో అక్నాలెడ్జ్ చేసినాం మేము. ఆ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను కన్‌స్ట్రక్షనలైజ్ చేసింది మీరే మేం కాదనడం లేదు. శంషాబాద్ దగ్గర లొకేషన్ కూడా మీ కాలంలోనే గుర్తించడం జరిగింది. దానికి సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్, పేదవాళ్లందరినీ ఇబ్బంది పెట్టి ల్యాండ్ అక్విజిషన్ కూడా మీరే చేసినారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే తిరిగి అభ్యంతరాలు )

మేము చేసిన ల్యాండ్ అక్విజిషన్ ఎంత? గడచిన అయిదు సంవత్సరాలలో జరిగిన ల్యాండ్ అక్విజిషన్ అంత చక్కగా, ఏ రైతును కూడా ఇబ్బంది పెట్టకుండా ఎట్లా జరిగింది, ఆ రోజు జరిగిన ల్యాండ్ అక్విజిషన్ ఎట్లా జరిగిందనేది కూడా నేను చెప్పాల్సిన పని లేదు. ఆ ల్యాండ్ అక్విజిషన్ అక్కడే చేసినారు. ఊరికి చాలా దూరమైపోయిందని చెప్పి, చాలా మందికి బాదున్నా, మరి అంతకు ముందున్న ముఖ్యమంత్రి... It is a continuous process అధ్యక్షా, గవర్నమెంట్ అంటే It is a continuous process అంతకు ముందు ముఖ్యమంత్రి అక్కడ శంషాబాద్ దగ్గర చేసినారు కాబట్టి, దానికి సబంధించిన ల్యాండ్‌ను కూడా అక్వైర్ చేసినారు కాబట్టి, కొంత పనిచేసారు కాబట్టి, మేము దానిని తీసేసి, మళ్లా బేగంపేటలోనే ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్‌ను కడదాం.. దీనికి సంబంధించి ఇక్కడే కొంత ల్యాండ్ అక్విజిషన్ కొంచెం అటు ఇటు పెద్దది చేసి ఇక్కడే కడదాం. కొన్ని ప్రయివేటు బిల్డింగులు ఉంటే, ఇక్కడే వీటిని అక్వైర్ చేద్దామని చెప్పి చేయడం కొంత కష్టసాధ్యమైన పని అనే ఉద్దేశంతో, ఆయన చేసిన పనిని కంటిన్యూ చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. Government is a continuous process. చంద్రబాబు నాయుడు గారి సొంతమో, లేకపోతే నా సొంతమో కాదిది. It is a continuous process అనే ఉద్దేశంతో ఆయన ఊరికి చాలా దూరంగా తీసుకుపోయిన శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌ను ఊరులో వాళ్లకు బాగా ఎక్కువ అనుకూలంగా తొందరగా అక్కడకి చేరేదానికి ఏ, ఏ మార్గాలున్నాయని చూసాం. చూసి, సెంటర్ అఫ్ సిటీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చాలా త్వరగా చేరడానికి ఒక ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవే వేస్తే తప్ప లాభంలేదు అని, ఒక ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవేను, భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా పదకొండున్నర కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్ హైవే ఒకదానిని డిజైన్ చేసింది, కన్‌స్ట్రక్షనలైజ్ చేసింది, ఎగ్జిక్యూట్ చేసింది అధ్యక్షా, ఈపాటికే యాక్చువల్‌గా ఈ నెల ఆగస్టు 15 న ఇనాగురేట్ చేద్దామనుకున్నాం కొంత ఆలస్యమైపోతోంది. ఇది అక్టోబర్ రెండు గాంధీ జయంతి రోజున ఇనాగురేట్ చేసే ప్రయత్నం మేం చేస్తున్నాం. ఆ ఎక్స్‌ప్రెస్ హైవే లాంటివి కన్‌స్ట్రక్షనలైజ్ కూడా మేమే చేసాం. చెప్పమని చెప్పండి, అప్పుడేమైనా అటువంటి ఆలోచన వారికున్నదేమో. ఆయన (ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఎయిర్ పోర్ట్‌ను తీసుకునిపోయి దూరంలో పెడితే, ఆ దూరంలో ఉన్న ఎయిర్‌పోర్టును ప్రజల దగ్గరకు ఏవిధంగా తీసుకురావాలని చెప్పి ఒక మార్గం ఆలోచన చేసాం. ఆ ఒక్క ఎక్స్‌ప్రెస్ హైవేకే దాదాపు ఏడెనిమిది వందల కోట్లు ఖర్చుపెడుతున్నాం.

('తెలంగాణా భూములమ్మి పెడుతున్నారు' అని గౌరవ ప్రతిపక్ష సభ్యులు అనసాగారు)

అ.. అవునయ్యా.. మీ చంద్రబాబు నాయుడు తన ఎస్టేట్లు అమ్మి ఆ రోజు ఖర్చుపెట్టినారు.. నేను ప్రభుత్వానికి సంబంధించిన భూములమ్మి ఖర్చుపెడుతున్నా.. మీ చంద్రబాబు నాయుడ్ని అడుగుపో.. తన ఎస్టేట్లో ఎన్నెకరాలు భూముందో, తన సొంత ఎస్టేట్‌లో చంద్రబాబు నాయుడు రెండెకరాల భూమున్నోడు.

(తిరిగి ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : పర్సనల్ విషయాలు వదిలేయండి ముఖ్యమంత్రి గారు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: రెండెకరాల భూమున్న చంద్రబాబు నాయుడు బాగున్నాడు మీకు.. మేమేదో చేస్తే ...

మిస్టర్ స్పీకర్ : సిఎంగారు దయచేసి పర్సనల్ విషయాలు వదిలేయండి, ప్లీజ్ పర్సనల్ విషయాలు వద్దండి.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: గవర్నమెంట్ భూములమ్మక మా భూములున్నాయా అమ్మడానికి..

(గౌరవ ప్రతి పక్ష సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి సభకు తీవ్ర అంతరాయం కల్పించసాగారు)

ఏదో ఒకటి అంటారు, మళ్లీ అనిపించుకుంటారు. ఏం పని అది. అధ్యక్షా? ఏమిటి హైదరాబాద్‌ని ఈయన (ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) అభివృద్ధి చేసింది? నేను అక్కడ అపోజిషన్లో ఉండి, చంద్రబాబు నాయుడు గారు ఇక్కడ (పాలకపక్షంలో) కూర్చొని ఉన్నప్పుడు.. ఈయన హైదరాబాద్ అభివృద్ధి, హైదరాబాద్ అభివృద్ధి అని చెబుతుంటాడే రోజూ.. సెక్రటేరియట్ ముందర ఫ్లై ఓవర్ సంగతి చెప్పినా.. ఆ రోజు.. సెక్రటేరియట్ ముందర ఉన్న ఫ్లై ఓవర్‌ను తొమ్మిది సంవత్సరాలు ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా పూర్తిచేయలేకపోయాడే.. సెక్రటేరియట్ ముందర ఉన్న ఫ్లై ఓవర్‌ను తొమ్మిదేళ్లలో పూర్తిచేయలేని చంద్రబాబు.. నీవు మొదలు పెట్టినావు.. ఎక్కడికిపోవాల్నో తెలియక ఆగిపోయావు. చంద్రబాబు నాయుడుగారి పుణ్యమా అని.. ఆఖరికి దానిని తీసుకున్న కాంట్రాక్టర్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు.. తొమ్మిదేళ్లు ఎవరితోనైనా ప్లాను కూడా ఇప్పించలేని పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు... నేను పెద్ద ఎఫిషియంట్ అడ్మినిస్ట్రేటర్‌ను.. నేనే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా.. ఏమిటండీ మీరు చేసిన అభివృద్ధి హైదరాబాద్‌లో.. ఓల్డ్ సిటీని ఎప్పుడైనా వాసన చూసావా నువ్వు? (ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఎప్పుడైనా హైదరాబాద్‌లోని పాత నగరానికి పోయిన ధాఖలాలున్నాయా? ఇవ్వాళ మేము అధికారంలోకి వచ్చిన తరువాత గడిచిన మూడు, నాలుగు సంవత్సరాలలో చేసిన, చేయబోతున్న పనులు దాదాపు మూడు, నాలుగు వేల కోట్ల రూపాయలతో పాత నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం. హైదరాబాద్ నగరంలో మొత్తం ఈ ఎం.ఆర్.టి.ఎస్ కాకుండానే, రూ.20 వేల కోట్లతో అభివృద్ధి జరుగుతోంది. అవుటర్ రింగ్ రోడ్ అనే ఆలోచన మీకే వచ్చింది. మీ ఆలోచన ఎట్లా ఉందండీ.. ట్వంటీ, ట్వంటీ.. ట్వంటీ ట్వంటీ ఆలోచనలు మీవి. మీరు చేసిన ఆలోచనలు.. ఔటర్ రింగ్ రోడ్డు కేవలం ఒక వంద కిలోమీటర్ల చిన్న రౌండది. వంద కిలోమీటర్ల వరకే అది ఎక్స్‌టెండ్ అయ్యింది.

( ట్వంటి, ట్వంటి మాది, ఫోర్ ట్వంటీ మీది – అని నినాదాలు చేస్తూ ప్రధాన ప్రతి పక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఫోర్ ట్వంటీ వాళ్లు ఎవరో.. రాష్ట్ర ప్రజలే చెప్పినారయా.. సిగ్గులేదా**!** సిగ్గుపడాల్సిన అవసరం మీకా.. నాకా.. రాష్ట్ర ప్రజలు ఫోర్ ట్వంటీలెవరనేది చెప్పారు కదా! తీర్పిచ్చారు కదా ! ఎందుకు అనవసరంగా మాట్లాడతారు. ఎలక్షన్ అయిపోయి వంద రోజులు కూడా కాలేదని ఇంతకుముందు రోశయ్యగారు కూడా చెప్పినారు. కనీసం ఇంత నిస్సిగ్గుగా మాట్లాడడానికి ... సిగ్గులేదా?..

(ప్రధాన ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి, మా విజన్ ట్వంటీ.. ట్వంటీ.. అంటారే వీళ్లు. ఆ విజన్ ట్వంటీ ట్వంటీలో ఔటర్ రింగ్ రోడ్డు కేవలం 150 అడుగుల వెడల్పుతో చేద్దామనుకున్నారు. కేవలం నూరు కిలోమీటర్లతో ఔటర్ రింగ్ రోడ్డు చేద్దామనుకున్నారు. మేము మరో పాతికేళ్లు అంటే 2030, 2040వ సంవత్సరం వరకు కూడా ఈ ట్రాఫిక్ సమస్య ఉండనే ఉండకూడదని చెప్పి, వాళ్లు 150 అడుగులు అనుకున్న ఔటర్ రింగ్ రోడ్డును, మేము 150 మీటర్ల ఔటర్ రింగ్ రోడ్డుగా ఏర్పాటు చేసాం. 150 మీటర్ల వెడల్పుతో చేస్తున్నాం దానిని, దాదాపు అయిదారు వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. మొదలు పెట్టి ఇప్పటికే రెండున్నర సంత్సరాలు అయ్యింది. ఇప్పటికే గచ్చిబౌలి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కి కనెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. మరో రెండు సంవత్సరాలలో ఔటర్ రింగ్ రోడ్డు పూర్తవుతుంది. దాదాపు ఆరు వేల కోట్ల రూపాయలతో అవుటర్ రింగ్ రోడ్డు పూర్తవుతుంది. అవుటర్ రింగ్ రోడ్డు పూర్తయితే, from anywhere to anywhere in Greater Hyderabad area, one can travel in less than 45 minutes. అధ్యక్షా, ఒక మంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఒక మంచి అవుటర్ రింగ్ రోడ్డు, ఒక ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. ఏందండీ.
మ.12.10

గడచిన అయిదు సంవత్సరాలలో హైదరాబాద్ నగరాన్ని మేం అభివృద్ధి చేశాం. మీరు మీ హయాంలో హైదరాబాద్ నగరాభివృద్ధి ఏం చేయగలిగారండి? మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వుండగా కృష్ణా జలాలు ఫేజ్- I ను హైదరాబాదు నగరానికి తీసుకురావడానికి మీకు చేతకాలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫేజ్-I కృష్ణా జలాలను తీసుకొచ్చేందుకు పనులు పూర్తి చేశాం. ఫేజ్-II ను ప్రారంభించి అది కూడా పూర్తి చేశాం. ఫేజ్-I, ఫేజ్-II కలిసి 180 మిలియన్ గ్యాలన్స్ ఒక రోజుకు నగరానికి అందిస్తున్నాం . ఇవ్వాళ గోదావరి నుంచి మరో 200 మిలియన్ గ్యాలన్స్‌ను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అంతే కాకుండా మళ్లీ గోదావరి నుంచి మరో మూడు వేల కోట్ల రూపాయలతో ఇంకొక పథకాన్ని మొదలు పెట్టాం. అది కూడా రెండు సంవత్సరాల లోపల తప్పనిసరిగా పూర్తి అవుతుంది.

ముఖ్యంగా మంచి నీటికి సంబంధించి హైదరాబాద్ నగరంలో వున్న ఎమ్మెల్యేలను అడగండి, అయిదు సంవత్సరాల క్రితం వున్న మంచి నీటి పరిస్థితి, ఇవ్వాళ వున్న మంచి నీటి పరిస్థితి ఏ విధంగా వున్నదో వారు చెబుతారు. ఇంతకు ముందు హైదరాబాదు నగరంలో అయిదు, ఆరు రోజులకొకసారి మంచి నీళ్లు ఇస్తున్న పరిస్థితి లేదా?

(ప్రతి పక్ష సభ్యులు భోలక్‌పూర్, భోలక్‌పూర్ అని అనసాగారు)

డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డిః- ఏంటండీ భోలక్‌పూర్. భోలక్‌పూర్ లాంటివి చాలా చాలా వున్నాయి. మీ ప్రభుత్వమే అధికారంలో వుంటే హైదరాబాద్ నగరమంతా భోలక్‌పూర్ అయ్యేది. మేం వచ్చాం కనుకనే ఇవన్నీ పరిష్కారమవుతున్నాయి. ఏదైనా ఓవర్ నైట్ చేయలేం కదా. కాబట్టి ఇవన్నీ హైదరాబాద్ నగర వాస్తవ్యులు చూస్తున్నారు.

ఈ మధ్య నేను ఒక ప్రోగ్రాంకు వెళితే హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడైన అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ Moosi cleaning is the best of the programme, the government has undertaken అని అన్నారు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మూసీ నది ఎట్లా వుండేది? ఇవ్వాళ మీరు ఉస్మానియా హాస్పిటల్ నుంచి హైకోర్టుకు వెళ్లే మార్గంలో మూసీ నది ఎట్లా వుందో చుడండి. హైదరాబాద్‌లో వుండే సీవరేజ్ నీరంతా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ పెట్టి అది ఎంతో కొంత శుద్ధి చేసి మూసీలో రబ్బర్ డ్యామ్స్ ఏర్పాటు చేసి, మూసీలో వున్న నీటిని క్రింద నుంచి కూడా పైకి పంప్ చేసి అదంతా ఒక మంచి సరస్సు లాగా కనబడే విధంగా ఏర్పాటు చేశాం. గడచిన నెల రోజులుగా హైదరాబాద్ నగరంలో దీనికి సంబంధించిన పనులు జరుగుతున్నాయి, మీరు ఎవరైనా చూడకపోతే దయచేసి వెళ్లి చూడండి. చంద్రబాబు నాయుడు నువ్వు కూడా వెళ్లి చూడవయ్యా. ఈ పనులు గ్రేటర్ హైదరాబాద్ పరిధి అవుటర్ రింగ్ రోడ్డుకు అటు ప్రక్క నుంచి, ఇటు ప్రక్క వరకు ఎక్కడైతే మూసీ ఎంటర్ అవుతుందో, ఆ ఎంటర్ అయిన చోటు నుంచి మళ్లీ ఎగ్జిట్ అయినంత వరకు కూడా పూర్తిగా మంచి లేక్‌లాగా చేస్తున్నాం.

యూరప్, అమెరికా దేశాలలో చాలా చోట్ల సిటీ సెంటర్లలో నదులు పోతుంటాయి. అందువల్ల మన హైదరాబాద్ నగరంలోని మూసీని కూడా మంచి నదిలాగా, లేక్‌లాగా కనబడే పరిస్థితి తీసుకొస్తున్నాం. ఇంతకు ముందున్న ఒక శాసన సభ్యుడు చెబుతుండేవాడు అక్కడున్న చిన్న చిన్న గుడిసెలు, ఇండ్లు అటువంటివి కొంత మంది కొని వెయ్యి గజాలు, రెండు వేల గజాల ప్లాట్లు చేసుకుంటున్నారని, ఎందుకంటే అల్టిమేట్‌గా మూసీ పూర్తిగా బాగు పడినప్పుడు అది ఒక మంచి లేక్ అయితే లేక్‌వ్యూ రెసిడెన్సెస్ అవుతాయి. లేక్ ప్రక్కన దానికి అటువైపు, ఇటువైపు మంచి రోడ్లు, మంచి రెసిడెన్స్‌లు వస్తే అసలు పాత నగరమంటే ఇంతకు ముందు కాలంలో అదేదో డిస్‌కార్డెడ్ నగరంగా అనుకునేవారు. No, it is not now.

అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలలో చంద్రబాబు నాయుడు గారు ఎంత అభివృద్ధి చేశారో కనుక్కోండి. పాత నగరం అభివృద్ధికి కనీసం రూ.వంద కోట్లు ఖర్చు పెట్టారా? ఇవ్వాళ వేల కోట్ల రూపాయలను మా ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.

మా ముఖేష్ చెబుతున్నదేమంటే చంద్రబాబు నాయుడు గారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సెక్రటేరియట్ నుంచి రోజూ ఇంటికి వెళ్లేటప్పుడు ఖైరతాబాద్ ఫ్లైఓవర్(ROB) ఎక్కేటప్పుడు మురికి వాసన మీకు ఎప్పుడూ రాలేదా? ఏసీ కారులో వెళ్తారు కనుక మురికి వాసన రాకపోతే రాకపోయింది కనీసం చంద్రబాబు నాయుడు గారు ఎడమ ప్రక్కకు ఎప్పుడూ తిరిగి చూడలేదా? అంత మురికి కూపం అక్కడుంటే దాన్ని బాగుచేయాలన్న ఆలోచన మీకు రాలేదా? ఇప్పుడు కూడా మీరు సెక్రటేరియట్ నుంచి వెళ్తారు కదా ఇప్పుడు ఏ విధంగా వుందో చూడండి. అది మంచి పార్క్ అయింది. ఆ పార్కులో రెండు పెద్ద వాటర్ ఫౌంటెన్‌లను పెట్టాం. అక్కడ ఇంతకు ముందు ఏ విధంగా వుండేది, ఇప్పుడు ఏ విధంగా వుందనేది మీరు దయచేసి ఒకసారి చూడండి.

హైదరాబాద్ నగరంలో గడచిన అయిదు సంవత్సరాలలో ముప్పై కొత్త పార్కులను ఏర్పాటు చేసిన ఘనత మా ప్రభుత్వానిదేనన్న విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. హైదరాబాద్ నగరంలో పూర్తి స్థాయిలో నాలుగు లేక్‌లను అభివృద్ధి చేశాం, అవి (1) లంగర్ హౌజ్ లేక్ (2) సరూర్ నగర్ లేక్ (3) ఉప్పల్ లేక్ (4) పెద్ద చెరువు.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ మాట్లాడుతూ BRTS కు సంబంధించి కాస్త తొందరగా ముందుకు తీసుకువెళ్లాలని, ఇంకా చాలా రోడ్లలో BRTS పెట్టాల్సిన అవసరముందని దాని గురించి JNNURM ద్వారా అంటే దీంట్లో కూడా దాదాపు ముప్పై శాతం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయి, మిగిలింది ఆర్.టి.సి గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని భరించాల్సి ఉంటుంది. దాంట్లో ఒక్క హైదరాబాద్ నగరానికే వెయ్యి వోల్వో బస్సులు వస్తున్నాయి. They are all best of the buses available in the country. అటువంటి వోల్వో బస్సులు వెయ్యి ఒక్క మన హైదరాబాద్ నగరానికి ఆరు నెలల లోపల వస్తున్నాయి. వీటికి సంబంధించి శాంక్షన్లు కూడా అయిపోయాయి. ఆర్డర్లు కూడా ప్లేస్ చేయడం జరిగింది.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మా వల్ల వచ్చాయో లేదో జనాన్ని అడగండి. ఎలక్షన్స్ అయి వంద రోజులు కూడా కాలేదు. ఇంత ★★© మాట్లాడితే మేం ఏం మాట్లాడాలి?

చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ఢిల్లీ మెట్రోకు సంబంధించి శ్రీధరన్ అనే వ్యక్తి చాలా గొప్పవాడన్నారు. ఆయన గొప్పతనాన్ని గురించి నేనేం కాదనడం లేదు. He is a renowned personality in his own field. There is no problem about it. కాని, ఆయన ఆధ్వర్యంలో

---

© Expunged as ordered by the Chair.

జరుగుతున్న ఢిల్లీ మెట్రోకు సంబంధించి గడచిన నెల రోజుల్లోనే మూడు, నాలుగు యాక్సిడెంట్లు జరిగాయి.

(టి.డి.పి సభ్యులు పంజాగుట్ట ఫ్లై ఓవర్ సంఘటన గురించి ప్రస్తావించసాగారు)

ఏందండీ పంజాగుట్ట పంజాగుట్టలో పడింది స్కేఫ్ హోల్డింగ్ మాత్రమే. ఢిల్లీ మెట్రోలో బ్రిడ్జీలు పడిపోయాయి. ఏందండీ మీరు పంజాగుట్ట గురించి చెప్పేద్ది స్కేఫ్ హోల్డింగ్ అంటే ఏమిటో మీకు తెలుసా? ఢిల్లీ మెట్రోకు సంబంధించి ఇప్పుడేదో డెవలప్‌మెంట్స్ చేస్తున్నారు, వాటికి సంబంధించి Government lands have been sold. మేం ఇక్కడ ఎక్కడ కూడా ప్రభుత్వ భూములు అమ్మడం లేదు. ముప్పై మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ ప్రభుత్వానికి వెనక్కి వస్తాయి.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఎక్కడైనా కూడా కొంత పాజిటివ్ మైండ్ సెట్ వుండాలి. చంద్రబాబు నాయుడు గారు మైండ్ సెట్, మైండ్ సెట్ అంటారు కాని ఆ పాజిటివ్ మైండ్ సెట్ పెట్టుకో చంద్రబాబునాయుడూ. మీకు ఎంత సేపూ పర నింద, ఆత్మ స్తుతి, అంతకు తప్ప మరొక్క ఆలోచన మీరెప్పుడైనా చేయగల్గుతారా. మేం చాలా గొప్ప వాళ్లం అనుకుని, మీరు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మీడియా సహాయంతో, న్యూస్ పేపర్ల సహాయంతో చాలా గొప్పగా ప్రొజెక్ట్ చేసుకున్నారు. ఇప్పటికి కూడా ఇతర రాష్ట్రాల వారు, ఇతర దేశాల వారు చంద్రబాబు నాయుడు గారి గురించి చాలా గొప్పగా అనుకుంటారట. కాని ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రం తమరి బండారం పూర్తిగా తేలిపోయింది చంద్రబాబూ!

మ. 12.20

అసలు ఇప్పటికీ కూడా, దేశంలోని ఇతర రాష్ట్రాల వాళ్లు, ప్రపంచంలోని ఇతర దేశాల వాళ్లు గానీ, చంద్రబాబు నాయుడు గారిని గురించి చాలా గొప్పగా అనుకుంటుంటారట. కానీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల్లో మాత్రం తమరి బండారం పూర్తిగా తెలిసిపోయింది చంద్రబాబు.

(సభలో అధికార పక్షం వైపు సభ్యుల నుండి చప్పట్లు)

2004వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో మాతోపాటు కలిసి పనిచేసిన మూడు పార్టీలను నీవు తీసుకెళ్లిపోయావు. వాళ్లతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసినా ఇప్పుడు ఏమైందండి? మీకు, వాళ్లకు కలిసి ఎన్ని కల్లో ఎన్ని సీట్లు, ఎన్ని ఓట్లు వచ్చినాయ్. అధ్యక్షా, వాళ్లను మీతో తీసుకునిపోయి, వాళ్లకేమో గతంలో వున్న సీట్లను నీవు తగ్గించావు. గతంలో వాళ్లకు 26 సీట్లు వస్తే, పాపం ఇప్పుడు పది సీట్లకు దిగిపోయారు. గతంలో టి.ఆర్.యస్. పార్టీ వాళ్లు 2004వ సంవత్సరం సాధారణ ఎన్నికల్లో మాతో పాటు కలిసి పనిచేసినప్పుడు, వాళ్లు 26 స్థానాల్లో గెలుపొందారు. ఇప్పుడు వాళ్లు మీదగ్గరకు చేరారు కాబట్టి, పది సీట్లకు వారి సంఖ్య తగ్గిపోయింది. సి.పి.ఐ. పార్టీకి, I think, గతంలో ఎనిమిది సీట్లు ఉండేవి, ఇప్పుడు, ఎనిమిది వున్న ఆ సంఖ్య నాలుగుకు దిగింది. సి.పి.ఐ.(యం) పార్టీకి అంతకు ముందు పదో, పన్నెండు సీట్లో వుండేవి, ఇప్పుడు ఒక్కటైయిందండి. నీదగ్గరకు వచ్చిన ఏ ఒక్కరినైనా, భస్మాసురుడిలాగ చేసిపెడతావు కదా, చంద్రబాబు. ఎప్పుడైనా, ఎవరికైనా

కొంతగాకపోతే కొంతైనా మేలు చేసే అలవాటు నీకు లేదు. ఎక్కడైనా మంచి జరిగితే, మంచి జరిగిందని అక్నాలెడ్జ్ చేసే అలవాటు అసలే లేదు. దయచేసి కొంచెం మైండ్ సెట్ మార్చుకోవాలి చంద్రబాబు. కొంచెం పద్ధతులు మార్చుకుంటే, ఎప్పటికైనా కూడా నిన్నేమైనా ప్రజలు కొంత గాకపోతే కొంతైనా గమనించడానికి అవకాశం వుంటుంది. ఏదో ఇప్పుడైతే ఇంకా అక్కడే వున్నావ్. వచ్చే సారి అక్కడ కూడా లేకుండా, అసలు హౌస్ లోనే లేకుండా పోతావ్. జాగ్రత్తగా చేసుకో.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము -1)

MR. SPEAKER: I will just given an opportunity. All the remaining questions are deemed to have answered (అనుబంధము-1).

## సభా కార్యక్రమము
## (ప్రశ్న నెం.52(269)కి సంబంధించి)

ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి పేరు తీసుకున్నారు కాబట్టి, I am giving him an opportunity. Ashok Gajapathi Raju garu, ఇంకొక ..........

MR.P.ASHOK GAJAPATHI RAJU: Sir, this is an extraordinary situation Sir, The Leader of the opposition has been disseminated by name that's a different matter........

(Interruptions)

.Sir.. You are pleased to suspend some of our colleagues.

MR.SPEAKER: We were not pleased. They were obstructing the business in the House. That is the reason why,….

.

MR. P. ASHOK GAJAPATHI RAJU: From there, they are saying with pleasure. You have hurt them and I have also hurt them Sir.

MR. SPEAKER: No, No, See, it is only with heavy heart, we suspend any one, who is obstructing the House. No one here is pleased about that.

MR. P.ASHOK GAJAPATHI RAJU: Sir, I draw your attention to Kaul and Shakdar with Page 947, General Rules of Procedure, ''it is also not the practice for the Speaker to undertake an obligation not connected with his functions as such and which is susceptible to have leaving his conduct open to question''. Sir, I am very pained that you are suspending these colleagues of ours with pleasure, it is really painful Sir and in such an extraordinary situation. It is an imperative and necessary that you may kindly revoke the suspension.

(Interruptions.)

Sir, that power is available to you also in the proviso of 340. Sir, first of all, these extraordinary situations arose, because the Hon'ble Leader of the House decided to expand the answer to our question. We welcome a discussion on what he has brought. Sir, just as much as he has brought to the notice of the House, అధ్యక్షా, నేను కూడ మనవి

చేస్తున్నాను. నేను కూడ బయట, మా ★★ సత్యహరిశ్చంద్రుడు అని మాట్లాడినా కూడ, ఎవ్వరూ నమ్మేట టువంటి పరిస్థితి లేదు. బయట చిన్న పిల్లలు కూడా నమ్మరు.

MR. SPEAKER: It will not go on record.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, తమరిపై హౌస్‌లో పెద్ద బాధ్యత వుంది. ఈ హౌస్‌ను సక్రమంగా నడపడం మొదటి బాధ్యత. రెండవదే మిటంటే, Independence and freedom of our Legislator should never be curtailed. దాన్ని దృష్టిలో వుంచుకుని, తమరు హౌస్‌లో ప్రవర్తిస్తారని, ఈ కాంట్రొవర్సి స్‌లో దిగకుండా, ఈ మొనొలాగ్స్, ప్రత్యేకంగానే, మన గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో చేసినటువంటి ఈ మొనొలాగ్స్ వున్నాయే, దాని తరువాత తమరు చేసినటువంటి ప్రకటన ఏమిటంటే, ''Question hour is over'' అని అన్నారు.

MR. SPEAKER: Yes,

MR. P.ASHOK GAJAPATHI RAJU: I do not believe, that a Senior Legislator like Rajasekhara Reddy garu do not know the Rules. I do not believe that he is unaware of parliamentary practices. I fully feel that this House Question Hour is totally hijacked.

(Interruptions)

It was hijacked by the Leader of the House, which was a shameful thing. Sir, moreover, in the Governor's Address he gave you a notice that he will raise the Leader of the Opposition name, when he answers it. Have we given you such type of a notice? You are not communicated a notice in that absence of it. It is intentional to draw this House into pandemonium and to see that this House does not function independently and to the interest of the people. Sir, my request to you is, you may kindly direct him to behave as a Parliamentarian and you may kindly give him an opportunity to the Leader of the Opposition, to come up for the personal explanation as his name has been called umpteen times without notice, without information and also sir that you may revoke the suspension and invite our colleagues in .......

MR. SPEAKER: Without your request, I said that I will give an opportunity to the Leader of the Opposition. Rosaiah garu.

MR. P.ASHOK GAJAPTHI RAJU: Sir, you may kindly revoke the suspension and invite our colleagues in.

మిస్టర్ స్పీకర్: రోశయ్య గారు,

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, అశోక్ గజపతి రాజు గారు ఒక మాట చెప్పారు. సస్పెన్షన్‌ను రివోక్ చేయమని. సస్పెన్షన్ చేయడం ఉత్సాహాబరితం కాదు, కంటిన్యూ చేయాలని కాదు. సభను సజావుగా.........

(అంతరాయం)

అధ్యక్షా, సభను నిబంధనలకు అనుగుణంగా నడిపించుకునేదానికి ప్రయత్నం చేసే భాగంలోనే సస్పె న్షన్ తప్పు, ఉత్సాహాబరితం కాదు.

(అంతరాయం)

MR. SPEAKER: Please, Please, This is the problem. You put allegations, they will have to reply. You give running commentary, they will reply. ఇప్పుడు ఎవరైనా సరే, ఒక పద్ధతి ప్రకారం పోవాల్సి వుంటుంది. మీరు అలిగేషన్ చేసినప్పుడు, ఖచ్చితంగా గవర్నమెంట్ రిప్లై చేస్తుంది. ప్లీజ్, అందరూ కంట్రోల్ చేసుకోవాలి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులకు అందరికి కూడా నేను ఒకటి మనవి చేస్తున్నాను. మీరు మాట్లాడుతున్నప్పుడు నేను ఎప్పుడైనా నోరు విప్పి మాట్లాడినటువంటి సందర్భం వుంటే, నన్ను పర్మ నెంటుగా ఈ హౌస్ నుండి పంపించండి. ఏమి మర్యాద అండి ఇది? సార్, వారు సస్పెన్షన్‌ను రివోక్ చేయాలని కోరారు. ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. రివోక్ చేయమని నేను కూడా కోరుతూ వున్నాను. కానీ, ఒకటి అధ్యక్షా, ఇప్పుడు, అసలు క్వశ్చన్ అవర్‌ను ఎవరు డివియేట్ చేశారు? ఆలోచించండి. ఎక్కడి నుండి హైజాక్ జరిగింది. అసలు క్వశ్చన్‌తో సంబంధం లేని అనుభంద ప్రశ్నలు ఏ వైపు నుంచి వచ్చాయి? ఆ పరిస్థితి హౌస్‌లో ఎందుకు వచ్చింది. సహజంగా అది ఒక డిబెట్‌లోకి మారేటప్పటికి, ఇటువైపు నుండి కూడా మాట్లాడవ లిసి వస్తుంది. అందువల్లే తప్పు, క్వశ్చన్ అవర్‌ను క్వశ్చన్ అవర్‌గానే సభలో నడిపించుకుంటే, ఏ రకమైనటువంటి ఇబ్బందులు కలగవు.

(అంతరాయం)

అధ్యక్షా, నాలుగు నిమిషాలు కూడా ప్రశాంతంగా కూర్చోవడానికి సభ్యులు తయారుకాకపోతే, సభ ఎట్లా నడుస్తుంది.

(అంతరాయం)

కాదు, ఈ ★★ కూడా ఎట్లా గోపాలకృష్ణా రెడ్డి?

మ.12.30

4 నిముషాలు ప్రశాంతంగా మీరు కూర్చొనే దానికి మీరు తయారు కాకపోతే సభ ఎట్లా నడుస్తుంది. ఈ ★★ ఎందుకు గోపాలకృష్ణారెడ్డిగారు, ఈ సభలో ★★ వద్దు గౌరవ సభ్యులుగా కూర్చోవడం నేర్చుకోండి,మాట్లాడడం నేర్చుకోండి.

మిస్టర్ స్పీకర్: మోషన్ మూవ్ చేయండి సర్

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, సభను సజావుగా నడిపించమని కోరుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేత గురించి

I beg to move –

“That the suspension of
Sarvasri G. Muddukrishnama Naidu,
N. Amarnath Reddy,
Payyavula Keshav,

D.Umamaheswara Rao,
L. Ramana,
D. Narendra Kumar,
M.Narasimhulu and
Dr. Nagam Janardhana Reddy be revoked.”

MR. SPEAKER : Motion Moved. The question is –

“That the suspension of
Sarvasri G. Muddukrishnama Naidu,
N. Amarnath Reddy,
Payyavula Keshav,
D.Umamaheswara Rao,
L. Ramana,
D. Narendra Kumar,
M.Narasimhulu and
Dr. Nagam Janardhana Reddy be revoked.”

The motion was adopted and the suspension was revoked.

MR.SPEAKER : Running commentary from both sides is the problem.

## సభా కార్యక్రమము
## (ప్రశ్న నెం.52(269)కి సంబంధించి)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రాజేందర్‌గారు మీ అందరికి ఒక సలహా స్పీకర్‌గారి ద్వారా రాజశేఖరరెడ్డిగారు ఆ మాదిరిగా మాట్లాడకపోతే నేను గమ్మున కూర్చుంటాను. ఎవరిది తప్పో అపోజిషన్ పార్టీస్‌గా మీరు వున్నారు. ఈ హౌస్‌లో నేను ఏమి మాట్లాడాను, వారు ఏమి మాట్లాడినారు. మీరు వారు మాట్లాడిన దానికంతా సపోర్టు చేస్తామంటే నేను ఏమి చెప్పలేను. ఆయనది తప్పు అని ఖండించండి నేను గమ్మున కూర్చుంటాను నేను ఏమి మాట్లాడను. There is natural jusitce ఈ రోజు మెట్రో ఇస్యూపైన మాట్లాడినాము. మీరు రికార్డులోకి వెళ్లండి నేను మెట్రో నుంచి ఇంకొక వర్డు అయినా డివియేట్ అయినానా? ముఖ్యమంత్రిగారి మీద వ్యక్తిగత ఆరోపణలు చేశానా? లేకపోతే ఇంకొకరిపైన చేశానా? నేను చేసింది మెట్రోలో అవకతవకలు జరుగుతున్నాయని దానికి సమాధానం ఎంతవరకైనా చెప్పండి నాకు బాధలేదు. ముఖ్యమంత్రిగారు తిరిగి ఆవు కథ ప్రారంభించారు. ప్రతిరోజు ఆవుకథ రిపీట్ అవుతుంది ఈ హౌస్‌లో. అదే ఆవు కథ రిపీట్ చేశారు. నా మీద ఏమి మాట్లాడారో మీరు రికార్డులో చూశారు. రియల్‌గా నేను కూడా బాధపడుతున్నాను మీ పరిస్థితి చూసిన తరువాత పాపం. లీడర్ ఆఫ్ ద హౌస్ ఆ మాదిరిగా చేస్తే ఏమి చేయలేరు.

మిస్టర్ స్పీకర్: నా గురించి ఎవరికి బాధ పడవద్దు అండీ, మీరు అందరు ఈ హౌస్‌లో కోపరేట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీకు కోపరేషన్ ముఖ్యమంత్రిగారి దగ్గర నుంచి వస్తే అందరి దగ్గర నుంచి వస్తుంది.

మిష్టర్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు, లీడర్ ఆఫ్ ద అపోజిషన్ అందరు కోపరేట్ చేయాలి. ప్రాబ్లమ్ ఏమంటే ఎలగేషన్ మీరు చేశారు, వాళ్లు రిప్లయి ఇస్తారు, వారు ఎలిగేషన్ చేస్తే మీరు రిప్లయి ఇస్తారు. That is the problem here.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు ఛైర్‌లో కూర్చొన్న తరువాత ప్రజలందరు వాచ్ చేస్తున్నారు. ఇక్కడ నుంచి లైవ్ వెళుతుంది అందరు వాచ్ చేస్తున్నారు. మేము మాట్లాడింది సబ్జెక్టుపైన మాట్లాడాము. ముఖ్యమంత్రిగారు ఏమి మాట్లాడారో రాష్ట్రం అంతా వాచ్ చేస్తున్నారు. మేము మిమ్ములను కోరేది మీకు విస్తృతమైన అధికారాలు వున్నాయి. మేము చేసినప్పుడు చాలా గట్టిగా చెబుతున్నారు. అదే విధంగా ముఖ్యమంత్రిగారిని కూడా వారించి మీరు కంట్రోల్ చేయగల్గితే హౌస్ చాలా సజావుగా జరుగుతుంది. అంతవరకు ఈ హౌస్ సజావుగా జరగదు అని మాత్రం మీ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ హౌస్ జరగకుండా పోవడానికి ప్రధానమైన కారణం ఏకైక వ్యక్తి ఒకేఒక వ్యక్తి ఈ ముఖ్య మంత్రిగారు తప్ప ఇంకొకరు కాదు. వారు మాట్లాడినప్పుడు వ్యక్తిగతంగా మాట్లాడడం నేను కూడా విన్నాను. చాలా పర్సనల్‌గా వెళ్లారు. వాళ్లకి కూడా ఓపిక వుండాలి. చాలా పర్సనల్‌గా వెళ్లారు ఆయన, రాష్ట్రం అంతా కూడా రికార్డు విన్నారు.

MR. SPEAKER : Leader of the House and the Leader of the Opposition have to cooperate. Guidance of the Leader of the Opposition is very much required. The cooperation of every Member is required.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హైద్రాబాదు డెవలప్‌మెంటు గురించి మాట్లాడారు.ఒక్క మెట్రో అభివృద్ధి గురించి మాట్లాడమంటే మొత్తం హైద్రాబాదు గురించి మాట్లాడారు.

మిష్టర్ స్పీకర్:ఒక్క హైద్రాబాదు డెవలప్‌మెంటు గురించి ఇంకో రోజు పెట్టుకుందాము.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముందు ఇది అయిపోయిన తరువాత మళ్లీఒక రోజు పెట్టుకుందాము. ఆ రోజు ఆయన ఏమిటో, నేను ఏమిటో తేలిపోతుంది. ఈ ముఖ్యమంత్రిగారి పరిస్థితి చూస్తే రోడ్లులన్ని ఆయనే వెడల్పు చేశారు. భారత దేశంలో మొట్టమొదటిసారి ఒక సిటీలో ఎక్కడైనా రోడ్లు వెడల్పు అని వుంటే అది హైద్రాబాదు తప్ప ఎక్కడా అభివృద్ధి కాలేదు. అది తెలుగుదేశం పార్టీ తప్ప ఈ కాంగ్రెస్ పార్టీ కాదు. పార్కులు అభివృద్ధి చేయడమే కాకుండా మీ మాదిరిగా లీన్‌గా పోలేదు. కృష్ణకాంత్‌గారి పేరు పెట్టాము, వెంగళరావుగారి పేరు పెట్టాము, విజయభాస్కరరెడ్డిగారిపేరు పెట్టాము,కాసుబ్రహ్మానందరెడ్డిగారి పేరు పెట్టాము.పార్కులను డెవలప్‌మెంటు చేసింది తెలుగుదేశం పార్టీ ఇది కాదనలేరు రాజశేఖరరెడ్డిగారు. ఇంకొక ప్రక్క హైటెక్ సిటి కట్టింది తెలుగుదేశంపార్టీ, సైబరాబాదు సిటీ ఏర్పాటు చేసింది తెలుగుదేశంపార్టీ. ఐఆర్‌డిఎ అథారిటి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్టు, ఐ.ఎఫ్.సి.,ట్రిబుల్ ఐటి కాని ఇంకొక ప్రక్క బయోటెక్నాలజీ పార్కు కాని ఇవి అన్నీ తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీ. మీరు మర్చిపోతున్నారు. హైద్రాబాదులో బ్రహ్మాండంగా ఇంజనీరింగ్,మెడికల్ కాలేజిలు పెట్టి ఒక ఎడ్యుకేషనల్ సిటీ గా తయారు చేశాము. ఈ రోజు గాంధీఆసుపత్రిని,నిమ్సును అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే. మీరు చెప్పారు హుస్సేన్‌సాగర్,నెక్లెస్ రోడ్డు,బుద్ధిపూర్ణిమ,ఎన్‌టిఆర్ గార్డెన్, లుంబినిపార్కు కాని ఇవి అన్నీ చేసింది తెలుగుదేశం పార్టీనే. మీరు చేసింది లుంబినీ పార్కులోబాంబు పేలుళ్లు చేశారు. గోకుల్ చాట్‌లో బాంబు

పేలుళ్లు తీసుకొచ్చారు. మక్కా మసీదులోబాంబు పేలుళ్లు తీసుకొచ్చింది మీరే రాజశేఖర రెడ్డిగారు దాంట్లోనే మాత్రం అనుమానంలేదు. ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు ఆయన ఒప్పుకున్నారు చాలా సంతోషం అదే కాకుండా ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టు తీసుకొచ్చినా, కృష్ణానదీ జలాలు హైద్రాబాదుకు తీసుకొచ్చినా కడాన రికార్డు చూసివుంటే ముఖ్యమంత్రిగారు, మూసి నదిప్రక్షాళన కోసం ఎన్‌డిఎ గవర్నమెంటులో వాజ్‌పాయిగారు వచ్చినప్పుడు 400 కోట్ల రూపాయలతో పని ప్రారంభించింది తెలుగుదేశం పార్టీనే రాజశేఖరరెడ్డిగారు. మీ ప్రవర్తన చూస్తావుంటే మాకు అనుమానం వస్తుంది. గోదావరి నదీ జలాలకు 3,250 కోట్ల రూపాయలు కేటాయిస్తే దానికి ఖర్చు పెట్టింది 320 కోట్ల రూపాయలు.ఓల్డు సిటికి ఎన్నికలకుపోయే ముందు రెండు వేల కోట్ల రూపాయలు విలువ చేసే ఫౌండేషన్‌లు వేశారు. నిన్ననే ఓవైసీగారు చెప్పారు రెండు వేల కోట్ల రూపాయలకు రెండు వందల రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదని, ఆ ముఖ్యమంత్రిగారిని మీరు సపోర్టు చేస్తున్నారు. నిన్న హైద్రాబాదు ఎన్నికలు వున్నాయని అంటే 10 వేల కోట్లరూపాయలు ఫౌండేషన్సు వేశారు. ఈ ముఖ్యమంత్రిగారి ప్రవర్తన చూస్తావుంటే ఎలక్ట్రానిక్ మీడియాలో ఇస్తున్నారు. హైటెక్ సిటి నేనే కట్టాను, కృష్ణానదీ నీళ్లు నేనే తీసుకొచ్చాను. రోడ్డు,వెడల్పు నేనే చేశాను. సైబరాబాదు నేనే కట్టాను. ప్రజలు ఏ మారితే రేపో ఎల్లుండో చార్మీనారు కూడానేనే కట్టానని ఈ ముఖ్యమంత్రిగారు చెప్పే పరిస్థితి వస్తుంది. ముఖ్యమంత్రిగారు ఏమి బాధలేదు. సూర్యుడ్ని మీరే పుట్టిస్తున్నారు. గోల్కొండ కోట మీరే కట్టారు. కులీకుతిబ్‌షా టూంబ్సు మీరే కట్టారు. నిజాం కట్టించిన అసెంబ్లీ హాలును మీరే కట్టించారని చెప్పుకొనే పరిస్థితి వస్తుంది. మీకు ధైర్యం వుంటే మీకు శక్తి వుంటేఒక వైట్‌పేపరు పబ్లిష్ చేయండి చర్చ చేయడానికి నేను సిద్ధంగా వున్నాను. ఇక్కడే కాదు ఎక్కడైనా సరే . మొన్ననే ఇదే హౌస్‌లో మీరు ఒక మాట చెప్పారు ప్రతి ఒక్కసారి 100 రోజులైనదని మీరే రిమైండ్ చేస్తున్నారు. మీకు జ్ఞాపకం లేదని నేనే అడుగుతున్నాను. నిన్న అసెంబ్లీలో మాట్లాడేటప్పుడు రిఫరెండం గురించి మాట్లాడారు. మీ శైలజా నాథ్ మాట్లాడితే పొంగిపోయి రారాజు మాదిరిగా ఉప్పొంగిపోయి రిఫరెండం కోసం ముందుకు వచ్చారు రాజశేఖరరెడ్డిగారు మర్చిపోయారు. ఆ రోజు మాట్లాడుతూ బయటకుపోతే నేను పారిపోయానిఅన్నారు, మళ్లీ వచ్చి ఇదే మాట్లాడితే రోశయ్యగారు రాజ్యాంగంలో ఎక్కడ వుందని మాట్లాడుతారు. రోశయ్యగారు మీరు చెప్పండి ఇప్పుడు నేను సవాల్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి నమ్మకం వుంటే రిఫరెండముకు సిద్ధంగావున్నాము. రాష్ట్రం అంతా కావాలన్నా హైద్రాబాదు కావాలన్నా మేము సిద్ధంగావున్నాము.

మ.12.40

రోశయ్య గారూ, ఇప్పుడు కూడా నేను సవాలు చేస్తున్నాను. ముఖ్యమంత్రి గార్కి నమ్మకం ఉంటే, ఇప్పటికి కూడా మేము హైదరాబాదు కావాలన్నా, రాష్ట్రమంతా కావాలన్నా రిఫరెండమ్‌కు సిద్ధంగా ఉన్నాం. ఒకవేళ నేను రిఫరెండమ్‌లో ఓడిపోతే, నేను రాజకీయాల నుండి విరమించుకుంటాను. వారు రిఫరెండమ్‌లో ఓడిపోతే వారు రాజకీయాల నుండి శాశ్వతంగా విరమించుకుంటే ఏమీ బాధ లేదు.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబుగారూ, అలాంటి ఛాలెంజెస్‌ని చేయకండి. లీడర్ ఆఫ్ ద హౌజ్, ప్రతిపక్ష నాయకులైన మీరు మీ ఇద్దరి యొక్క అవసరం కూడా ఈ రాష్ట్రానికి, ఈ హౌజ్‌కు ఉంది. సబ్జెక్ట్‌ను డీవియేట్ చేయకండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేనొక్కడినే ఛాలెంజ్ చేయలేదు. ముఖ్యమంత్రిగారు కూడా ఛాలెంజ్ చేశారు. అధ్యక్షా, మమ్మల్ని కంట్రోల్ చేయడానికి మీరు కూడా ఈ హౌజ్‌కు అవసరం. నేను సబ్జెక్ట్ డీవియేట్ చేయడం లేదు. నేను సహజమైన న్యాయాన్ని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు గారూ తొందరగా కంక్లూడ్ చేయండి. బడ్జెట్‌కు ఇదే ఆఖరి రోజు. ప్లీజ్ త్వరగా కుంక్లూడ్ చేయండి. మీకు కావాలంటే ఒక రోజంతా హైదరాబాద్ గురించి చర్చ పెట్టుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఒక రోజంతా హైదరాబాదు మీద, ఒక రోజంతా ముఖ్యమంత్రి గారి ఆస్తులు మరియు నా ఆస్తులు, వారు రాజకీయం ఏవిధంగా చేశారో, నేను రాజకీయం ఏవిధంగా చేశానో అనే అంశంపై కూడా చర్చ పెట్టండి. చర్చకు నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. చర్చకు నేను సిద్ధంగా ఉన్నాను.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎంత తెలివైన వ్యక్తంటే, పేపర్లో ఎక్కువ పబ్లిసిటీ వస్తుంది కాబట్టి. మన ముఖ్యమంత్రిగారు సాక్షాత్తూ సాక్షి పేపర్నే అవినీతితో పెట్టారు. ముఖ్యమంత్రి గారు మరొక పక్క సాక్షి టి.వి కూడా పెట్టారు. అంటే భారతదేశంలోని ఏ రాష్ట్రంలో, ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా, తన డబ్బులతో పేపర్ పెట్టిన ఘనత, ఈ ముఖ్యమంత్రిదే తప్ప మరొకరికి లేదు. నాకు అటువంటి అవసరం లేదని, ముఖ్యమంత్రిగారు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రపంచమంతా వారిని గుర్తించారని, ఇతర రాష్ట్రాల వారు వారి గురించి మాట్లాడుతున్నారని, ఈ రాష్ట్రంలో వారి గురించి మాట్లాడడం లేదని ముఖ్యమంత్రి గారంటున్నారు. రాజశేఖర రెడ్డిగారూ, 1996 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో, వారికి 26 సీట్లు వచ్చాయనే విషయం వారు మరచిపోయారు. 1999 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో, వారికి 90 సీట్లు కూడా రాలేదు. 1994 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో, వారికి ప్రతిపక్షం హోదా కూడా రాని విషయాన్ని రాజశేఖర రెడ్డి గారు మరచిపోకూడదు.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు గారూ, మీరు సబ్జెక్ట్ నుండి డీవియేట్ అవుతున్నారు. మీరు ఇటువంటి డిస్కషన్స్‌ని ఇంకొక రోజు పెట్టుకోండి. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అని మీ పేరు చెపితే, మీకు అవకాశం ఇచ్చాను. త్వరగా కంప్లీట్ చేయండి. ఈ రోజు బడ్జెట్ డిస్కషన్ కూడా ఉంది. రెండు నిముషాలలో మీ ప్రసంగాన్ని ముగించండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, 15 నిముషాలలో నా ప్రసంగాన్ని ముగిస్తాను. ముఖ్యమంత్రిగారు తన ప్రసంగంలో మిగిలిన పార్టీల గురించి మాట్లాడారు. 1994 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో, తెలుగుదేశం పార్టీ మరియు కమ్యూనిస్టు పార్టీ కలిసి ఉంటే సిపిఐకు 19 సీట్లు, సిపిఎమ్‌కు 16 సీట్లు వచ్చాయి. మొత్తం 35 సీట్లు సిపిఐ, సిపిఎమ్‌కు వచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే. కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎమ్ పార్టీలు కలిసి ఉంటే మొత్తం ఆ పార్టీలకు 16 సీట్ల కంటే ఎక్కువ రాలేదు. గతంలో ముఖ్యమంత్రి గారు పదే, పదే వర్షాల గురించి మాట్లాడేవారు. వరుణ దేవుడు ముఖ్యమంత్రిగారి పార్టీలో ఉన్నారని పదే, పదే చెప్పారు. కృత్రిమ వర్షాల విషయంలో కూడా వారు అవినీతి చేశారని, వరుణ దేవుడి పేరిట

కూడా అవినీతి జరుగుతోందని, వరుణ దేవుడు కూడా పారిపోయి రాష్ట్రంలో కరువు వచ్చే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితికి కూడా వారు సమాధానం చెప్పవలసి ఉంది. రాజకీయాలలో అందరూ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ప్రకృతిపరంగా, సహజసిద్ధంగా జరిగే అంశాలకు అంతా వారి మాయే అని, జరగకపోతే కూడా వారి మాయే అని వారు మాట్లాడటం కరెక్ట్ కాదు. మంత్రి గారు మేఘమధనం గురించి మాట్లాడారు. మేఘ మధనం వల్ల డబ్బులు కురుస్తున్నాయి తప్ప వర్షం మాత్రం కురిసే పరిస్థితి లేదు.

ముఖ్యమంత్రి గారు మాట్లాడితే, రెండు ఎకరాలని మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారూ, 2004 సంవత్సరం నుండి మీ ఆస్తులెంత? అవన్నీ ఏ విధంగా వచ్చాయి? మేము అధికారంలోకి ఏ విధంగా వచ్చాం అనే అంశాలన్నింటినీ, సిటింగ్ జడ్జ్ ద్వారా ఎన్క్వయిరీ చేయించమని వారిని పదే పదే, నేను డిమాండ్ చేసినా వారు ఎందుకు పారిపోతున్నారు? ఇక్కడున్న నాయకులందరిలో నీతి, నిజాయితీ ఉండాలి. ట్రాన్స్‌పరెన్సీ ఉండాలి. 2004 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ వారు అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేశారో, సాక్ష్యాధారాలతో సహా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు, ప్రైమ్ మినిస్టర్‌కు ఇచ్చాం. నేను ఎప్పుడు మాట్లాడినా, వారు సబ్జెక్ట్ నుండి డీవియేట్ చేయాలనుకుంటున్నారు. వారు కావాలని ఎదురుదాడి చేసి సబ్జెక్ట్ నుండి తప్పించుకోవాలనుకుంటున్నారు. అయినా నాకు బాధ లేదు. ఈ రోజు కూడా నేను ఇవన్నీ బాధతో చెబుతున్నాను. సబ్జెక్ట్ డీవియేట్ చేయాలని నా ఉద్దేశ్యం కాదు. హౌజ్‌లో నేను లేచినా, లేచి నిలబడకపోయినా నన్ను విమర్శించడమే వారు పనిగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. ఒక ప్రక్క ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కందిపప్పు కేజి 100 రూపాయలకు అమ్ముతోంది. రాష్ట్రంలో కరువు విపరీతంగా ఉంది. అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు. కరెంటు లేక రైతులు, పేదవారు సతమతమవుతున్నారు. ఇందిరమ్మ బిల్లులో పూర్తిగా అవినీతి జరిగింది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి జరుగుతోంది. దయచేసి సబ్జెక్ట్‌ను డీవియేట్ చేయొద్దని వారిని నేను కోరుతున్నాను. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం వారిని ముందుకు రమ్మని, ఆ విధంగా వారు చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఒక బాధ్యత గల పార్టీగా, వారికి పూర్తిగా సహకరిస్తామని, మీ ద్వారా ముఖ్యమంత్రి గార్కి మరియు రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, సభ అసలు అజెండాను, అసలు సమస్యను వదిలిపెట్టి ఎక్కడెక్కడికో తిరుగుతోంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ప్రధాన ప్రతిపక్షం వారు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు? వారిని నేను ఏమీ అనలేదే. మా పార్టీ సభ్యులు వెనుకనుండి మాట్లాడుతుంటే, వారిని మాట్లాడవద్దని నేను రిక్వెస్ట్ చేశాను. ప్రధాన ప్రతిపక్షం వారిని నేను ఏమీ అడగలేదు. అయినా, వారికి నోటికి హద్దూ, పద్దూ లేకుండా ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటారు. వారి నాయకుడు మాట్లాడుతున్నా మాట్లాడతారు. మేము మాట్లాడుతున్నా మాట్లాడతారు. స్పీకర్ గారు మాట్లాడుతున్నా వారు మాట్లాడతారు. ఆ విధంగా మాట్లాడటం వారికి మంచి పద్ధతి కాదు. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నాయకుడిగా మాట్లాడిన చివరి మాటలను నేను అప్రిషియేట్ చేస్తున్నాను, ఆహ్వానిస్తున్నాను. శాసనసభా సమావేశాలు ప్రారంభం కావటానికి ముందు, మీట్ అయిన సందర్భంలో కాని, తర్వాత సభ్యులంతా మీట్ అయిన పలు సందర్భాలలో, ఈ అంశాలన్నింటినీ ఒకటి తర్వాత

ఒకటి చర్చకు తీసుకుందాం అని సభ్యులందరం అంగీకరించాం. కాని, అంగీకరించిన పద్ధతిలో చర్చ జరగడం లేదు. వారు మొట్టమొదట్లో ప్రశ్నకు, ఉప ప్రశ్న వేసే సందర్భంలో డైరెక్ట్‌గా కాకుండా కొన్ని ఇతరత్రా మాటలు మాట్లాడారు. వారు అడిగిన విషయాలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఏర్పడి ముఖ్యమంత్రిగారు ఎక్కువగా జవాబు చెప్పారు. చంద్రబాబుగారు మాట్లాడితే రిఫరెండమ్ అంటున్నారు. అధ్యక్షా, నెలా పదిహేను రోజులకు, రెండు నెలలకు ప్రజలిచ్చిన తీర్పును తిరస్కరించి, అపహాస్యం చేసి రిఫరెండమ్ పెట్టుకుంటామా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, రెండు మాసాలకు ఒకసారి రిఫరెండమ్ పెట్టుకోవడం పద్ధతి కాదు. ప్రజాస్వామ్యం పట్ల, ప్రజల తీర్పు పట్ల అందరూ కూడా గౌరవప్రదంగా ఉండాలి. మమ్మల్ని ప్రతిపక్ష సభ్యులుగా కూర్చోమన్నప్పుడు మేము అక్కడ కూర్చున్నాం. ప్రజలు 28 స్థానాల్లోనే మమ్మల్ని గెలిపించినప్పుడు, ఆ 28 స్థానాలతోనే మేము అక్కడ కూర్చున్నాం కాని, 29 స్థానాలు మాకు కావాలని మేము అడగలేదు. ప్రజలు ఇప్పుడు వారిని అక్కడ కూర్చోమన్నారు. ఇంకా వారు అక్కడ నాలుగు సంవత్సరాల, పది మాసాలు కూర్చోవాలి. వారు కొంచెం ఓపిక పట్టాలి. వారికి మరీ తొందరపాటు వద్దు. తర్వాత ప్రజల తీర్పు మళ్లీ ఉంటుంది. ప్రధాన ప్రతిపక్షం వారిని ఇక్కడికి పంపిస్తారా? లేక అక్కడ కూడా కాకుండా ఇంకొంచెం వెనక్కు వెళ్లి కూర్చోమంటారో అది ప్రజల చేతుల్లో ఉంటుంది.

మ.12.50

నేను కోరేది ఒకటే, సభని సభగా నడుపుకుందాం. హుందాగా నడుపుకుందాం. కార్యక్రమాలు నడుపుకుందాం. ప్రజా సమస్యలకు ఈ వేదికను చర్చావేదికగా చేసుకుందాం. దయచేసి, అందరం కూడా బాధ్యత తీసుకుందామని మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ .. ..

( ఈ దశలో ప్రతి పక్షాల నుంచి పలువురి సభ్యులు లేచి అభ్యంతరాలు చెప్పారు. అంతరాయం)

శ్రీ కె. చిరంజీవి : థేంక్యూ. అధ్యక్షా, ఇన్ని సంవత్సరాలూ తెర మీద నేను నటిస్తూ వుంటే ప్రేక్షకులు చూసే వారు, ఆనందించేవారు. ఇప్పుడు నేను ప్రేక్షక పాత్ర వహిస్తున్నాను, అటూ ఇటూ డ్రామా జరుగుతూ వుంటే, అటూ ఇటూ వారిద్దరూ నటిస్తూ వున్నట్లుంది. అంటే, వారు మాత్రమే ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులైనట్లూ, మేమంతా గెస్టులుగా వచ్చినట్లూ ఉంది. This is too much. ఇది ఎటు పోతోంది? ఫుల్‌స్టాప్ లేకుండా పోతోంది. ఇక్కడ న్యాయాన్యాయాలు చర్చించేటంత అనుభవం నాకు లేదు. కామన్‌సెన్స్‌తో చూస్తే మాత్రం ఎక్కడా హద్దూ పద్దూ లేకుండా, మాట పట్టింపులతో మాత్రం పోతూ వుంది. ప్రజా సమస్యల గురించి మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది ఎక్కడ స్టార్టయింది? మెట్రో రైల్ గురించి స్టార్టు అయింది. అక్బరుద్దీన్ గారు చాలా సెన్సిబుల్‌గా మాట్లాడేరు. చాలా సెన్సిబుల్ క్వశ్చన్సు వేశారు. దానికి మంత్రివర్యులు చాలా చక్కగా సమాధానం చెప్పుకుంటూ వచ్చారు. ఎక్కడికక్కడ అడ్వాంటేజ్ తీసుకుని, అపోజిషన్ లీడరు గారు గాని, ఫ్లోర్ లీడరు గారు గానీ ఎన్నికల ప్రచారం లాగా ఈ అసెంబ్లీ హాలును వాడుకుంటున్నారని సుస్పష్టంగా కనిపిస్తోంది. అది కూడా గ్రేటర్ హైదరాబాదు ఎన్నికల్ని దృష్టిలో వుంచుకుని చేస్తున్నట్లు కనిపిస్తోంది. దయచేసి అది కాదు కావలసింది, ఆ రకంగా ఈ సభను గాని, ఈ హౌసును గాని వాడుకోవద్దని, ప్లీజ్, క్వశ్చనవరును సజావుగా నడిపించేలా పూనుకోవాలని నేను భావిస్తాను.

అలాగే సస్పెండ్ చేయడం అనేది, నిజంగా న్యాయబద్ధంగా అనిపించలేదు. సస్పెన్షన్ అనేది ఏదీ లేక, అదుపు తప్పిన పరిస్థితులలో చేయాలి తప్ప, ఈ మాత్రం దానికి, పెద్దలు, అనుభవం ఉన్నవాళ్లు కాస్త సంయమనం పాటించి వుంటే బాగుండేదని అనిపించింది. అయినా వారు పెద్ద మనసుతో వెంటనే రివోక్ చేసి మళ్లీ వాళ్లను ఆహ్వానించినందుకు వారి అనుభవానికి, పెద్ద మనసుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ సిటీలో ఎవరు ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసు. తెలిసిందే మళ్లీ మళ్లీ చెప్పడం, చరిత్రని పునరావృతం చేసుకోవడం వ్యర్థమని తెలియజేస్తూ, ఇక మీదట ఎలా జరగాలి, మా లాటి వారికి అవకాశాలు ఎలా రావాలి, మేము కూడా ఆథరైజ్డ్‌గా ఎన్నిక కాబడి వచ్చినవాళ్లమే గాని, గెస్టులుగా వచ్చి కూర్చోలేదు. ఇక్కడ మాకు అవమానం కూడా జరుగుతోందన్న భావం మిత్రపక్షాలలో కూడా వుంది. దయచేసి మీరు బ్యాలెన్సు చేయాలి. ఆ ఇద్దరూ పెద్దవాళ్లు ఇద్దరూ కూడా ముఖ్యమంత్రులుగా ఏలినవాళ్లు. ఇప్పుడు ముఖ్యమంత్రి గా ఒకరున్నారు. వారికి మాత్రమే మీరు అవకాశం ఇస్తూ వుంటే అది న్యాయం కాదు. మమ్మల్ని కూడా సమదృష్టితో చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : తప్పకుండా. తప్పకుండా.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఈ సభ నడుస్తున్న తీరు చూస్తే, బాధే కాదు, కొత్త సభ్యులకు కూడా సిగ్గేస్తోంది. రెండవది, మేము వచ్చింది ప్రజా సమస్యల గురించి చర్చ జరిగి, వాటి పరిష్కారం జరగడం కోసం. ఈ దాడులు ప్రతి దాడులు గత 5 సంవత్సరాల నుంచి చూస్తున్నాం. ఈవేళ మేము ఆశించింది ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని. దీనికోసం మేము కామ్‌గా కూర్చుంటే, మమ్మల్ని ప్రేక్షక పాత్రకు పరిమితం చేసి, వారిని ఎలవ్ చేసే పద్ధతి ఎంతవరకూ న్యాయమో మీరే ఒకసారి సభాపతిగా ఆలోచించాలి.

ఈ రోజు కరువు కాటకాలతో పంటలు ఎండిపోయి, రైతులు కన్నీరు పెడుతూ వుంటే ఆ సమస్యా పరిష్కారానికి చర్చ జరగాలి అధ్యక్షా. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటే వారిని పట్టించుకున్న పాపాన పోలేదు అధ్యక్షా. ఈవేళ పొద్దున్న చర్చకు వచ్చిన దాని మీద మీరు రూలింగు ఇవ్వాలి అధ్యక్షా. గిరిజన ప్రాంతాలలో అనేకమంది రోగాల బారిన పడి చనిపోతూ వుంటే, వాళ్ల గురించి చర్చించడం లేదు అధ్యక్షా. గల్ఫ్ ప్రాంతంలో అనేకమంది చనిపోతే, వారి డెడ్‌బాడీలను తెచ్చే దిక్కు కూడా లేదు అధ్యక్షా.

మైక్ ఇవ్వండి అధ్యక్షా. మమ్మల్ని మాట్లాడవద్దంటే వెళ్లిపోతాం. ఎంతమంది ఉన్నారన్న సంఖ్య కాదు. ఎవరు ప్రజల గురించి మాట్లాడుతున్నారన్నది ముఖ్యం. పొద్దున్న ఏం జరిగింది? వారు మాట్లాడేరు. ఆ సబ్జెక్టుకు సంబంధించి చర్చ జరగాలి. కాని డీవియేట్ అయింది గౌరవ ముఖ్యమంత్రి గారు. దానికి ప్రత్యుత్తరం ఇచ్చింది వీరు.

అధ్యక్షా, మీరు చెప్పేరు, గౌరవ మంత్రి గారు చెప్పేరు – ప్రొటెస్టు చేయడం అనేది రూల్సులో లేదు అని. ప్రొటెస్టు చేసి బయటకు పోయేక రావడానికి కూడా రూలు లేవు అన్నారు. ఎందుకు సస్పెండు చేయాల్సి వచ్చింది. అది గౌరవ సభ్యుల హక్కు అధ్యక్షా. ఇంతకన్న హక్కు ఉన్న ప్రాంతం వేరే ఎక్కడుంది అధ్యక్షా. ఈ

రోజు సస్పెండు చేసి, సభ్యుల హక్కులను కాల రాశారని మేము ఫీలవుతున్నాం అధ్యక్షా. దయచేసి, రాబోయే కాలంలో అయినా అందరి సభ్యుల యొక్క గౌరవాన్ని, హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

**SRI AKBARUDDIN OWAISI** : Sir, whenever we come forward to speak, we will be asked to dispense with the past. But Sir, I am not leveling allegations against anybody, but I am only seeking clarification against a point which is not yet been answered by the Minister.

Sir, when a company came forward stating that it will give you Rs.33,000 crores after 3 years, why was the whole financial health of the company has not been verified ? If the Government would have taken a little care on that front, the Metro Rail Project has not been delayed in our State. Secondly, the Chief Minister has spoken about the Outer Ring Road. No doubt Sir, Outer Ring Road is a very beautiful road. But at the same time, we should also keep in mind one thing. In the Outer Ring Road, Part 12.02 to 12.7 and 108 to 212 were given to MAYTAS. What was the progress made with regard to that? In Godavari Water Project, works were sanctioned to MAYTAS. What has happened to that? I would like to know it from the Government.

Sir, another thing I would like to clarify is that the Leader of the Opposition had stated that he has done so much to old city and to the minorities, but the Congress Government has done nothing. Sir, I want to set the record straight. I would like to go on record and remind my Hon'ble friend that when he was the Chief Minister he had paid visits to old city, not once, twice but 23 times, but it was not translated into any tangible achievement. When he spelt out his achievements, he never made a mention about old city. But Sir, the Hon'ble Chief Minister Sri YS Rajasekhar Reddy had visited the old city only three times, but he gave Rs. 2,000 crores package to the old city, out of which 40% of the works have already been completed. With regard to revamping of drainage

system in the old city, Rs.800 crores have been released, out of which Rs.100 crores has already been spent.

Sir, whatever the old city has got, it got during the time of Congress Party Government. We have got flyovers out of which three have been already completed. Rs. 25 crores underground cabling system work was taken up in the old city. 11 sub-stations have been erected and an overhead tank has been constructed. Another 9 overhead tanks have been sanctioned which incur an expenditure of Rs. 71 crores. Laying of new water pipeline in old city was taken up with Rs.36 cores. Sir, Fab City has been sanctioned in old city during the present Chief Minister's time. Gem and Jewellery park has also been sanctioned.

Sir, having set the record straight, through you, I would like to clarify one thing. Wherever credit is due, we praised the Government for its achievements and wherever criticism was supposed to be offered, we never hesitated to point it out. Sir, AIMIM party always played the role of constructive opposition. Sir that was the reason why, from 5 we have increased our strength to 7 and are confident to increase the same to 14 during the next elections.

మ. 1.00

శ్రీ జి. మల్లేష్ : అధ్యక్షా, ఈ రోజు శాసనసభ జరుగుతున్న తీరుని ప్రజలందరూ గమనిస్తున్నారు. పాలక, ప్రతిపక్ష నాయకులకే మీరు సమయాన్ని ఇస్తున్నారు. మీ విషయంలో ఎటువంటి లోపం లేదు. కానీ ఆ రెండు పార్టీల వారికే ఎక్కువ అవకాశాలు ఇవ్వడం వల్ల శాసనసభ సమయం వృధా ఔతోంది. 'మైటాస్' కంపెనీ 'మటాష్' చేసే కంపెనీ అని తేలిపోయిన తరువాత మీరు విత్‌డ్రా చేశారు. మన రాష్ట్ర రాజధానికి సంబంధించిన విషయాలపై చర్చ జరగాల్సిందే. ప్రశ్న వేసిన సభ్యుల కంటే, ఎక్కువ మంది సభ్యులకు మాట్లాడడానికి మీరు అవకాశం కల్పించారు. ఎందుకంటే ఇది శాసనసభ ప్రాపర్టీ. తప్పు లేదు. రాష్ట్రంలో ముఖ్యమైన సమస్యలు ఎన్నో ఉన్నాయి. రాజశేఖరరెడ్డి గారు, చంద్రబాబునాయుడు గారు చాలా అనుభవజ్ఞులు. వారు రేపు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌కి ఎన్నికలు వస్తున్నాయన్న ఉద్ధేశ్యంతో వారు ఈ రోజు ఈ విధంగా మాట్లాడడం సబబుగా లేదు. ఈ రోజు ఈ 'మ్యాచ్ ఫిక్సింగ్' కి మీరు సహకరిస్తున్నారేమో అన్న భావన ప్రజలకు కలుగుతోంది. ఇది మ్యాచ్ ఫిక్సింగే. మీరు సభా సమయాన్ని వృధా చేయడానికి మీరు పరోక్షంగా సహకరిస్తున్నారా అనే మాదిరిగా ప్రజలు అర్ధం చేసుకొనే అవకాశం ఉంది. కృష్ణా గోదావరి బేసిన్‌కి సంబంధించిన గ్యాస్ నిక్షేపాల సమస్యలు ఈ రోజు ఉన్నాయి. ఈ విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను

కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముఖ్యమంత్రి గారు వారంతట వారే స్పందించి, తీర్మానం పెట్టాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో కరువు సమస్య ఉంది. అలాగే ఓపెన్ కాస్ట్ మైనింగ్ సమస్య ఉంది. పేదరికంతో బాధపడే ప్రజల సమస్యలు ఉన్నాయి. వీటిపై చర్చించాల్సింది పోయి, సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు. ఒక నాటకీయ ఫక్కీలో రెండు గంటల సేపు సభ్యులను సెస్పండ్ చేయడం, మళ్లీ సస్పెన్షన్‌ని ఎత్తివేయడం ఇదంతా మంచిది కాదు. మీరు ఆలోచించి సభా సమయం వృధా కాకుండా సభను నడిపించాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, మెట్రో రైల్ ప్రాజెక్టుకి సంబంధించి చర్చిస్తూ, హైదరాబాద్ సిటీకి సంబంధించిన డెవలప్‌మెంట్ యాక్టివిటీల విషయానికి వచ్చి, గత ఐదు సవంత్సరాలుగా వారేమి చేశారు, ప్రతిపక్షనాయకులుగా చంద్రబాబునాయుడు గారు ఏమి చేశారు అన్న విషయాలు ఇప్పుడు ఇక్కడ చర్చకు రావడం జరిగింది. ఇటీవల ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌లో పర్యటిస్తూ, కొన్ని పత్రికా ప్రకటనలు చేశారు. హైదరాబాద్‌ని సింగపూర్, షాంగై సిటీగా చేస్తామని అన్నారు. అందులో చార్మినార్ కూడా.... వారే ఫొటో వేసుకొన్నారు. ఈ రోజు ప్రధానంగా, ఎమ్.ఎమ్.టి.ఎస్. మొదటి దశ పూర్తి అయిందన్నట్లు అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చుకొన్నారు. ఎమ్.ఎమ్.టి.ఎస్. ఎవరు ఇచ్చారు? కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చేసిందా అని అడుగుతమన్నాను.

ఎమ్.ఎమ్.టి.ఎస్. రెండవ దశ పనులు చేపట్టాలని మేము ముఖ్యమంత్రి గార్కి మెమోరాండం ఇచ్చాము. వారితో మాట్లాడుతామన్నాము. అయినా ఎమ్.ఎమ్.టి.ఎస్. రెండవ దశ మీరు పూర్తి చేయకుండా, మొదటి దశ మీరు పూర్తి చేసుకొన్నట్లు అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చుకొన్నారు. కేంద్రంలో వాజ్‌పేయి గారి ప్రభుత్వం ఉన్నప్పుడు వారు ఇచ్చిన పథకం ఇది. అలాగే వాజ్‌పేయి గారి ప్రభుత్వం కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించేందుకు గాను నాలుగు వందల కోట్ల రూపాయలు 'హడ్కో' ద్వారా ఇవ్వడం వల్ల, కృష్ణా జలాలను తీసుకువచ్చామని తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌కి సంబంధించిన మంచినీటి సమస్య పరిష్కారానికి మూడవ దశ క్రింద పనులు చేపట్టాలని అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని ఈ సిటీలో ఉన్న ఎమ్.ఎల్.ఏ.ల మందరం కలిసి డి.ఆర్.సి. మీటింగ్‌లో పార్టీలకు అతీతంగా అందరం కోరి, తీర్మానం చేసినా ఇంత వరకు మూడవ దశ చేయ లేదు. మీరు గోదావరి జలాలను తెప్పిస్తామని చెప్పి జి.ఓ.603ని విడుదల చేశారు. 1998లో ఈ జి.ఓ.వచ్చింది. ఆ జీ.ఓ ప్రకారం 2008-09 సంవత్సరంలో రూ. 778 కోట్లు ఇస్తామని అన్నారు. ఒక్క స్టేట్ గవర్నమెంట్ తప్ప, సెంట్రల్ గవర్నమెంట్ మునిసిపల్ కార్పోరేషన్‌లు. గత బడ్జెట్‌లో ఒక్క నయా పైసా రాలేదు. ఈ సంవత్సరం రూ.1471 కోట్లు గోదావరి జలాలను హైదరాబాద్‌కి తీసుకురావడానికి ఇస్తామని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ప్రభుత్వం రూ.501కోట్లు ఇచ్చామని చెప్పింది. కానీ రూ.250 కోట్లు మాత్రమే ఇచ్చారు. మునిసిపల్ కార్పోరేషన్ నుండి రూ.576 కోట్లు...జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో మునిసిపల్ కార్పోరేషన్‌కి ఉంది. ఎక్కడ నుండి తెచ్చిస్తారని అడుతున్నాను. చేసినటువం టి పనులకు బిల్లులు చెల్లించలేకపోతే కాంట్రాక్టర్లు పనులను ఆపేస్తున్నారు. ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో కార్పోరేషన్, ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను. ఇది షాంగై సిటీనా, సింగపూర్ సిటీయా ఈ రోజు మీరు తేల్చాలి.

మ. 1.10

అధ్యక్షా, ఈ రోజు ఈ హైదరాబాదులో ఎంత మంది బి.సి. లు వున్నారు? మీరు వారికి ఏమి చేశారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఈ రోజు స్టేట్ గవర్నమెంటు నార్మల్ స్కీములో, ఇది

గవర్నమెంటు రికార్డండీ. బిసి లకు సంబంధించిన సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కింద 23 మందికి ఈ ప్రభుత్వం లోన్సు యివ్వడం జరిగింది. అది 2003-04 లో యిచ్చారు. హైదరాబాదు నగరంలో ఎన్ని లక్షల మంది బి.సి.లు వున్నారు అధ్యక్షా? అందులో 27 మందికి లోన్సు యిచ్చారు. అదే విధంగా 2006-07 లో ఈ ప్రభుత్వం 109 మందికి,2007-08 సంవత్సరంలో 61 మందికి ఈ లోన్సు యిచ్చారు. ఈ రోజు హైదరాబాదులో 32 శాతం మైనారిటీస్ వున్నారు. ఈ రోజు బ్యాంక్ లోన్సు ఎంతమందికి యిచ్చారు.?

MR. SPEAKER: Let us have a discussion later on. Now Ranga Reddy garu.

(INTERRUPTIONS)

You are not helping me in any way. You are only aggravating the situation.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నగరంలో, మంచి నీటి సమస్య కాని, రేట్ల సమస్యే కాని, చివరకు వరదలు వస్తే మంత్రులు బోట్ షికారు చేశారు అధ్యక్షా. ఫొటోలు తీయించుకున్నారు తప్ప మరోటి కాదు. ఇది షాంగాయ్ సిటీనా? సింగపూర్ సిటీనా అన్నది, చంద్రబాబు నాయుడు గారు చేసినా గానీ, రాజశేఖర రెడ్డి గారు చేసినా గానీ హైదరాబాద్ నగర ప్రజల యొక్క వాస్తవ దృక్పథానికి ఆలోచన చేసి, ఈ రోజు హైదరాబాదు నగరాన్నిలో అభివృద్ధి దిశగా తీసుకుపోవాలి తప్ప మరొకటి కాదు.

మిస్టర్ స్పీకర్ : ఇది స్పీచ్ కాదు. You have to talk on Budget. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను అడిగేది, వాస్తవంగా హైదరాబాదు నగరంలో మీరు హైటెక్ సిటీ వేసినా, లేకపోతే ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు తెచ్చినా, లేదా ఎక్స్‌ప్రెస్ వే తెచ్చినా ఈ రోజు హైదరాబాదు ప్రజల కష్టాలు ఒకసారి చూడాలని కోరుతున్నాను. ఈ రోజు వారు ట్రాఫిక్‌తో నరకయాతన పడు తున్నారు. బాంబులు పడి చస్తున్నాము. 14 మంది చనిపోయారు. హైదరాబాదు పరిస్థితిని దృ ష్టిలో పెట్టుకుని దానిని అభివృద్ధి చేయాలి. మీ రెండు పార్టీలూ హైదరాబాదు ప్రజలను బలి చేయ కూడదనిచెప్పి, ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు బడ్జెట్ అనేది 5 రోజులలో పూర్తి చేసుకోవాలని బి.ఎ.సి.లో తెలియజేశారు. ఇప్పటి వరకూ నాలుగు పార్టీల వాళ్లం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 6వ రోజుకు వచ్చేశాము. తర్వాత, గొప్ప నాయకులు, చరిత్ర ఉన్న వారు, బాగా అనుభవం ఉన్న వారు అన్ని సమస్యల మీద అవగాహన ఉన్నటువంటి పెద్దలు అప్పుడప్పుడు ఒకరి మీద ఒకరు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఒకరి చరిత్ర ఒకరు, ఒకరి ఆస్తులు ఒకరు సభలో చెప్పు కుంటున్నారు. అలా చెప్పుకోవలసిన అవసరం లేదు. ఎవరి గొప్పదనం ఏమిటో, ఎవరి చరిత్ర

ఏమిటో, ఎవరేం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు, ఆలోచిస్తున్నారు. కాబట్టి ఇలా పదే పదే చెప్పుకోవలసిన అవసరం మన పెద్ద నాయకులకు లేదు. దానిని ప్రజలు నిర్ణయిస్తారు. మన గొప్పదనాన్ని గురించి మనం చెప్పుకోనక్కర లేదు. ఎవరైనా సరే. ఇప్పుడు చిన్న పార్టీలకు సంబంధించిన వాళ్లం ఒక సీటో, రెండు సీట్లో, మూడు సీట్లో, నాలుగు సీట్లో వచ్చి, ఇక్కడకు వచ్చాం. అలా ఒకటి రెండు మూడు సీట్లు వచ్చిన వాళ్లం ఇక్కడ కూర్చోకూడదా, మాట్లాడకూడదా? అప్పుడప్పుడు కొంచెం బాధపడే విధంగా కూడా వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అందరికీ నిజంగా చిత్తశుద్ధి వుంటే, ఈ సారి ఎన్నికలలో అందరం ప్రమాణం చేసి, ఎవరూ ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా నిజాయితీగా వోట్లు వేయమని ప్రజలకు చెబుదాం. ఎవరికెన్ని సీట్లు వస్తాయో అప్పుడర్థం అవుతుంది. దానికి రెడీయా? దానికి రెఫరెండం పెట్టమనండి. ఈవేళ ఇక్కడ గెలిచిన వాళ్లంతా ఏదో గొప్పదనం చేసి గెలిచినట్లు, నిజాయితీగా గెలిచినట్లు, గెలవని వాళ్లు ఏదో అనుకోవడం సరైనది కాదు. దానిని గురించి యిక్కడ మాట్లాడకూడదు.

8 మంది సభ్యులను రెండు గంటలు సస్పెండు చేశారు మీరు. అంత అవసరం కూడా లేదు. ఎందుకంటే ఆ సభ్యులు వచ్చారు, అడిగేరు, కాకపోతే మీరు ఒకటికి రెండు సార్లు చెబితే కూర్చునేవారు, కూర్చునే పరిస్థితి అది. ఆ విధంగా సస్పెండు చేయవలసిన పరిస్థితి కాదు. నేను నమస్కారం పెట్టి అడిగేదేమిటంటే, మధ్య నున్న పార్టీలకు కూడా అవకాశం కల్పించాలని. మీరు మధ్యలో డీవియేట్ అయి, అనవసరంగా వ్యక్తిగత ఆరోపణలు, దూషణలూ చేసుకుని సభా సమయాన్ని వృధా చేయకండి.

ఇంకొక విషయం ఏమిటంటే, బయట ప్రజలు మనలను తిట్టుకుంటున్నారు. మేము కడుపు కాలి నీళ్లు లేక కరెంటు లేక, పంటలు లేక అవస్థ పడుతూ వుంటే, ఈ అధికార పక్షం, ప్రతి పక్షం వాళ్లు ఏవో మంచి మాటలు మాట్లాడతారని మేము భావిస్తూ వుంటే, ఈ తిట్ల పంచాంగం ఏమిటా అని బయట తిట్టు కుంటున్నారు. కాబట్టి బయటి ప్రజల చేత తిట్టించుకునే పరిస్థితి అధికార పక్షం నుంచి గాని, ఇతర పక్షాల నుంచి గాని చేయవద్దు . దయచేసి సభా సమయాన్ని వృధా చేయకుండా ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టి, ఆ సమస్యల పరిష్కారానికి మార్గాలేమిటో ఆలోచించాలి. పెద్దలకు ముఖ్యంగా నమస్కారాలు చెబుతున్నాము. తర్వాత ఎంత పెద్ద మనిషి అయినా కాస్త డీవియేట్ అయినప్పుడు మీరు ధైర్యం చేసి, కూర్చోబెట్టేటటువంటి పని కూడా చేయాలి. మేము అందరం మీకు మద్దతు ఉన్నాం. మీరేం భయపడాల్సిన పని చేదు. ఎవరు డీవియేట్ అయినా కూడా మీరు ఖచ్చితంగా వాళ్లను మందలించి, కూర్చోబెట్టి, ఈ హౌసును సక్రమంగా సజావుగా సాగే విధంగా చేయండి.

మిస్టర్ స్పీకర్ : నేను ఎక్కడా భయపడేటటువంటి పరిస్థితి లేదు.

డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, రాత్రి సరిగా నిద్ర పట్టక పొద్దున ఎనిమిది న్నరకు ఇక్కడకు వచ్చినపుడు నేను పొరపాటు పడ్డాను ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభా అని? ఇక్కడకు వచ్చాక అర్థమైంది. ఇది గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం అని చెప్పి. Free for all అయిపోయింది సభంతా కూడా. మర్యాదకు, సభ్యతకు, సంస్కారానికి, సాంప్రదాయానికి ఈ సభలో చోటు వుంటుందా లేదా అని నిర్ణయించవలసిన సమయం ఆసన్న మైంది. గావుకేకలు, అరవడం, తిట్లు, శాపనార్థాలు, అవమానాలు, అవహేళనలు వీటి నుంచి మనం బయట పడతామా? ఈ సమాజంలో వున్న 8 కోట్ల 50 లక్షల మందికి కాస్త ఆదర్శంగా నిలబడతామా? రాజకీయం అంటే జనం బూతులు తిట్టుకుంటున్నారు. దానిని వాస్తవం అని రుజువు చేస్తామా? దానిని మనం తేల్చుకోవాలిక్కడ. చర్చ రాష్ట్ర బడ్జెటు మీద. ఒక శాసన సభ చేపట్టే కీలకమైన చర్చ. రాష్ట్ర బడ్జెటును గురించి – ఎందుకంటే ఈ సభ ఒప్పుకుంటే తప్ప ఒక్క రూపాయి ఖర్చు పెట్టడానికి లేదు. పెడుతున్న ఖర్చు రూ.1 లక్షా 3 వేల కోట్లు. అంటే, నిమిషానికి రూ.20 లక్షలు. ఐదు నిమిషాలకు ఒక కోటి రూపాయలు . ఈ రాష్ట్ర ప్రజల డబ్బు పన్నుల డబ్బు గాని, అప్పుడబ్బు గాని. 6 రోజులలో చర్చ ఎక్కడ జరిగింది? నిజంగా ఈ బడ్జె టును గురించి, ఈ ప్రజల డబ్బు ఖర్చును గురించి, లోతుగా నిజాయితీగా హేతుబద్ధంగా చర్చ ఎక్కడ జరిగింది? తిట్లు తప్ప, శాపనార్థాలు తప్ప, ఈ సభను అవహేళన చేయడం తప్ప, ప్రజలు ఇచ్చిన మన్ననను అగౌరవపరచడం తప్ప, ఎక్కడ బడ్జెట్ మీద చర్చ జరిగిందని రెండు పక్షాల వారినీ నేను చాలా నిర్దిష్టంగా అడుగుతున్నాను. నాకు ఎవరి మీద ద్వేషం లేదు. కాని ఎంత కాలం ప్రజలు దీనిని సహిస్తూ కూర్చుంటారు? ఆర్థిక సంక్షోభం ఈ వేళ వుంటే హేతుబద్ధమైన చర్చ జరగకుండా ఆలోచనలలో, దూరదృష్టిని పెంచకుండా ఎక్కడ సమయం ఇస్తారు? ఇప్పుడు 1.20 అయింది. 1.30 కి మీరు ముగించేస్తారు. ఈవేళ 6వ రోజు. ఈ చర్చ అర్థవంతంగా ఏమైనా జరిగిందా? అంటే సభాపతిగా మీరు నిర్వహించలేకపోతున్నారా? సభ్యులంగా మేము హద్దు తప్పేమా? అధికారపక్షంగా వారు బాధ్యతలన్నీ మరిచిపోయారా? ప్రధాన ప్రతిపక్షంగా వారు కేవలం బాధతో మాట్లాడుతున్నారు తప్ప, సబ్జెక్టు మరిచిపోతున్నారా? ఎంతకాలం మనం ఈ సభ ను తప్పుదోవ పట్టిస్తాం? ప్రజలను తప్పు దోవ పట్టిస్తాం? ఈ ప్రశ్నకు సమాధానం తేలాలి? 5వ తేదీన చర్చ అన్నారు. 5 కాకపోతే, 6 గాని 7 గాని అవుతుంది. దయచేసి, ఇప్పటికైనా సరే, సభా నియమాలను ఖచ్చితంగా పాటించండి. మౌలికమైన సాంప్రదాయాన్ని పాటించండి. ఈ సభను అర్థవంతంగా చేయండి. సభ అంటే చిన్న పిల్లలు కూడా ద్వేషించే రీతిన, ఏమయ్యా, క్లాసులో అసెంబ్లీలోలాగా అరుస్తున్నావేంటి అనే పరిస్థితి రాకుండా, దయచేసి, చేస్తారని ఆశిస్తున్నాను. అన్ని పక్షాలను ప్రత్యేకించి కోరుతున్నాను.

మ.1.20

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, రూల్ 340 క్రింద మోషన్ మూవ్ చేసిన తరువాత తీసుకున్న డెసిషన్‌ను స్పీకర్‌గారు తీసుకున్న డెసిషన్‌గా ఆపాదించటం జరిగింది. అది రికార్డ్స్‌లో తప్పుగా నమోదైనది, దానిని తొలగించాలి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: స్పీకర్ సర్, అవకాశం ఇవ్వండి.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి చెందిన శాసనసభ్యులు తమతమ సీట్లనుండి నిలబడి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

MR. SPEAKER: You are already deviating from the subject for so long. మనం ఒక పద్ధతి ప్రకారం చర్చచేయాలి. ఇంత చర్చ చేసినప్పటికీ రెగ్యులేరేషన్స్ లేకుంటే, సెల్ఫ్ రెగ్యులేషన్స్ పెట్టుకోకుండా ఎట్లా? సి.పి.ఐ., సి.పి.ఎమ్., బి.జె.పి., లోక్‌సత్తా, PRP has some more time, TDP has to wind up, Congress is yet to talk, రెండు గంటల 40 నిమిషాలు ఇంకా చర్చ జరగాలి. మీకు ఎలాట్ చేసిన టైమ్‌లో బడ్జెట్‌పైన ఇంకా చర్చ జరగాలి, రిప్లై రావాలి. We are already going late. It is difficult if you are going like this. Now, Leader of the House.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: స్పీకర్ సర్, మైక్ ఇవ్వండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: సర్, జనార్ధనరెడ్డిగారికి మైక్ ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు అశోక గజపతిరాజుగారు మాట్లాడుతూ మేము సభను హైజాక్ చేశామనే పద్ధతిలో మాట్లాడారు. దయచేసి గమనిస్తే ఈనాడు సమస్య మేటాస్‌కు, ఎమ్.ఎమ్.టి.ఎస్.కు సంబంధించి అక్బరుద్దీన్ ఒవైసీగారు, ఆ పార్టీకి సంబంధించిన ఇతర సభ్యులు అడగటం జరిగింది. దానికి, వారి క్వశ్చన్‌కు జవాబు చెప్పటం జరిగింది. క్వశ్చన్‌కు సంబంధించి జవాబు వచ్చిన తరువాత సభ్యులనుండి సప్లిమెంటరీస్ క్వశ్చన్ రూపంలో వచ్చి ఉంటే జవాబు ఇచ్చే కార్యక్రమం సజావుగా జరిగి ఉండేది. ఒకటిన్నర గంటసేపు సభను హైజాక్ చేసింది ఎవరనే విషయాన్ని దయచేసి గమనించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా,...............(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: నరేంద్రగారూ, దయచేసి కూర్చోండి. దయచేసి అశోక గజపతిరాజుగారు గమనించాలి. క్వశ్చన్‌ను దాదాపు ఒకటిన్నర గంటలసేపు హైజాక్ చేసింది ఎవరు? ఎమ్.ఐ.ఎమ్. క్వశ్చన్ అది, అక్బరుద్దీన్ ఒవైసీగారి క్వశ్చన్ అది. దానిని మీరు హైజాక్ చేశారు.

శ్రీ డి. నరేంద్రకుమార్: క్వశ్చన్ హౌస్ ప్రాపర్టీ.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అలా చూసినప్పటికీ క్వశ్చన్ వేసింది ఆయనే కదా? దానిని మీరు హైజాక్‌చేసి గ్రేటర్ హైదరాబాద్ ఎలక్షన్స్‌క్రింద వాడుకోవాలనుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌కు మేలుచేశామని చెప్పుకోవటానికి, వాడుకోవటానికి ఎవరు ప్రయత్నించారో దయచేసి గమనించాలి. వారు మాట్లాడి పోయినప్పుడు జవాబు చెప్పవలసిన బాధ్యత గవర్నమెంట్‌పైన ఉందా, లేదా? వారు మాట్లాడి పోతారు. మేము జవాబు చెప్పే ప్రయత్నంచేస్తే, మా నోరు నొక్కే ప్రయత్నం చేసినప్పుడు మేము మాట్లాడటం తప్పా? అధ్యక్షా, దయచేసి గుర్తుకు తెచ్చుకోమంటున్నాము. చంద్రబాబునాయుడుగారు ఇక్కడ ఉన్నప్పుడు, whether the then Government not had last word every time? సుమారు రెండు గంటలసేపు మాట్లాడారు కదా? ప్రతిపక్షంలో ఉన్నవారు ఏదైనా ఎలిగేషన్ తెచ్చినప్పుడు, క్వశ్చన్ వేసినప్పుడు జవాబు చెప్పవలసిన అవసరం ఉందా, లేదా? వారేమో మాపైన విపరీతమైన ఎలిగేషన్స్‌చేసి వెళతారు. మరలా వారు వచ్చి మాట్లాడటానికి అవకాశం ఇవ్వటం లేదని అంటారు. ఇదెక్కడి న్యాయమో చెప్పాలి. అశోక్ గజపతిరాజుగారూ, దయచేసి గుర్తుకు తెచ్చుకోండి, అందరికంటే ముఖ్యంగా చంద్రబాబునాయుడుగారు సభను హైజాక్ చేశారు. మేము హైజాక్ చేశామని మీరు అంటున్నారు. మరీ ముఖ్యంగా నేను హైజాక్ చేశానని అనటం చాలా తప్పు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉదయం10.30 వరకు నేను ఒక్క మాటైనా మాట్లాడానా? వారు బయటకు పోయిన తరువాత, అది కూడా ఆనవాయితీగా ఎప్పటినుండో వస్తోంది కాబట్టి జవాబు చెప్పాను. గడచిన 15, 20 సంవత్సరాలుగా ఎవరైనా, ఎప్పుడైనా వాకౌట్‌చేసి బయటకు వెళ్లినప్పుడుగాని, నిరసన తెలియచేసిన తరువాతగాని గవర్నమెంట్ జవాబు చెప్పే ఆనవాయితీ ఉందా, లేదా? మేమూ అదే చేస్తున్నాము కదా! మీరు రెయిజ్ చేసిన పాయింట్స్ అన్నింటికీ సమాధానం చెప్పాలి కదా? బట్ట కాల్చి మొహంమీద వేసి తుడుచుకోమన్నట్లుగా ఉంది. తుడుచుకోవటానికి మాకు కూడా ఛాన్స్ ఇవ్వాలి కదా? కడుక్కోవటానికి మాకు అవకాశం ఇవ్వాలి కదా?

అక్బరుద్దీన్ ఒవైసీగారు మాట్లాడుతూ మేటాస్ కన్సార్షియంకు సంబంధించిన ఫైనాన్షియల్ స్ట్రెంగ్త్ ఎంత, వెరిఫై చేయకుండా ఇచ్చామని అన్నారు. అధ్యక్షా, ఏ కంపెనీకి సంబంధించి అయినా వారి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌బట్టే గవర్నమెంట్ వెళుతుంది. స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించినంతవరకు చూస్తాము తప్ప ఇన్‌కమ్‌టాక్స్‌లోకి లేక కంపెనీ లాస్‌లోకి వెళ్లము. అవి

మనకు సంబంధం లేదు. వారి ఆడిటెడ్ సర్టిఫికెట్స్‌ను, వారి ఫైనాన్షియల్ స్ట్రెంగ్త్ చూసి మేము ఇస్తాము. అదికాకుండా ఒక కన్సార్షియంగా ఏర్పాడతారు కాబట్టి, కన్సార్షియంలో మిగిలిన కంపెనీలు కూడా ఉంటాయి కాబట్టి మేము ముఖ్యంగా మైల్‌స్టోన్స్‌ను బేస్ చేసుకుని వెళతాము. వారికి సంబంధించిన బ్యాంక్ గ్యారంటీస్ ఇచ్చారా, లేదా; వారికి సంబంధించిన పెర్ఫార్మెన్స్ గ్యారెంటీస్ ఇచ్చారా, లేదా; ఫైనాన్షియల్ క్లోజర్స్ ఇన్‌టైమ్‌లో చేశారా, లేదా అనే పద్ధతిలో పోతాము. బ్యాంక్ గ్యారంటీ రూ.240 కోట్లు బ్యాంక్ గ్యారంటీ మేటాస్ కన్సార్షియం మార్చ్ నెలలో ఇవ్వాల్సి ఉండగా వారు ఇవ్వలేకపోయారు. ఏప్రెల్, మే నెలల్లో మేము యాక్షన్ తీసుకోలేకపోయాము. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి everybody is busy in the elections. ఏప్రెల్ 24వ తేదీన ఫైనల్ రౌండ్ ఎలక్షన్స్ అయిన తరువాత అప్పుడు ఉన్న గవర్నమెంట్‌ను అపద్ధర్మ ప్రభుత్వంగా భావిస్తాము కాబట్టి, ఎటువంటి డెసిషన్స్ తీసుకోలేదు కాబట్టి ఏ డెసిషన్ తీసుకోలేదు. అంతే తప్ప ఇంకొకటి కాదు. ఎలక్షన్స్ కౌంటింగ్ అయిన తరువాత, రిజల్ట్స్ వచ్చిన తరువాత, క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత నెల రోజుల్లోపల కేన్సిల్ చేయటం జరిగింది.

గోదావరి వాటర్స్ సెకండ్ ఫేజ్‌కు సంబంధించిన కన్సార్షియంలో మేటాస్‌కు 20% వాటా ఉంది. వారు చేస్తారనే నమ్మకం ఏముందని అక్బరుద్దీన్‌గారు అన్నారు. Maytas is only a part of the Consortium. Other partners are also there. They are jointly and severally responsible. మైల్‌స్టోన్స్ ఎఛీవ్ చేయలేకపోతే యాక్షన్ తీసుకుంటాము. ఇరిగేషన్‌లో కూడా వారు చాలా పనులు చేస్తున్నారు. అక్కడ కూడా ఇటువంటి నిర్ణయమే తీసుకోవటం జరిగింది. ఒక్క మేటాస్‌కే పని ఇవ్వలేదు, Maytas is part of the Consortium. ఎప్పుడైతే పనిచేయలేకపోతారో అప్పుడు చర్య తీసుకుంటాము. మేటాస్ ఛైర్మన్‌ను గవర్నమెంట్ అప్పాయింట్ చేసింది. It is being run by the Chairman who was appointed by the Government. Directors are also appointed by the Government. వారు చేయవలసిన పనులు చేయకపోతే కేన్సిల్ చేయటంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించము. వారు మైల్‌స్టోన్స్ ఎఛీవ్ చేయకపోతే కేన్సిల్ చేస్తాము.

బి.జె.పి. నాయకులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఎమ్.ఎమ్.టి.ఎస్.కు సంబంధించి వాజ్‌పేయిగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మా గవర్నమెంట్ శాంక్షన్ చేసింది, మా గవర్నమెంట్ అడ్వర్టైజ్‌మెంట్‌లో వేసుకుందని చెప్పారు. Government is a continuous, ongoing process. ఏదైనా స్టేట్‌కు సంబంధించిన యాడ్‌లో హైదరాబాద్ సిటీని ప్రస్తావించవలసినప్పుడు చార్మినార్‌ను వేస్తాము. Hyderabad denotes Charminar. హైదరాబాద్‌గురించి చెప్పాలంటే చార్మినార్ వేస్తాము. అంతమాత్రాన చార్మినార్ మేము కట్టింది కాదు. చార్మినార్‌ను కట్టింది నవాబులు. It is a historical monument. ఎవరికైనా హైదరాబాద్‌ను గుర్తుచేయాలంటే చార్మినార్‌ను వేస్తాము. చార్మినార్ మేము కట్టామని ఎప్పుడైనా అన్నామా? దయచేసి కిషన్‌రెడ్డిగారు గుర్తుతెచ్చుకోవాలి. వాజ్‌పేయిగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే ఎమ్.ఎమ్.టి.ఎస్.

శాంక్షన్ చేశారు. కాని ఆ రోజు కనెక్టివిటి అస్సలు లేదు. 10%, 15% కనెక్టివిటి కూడా ఆ రోజు లేదు.

**మ.1.30**

ఇక చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న చివరి రోజు వరకు అదే పరిస్థితి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఎంఎంటిఎస్ కనెక్టివిటీ బాగా ఎస్టాబ్లిష్ చేసి ఎక్కడెక్కడ స్టేషన్లు ఉన్నాయో వాటికి ఆర్టీసీ బస్సుల కనెక్టివిటీ ఏర్పాటు చేసి దాన్ని బాగా పాపులర్ చేసింది మేమే. అందుకే ఇప్పుడు ఎంఎంటీస్ అంత పాపులర్ అయింది. ఎంఎంటిఎస్ ఫేజ్ 2 కూడా తొందరగా శాంక్షన్ చేయమని దానికి సంబంధించిన డబ్బు కడతామని కేంద్రప్రభుత్వానికి చెప్పడం జరిగింది. మేము దాని మీద కేంద్ర ప్రభుత్వం వద్ద పర్స్యూ చేస్తున్నాం.

చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ హైదరాబాద్ డెవలప్‌మెంట్ అంతా తానే చేసినట్లు ఇంతకు ముందు చెప్పినట్లే మళ్లీ చెప్పారు. ఎవరు డెవలప్ చేశారనే విషయాన్ని అక్బరుద్దీన్ కానీ చంద్రబాబునాయుడు గారు గానీ, నేను గానీ ఎవరు చెప్పినా వదిలేద్దాం. 2004లో మరియు 2009లో జరిగిన ఎన్నికలకు సంబంధించి హైదరాబాద్ నగర ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తు చేస్తున్నాను. ప్రజలందరూ చెప్పినా ఇంకా ఎందుకు ఈ సమస్య, ఈ కాంట్రవర్సీ అని అడుగుతున్నాను. అంటే ప్రజలు ఏమి చెప్పినా దాన్ని లెక్కే పెట్టమా మనం? ప్ర జలిచ్చిన తీర్పు కాని, జడ్జిమెంట్ గానీ లెక్కలో కానీ, గమనంలో కానీ ఉండవా ? వాళ్లు ఏమి చెప్పినా, ఎటువంటి తీర్పు ఇచ్చినా వారికి ఐదేళ్లకొకసారే అవకాశం వస్తుంది. ఆ అవకాశాన్ని వినియోగించుకొని వారు 2004 ఎన్నికల్లో గానీ, 2009 ఎన్నికల్లో గానీ నిర్ద్వంద్వంగా వారి తీర్పు చెప్పారు. వారి మీద, వారిచ్చిన తీర్పు మీద ఇంకా ఎవరికైనా, ఏమైనా అనుమానమా? 2014లో కూడా ఇదే చెప్పబోతున్నాం అధ్యక్షా, మళ్లీ.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శైలజానాథ్ గారు ఆనాడు ఏమన్నారు? I am sorry. I am taking the time of the House. ఆ రోజు విషయాలు ఎందుకు తీసుకురావలసివస్తోంది? ఆయన(చంద్రబాబు నాయుడు) ఏదైనా మాట అంటే అంతమటుకే రికార్డులలోకి పోతుంది. మళ్లీ మాకు సంబంధించిన జవాబు ప్రజలకు వెళ్లకపోతే అది తప్పు అవుతుంది. కాబట్టి అధ్యక్షా, మీకు తెలుసు. పార్లమెంటరీ ప్రొసీజర్స్‌లో గవర్నమెంటుకు సమాధానం చెప్పే హక్కు ఉంటుంది. వాళ్లు అని వెళ్లటంకాదు. అన్న తరవాత Government has the right to reply and Government will have the last word. మేం మాట్లాడిన తరువాత వాళ్లు ఏదైనా నిరసన తెలిపిన తరువాత లేదా వాకౌట్ జరిపిన తరువాత కూడా మళ్లీ మాకు జవాబు చెప్పటానికి అవకాశముఉంటుంది. సో, Government will have the last word. చంద్రబాబు గారూ. మీరు ఇక్కడున్నప్పుడు ఏం చేశారో ఒక్కసారి దయచేసి గుర్తుకు తెచ్చుకోండి. గంటలు గంటలు మీరు ఎలా మాట్లాడే వారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుంటే మంచిది. మీరేం మాట్లాడినా మేం జవాబు చెప్పకూడదనేది తప్పు. తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరేం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకోండి.

శైలజానాథ్‌గారు బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఒక మాట అన్నారు. డైరెక్ట్ ఎలక్షన్స్ పెడితే..... రాష్ట్రం మొత్తం మీద అని ఆయన ఉద్దేశం. చంద్రబాబు నాయుడు గారికి డిపాజిట్ పోయేదన్నారు. అంటే ఆయన ఉద్దేశమేమంటే చంద్రబాబు నాయుడు గారికి, రాజశేఖర రెడ్డి గారికి డైరెక్ట్ ఎలక్షన్ జరిగివుంటే చంద్రబాబు

నాయుడు గారికి సంబంధించిన క్రెడిబిలిటీపై మరీ అన్యాయంగా ప్రజల్లో ఫీలింగ్ ఉంది కనుక ఆయనకు డిపాజిట్ పోయేదని ఆయన ఉద్దేశం. దానికి అప్పుడు వారి సభ్యులు లేచి రెడీ రెడీ రెడీ అన్నారు.

(శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

ముద్దూ కొంచెం విను, కొంచెం విను ముద్దూ, నాయుడు గారూ, కొంచెం వినండి.

అప్పుడు నేను లేచి మీ(చంద్రబాబునాయుడు గారి ) క్రెడిబులిటీ పైన, నా క్రెడిబులిటీ పైన అంటే ఆ క్రెడిబులిటీ అనే పాయింటు మీద రెఫరెండం పెట్టటానికి నేను సిద్ధం అని అన్నాను. You can verify the record. I am ready to hold a referendum of credibility of Chandrababu Naidu and mine. దానికి వెంటనే చంద్రబాబునాయుడు గారు లేచి ........... మీకు కావాలంటే ఇవన్నీ రికార్డులలో చూసుకోండి ..... క్రెడిబిలిటీ ఒక్కటే కాదు క్రెడిబిలిటీ అంటే ఆయన ఆమడ దూరం పరుగెడతారు ...... క్రెడిబిలిటీ తోపాటు అడ్మినిస్ట్రేషన్, కరప్షన్, హత్యా రాజకీయాలు ఈ నాలుగు అంశాల మీద రెఫరెండం పెట్టమని అన్నారు అప్పుడు నేను లేచి అయ్యా చంద్రబాబు నాయుడు గారూ, మీకు లేనిది క్రెడిబులిటీ ఒక్కటే. క్రెడిబులిటీతో పాటు అడ్మినిస్ట్రేషన్ కరప్షన్, హత్యా రాజకీయాలు ఈ నాలుగింటి పైన రెఫరెండం పెట్టటానికి సరే అన్నాను. కానీ మావాళ్లు కొంత మంది అందులో వెన్నుపోటు కూడా కలపుదామన్నారు. వద్దులే ఆయన వెన్నుపోటు అంటే ప్రపంచానికంతా తెలుసు. వెన్నుపోటు లేకుండా ఆయన చెప్పిన నాలుగు అంశాలకు సంబంధించి మాత్రమే రెఫరెండం పెడదామని నేను అన్నాను. దానికి మళ్లీ చంద్రబాబునాయుడు గారు ఎందుకు ఈ రాష్ట్రమంతా అనవసరంగా. ఎలాగూ గ్రేటర్ హైదరాబాద్ ఎలక్షన్స్ వస్తున్నాయి కాబట్టి మేయర్ ఎలక్షన్‌కు డైరెక్ట్ ఎలక్షన్ పెట్టండి. దానికి నువ్వు, నేను కంటెస్ట్ చేద్దాము అన్నారు.

9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న పెద్దమనిషి ఇవాళ మేయర్ ఎలక్షన్స్‌కు కంటెస్ట్ చేద్దామంటున్నాడు. అంటే దానికి మనం ఏమి చేయాలి? ఏ ఎలక్షన్ పెట్టినా నీవు గెలవకపోయినా మొన్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒకటే ఎంఎల్ఏ సీటు దక్కింది తమరి పార్టీకి. కాబట్టి చంద్రబాబునాయుడు గారూ, అంత దూరం వద్దు, కావాలంటే ఏదన్నా మంచి ప్లేసు చూసుకొని కార్పోరేటర్‌గా గెలిచేదానికి ప్రయత్నించు. అప్పుడు ఏమి చేయాలో ఆలోచన చేద్దాము. ఎందుకు ఊరికే మాట్లాడతారు? నిన్నగాక మొన్న ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఉక్రోషం పట్టలేకపోతున్నారు. ఆ ఉక్రోషంతో చాలా కష్టపడుతున్నారు. ఏదో ఒకటి ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చినా ఆ ఎలక్షన్స్‌లో మీరు ఓడిపోయినా ప్రజలదే తప్పు అనుకుంటున్నారు మీరు. ప్రజలది తప్పు కాదు నాయనా. customer is never wrong అని మార్కెటింగ్‌లో ఒక సూత్రముంది. అట్లాగే ప్రజాస్వామ్యంలో voter is never wrong అని కూడా ఉంది. దయచేసి ఈ విషయాలు కనుక్కోవాలి.

మళ్లీ చంద్రబాబునాయుడు గారు ఇంకొక మాట కూడా అన్నారు. తన ఆస్తులపైన, నా ఆస్తులపైన సిటింగ్ జడ్జి చేత ఎంక్వైరీ చేయించమని చెప్పారు. పోయిన టర్మ్‌లో ఇదే అంశం రెండు సార్లు 2006 నుంచి 2009 మధ్యలో వస్తే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ సమస్యపై సిటింగ్ హైకోర్టు జడ్జిని నియమించలేమని దానికి సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు కూడా ఉన్నాయని కాబట్టి మేము ఇవ్వలేమని నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఈ విషయం తెలుసు అయినా you are trying to play to the galleries. ఏదో నాలుగు మాటలు మాట్లాడి పోదామనుకుంటారు. దాని వల్ల ఇక్కడ సమస్య తీరదు. నేను రెండెకరాలతో రాజకీయాల్లోకి

వచ్చాను అవునా, కాదా? నా పరిస్థితి ఏమిటో , మీ పరిస్థితి ఏమిటో ఈ రాష్ట్రప్రజలందరికీ తెలుసు. 5 ఏళ్లు అధికారంలో ఉండి నీవు అవినీతి గురించి మేడలెక్కి, మిద్దెలెక్కి అరచి గీపెట్టినా రాష్ట్ర ప్రజలందరూ వినలేదు. ఇంకా ఏమి మాట్లాడాలనుకొంటున్నావు? నీవు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని రాష్ట్ర ప్రజలు గమనించారు కనుకనే ఈ ప్రజలు మిమ్మల్ని అక్కడ కూర్చోపెట్టారు. మమ్మల్ని ఇక్కడ కూర్చోపెట్టారు. మ.1.40

ఇప్పుడు కూడా నువ్వు గమనించకపోతే ఎట్లా? వర్షాలు పడకపోతే మీరు సంతోషిస్తారు. ఏ చిన్న మేఘం వచ్చినా వర్షాన్ని precipitate చేయడానికి cloud seeding చేస్తుంటే దాన్ని కూడా అవినీతి అంటారా? అవినీతి ఎక్కడుందో చూపించమని అడుగుతున్నాం . ఏదైనా ఎక్కడైనా ట్రాన్స్‌పరెంటుగా టెండర్లు ఇవ్వలేదా? మీకు సంబంధించిన కంపెనీల వాళ్లు టెండర్లలో తక్కువ రేట్లకు పార్టిసిపేట్ చేస్తే వాళ్లకు ఇవ్వకుండా పోయామా? అటువంటివి ఏమైనా వుంటే చెప్పండి. అంతేగానీ మేము బట్ట కాల్చి మీ ముఖం మీద పడేస్తాం, మీరు తుడుచుకోవలసిన పని కూడా లేదు, మీరు అలాగే నల్లగా వుండండని అంటే అది తప్పు నాయనా చంద్రబాబూ! దయచేసి అలాంటి ఆలోచనలు చేయడం మానుకోండి. ప్రతిపక్షాలు ఎటువంటి విమర్శలు చేసినా, ఎటువంటి ఎలిగేషన్స్ చేసినా గవర్నమెంటుకు last word ఉంటుంది. చివర్లో జవాబు చెప్పవలసిన బాధ్యత, ఆ అవసరం మాకుంటుంది. ప్రజలు మీరు చేసిన ఎలిగేషన్స్ విని, మేము వాటికి చెప్పే జవాబును వినకుండా చేసే పని మాత్రం చేయవద్దని కోరుతున్నాం .

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి : సార్, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపుడు ఓల్డ్ సిటీకి ఏమీ చేయలేదన్నారు. కాబట్టి నేను ఈ సందర్భంగా వివరించదలుచుకున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఓల్డ్ సిటీలో కర్ఫ్యూలు లేకుండా ప్రశాంతత ఏర్పడింది, ప్రజలు సుఖంగా జీవించడానికి అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని వారికి తెలియజేస్తున్నాను. ఇదే సభలో మన ముఖ్యమంత్రిగారి స్థానంలో ఆనాడు కూర్చున్న ★★ © ఏమి చెప్పారంటే ....

MR. SPEAKER : It will not go on record.

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి : ముఖ్యమంత్రులను మార్చడం కోసం వందల సంఖ్యలో ఓల్డ్ సిటీలో ★★చేయించిన ఘనత ...........

MR. SPEAKER : Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Tuesday, 8th August, 2009.

(The House then adjourned at 1.42 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 4th August, 2009)

© Expunged as ordered by the Chair.